
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-2-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 06 పేజీలు: 12 వెల: 6.50

డబ్ల్యుపిఎల్ చాంపియన్స్‌గా ఆర్సీబి 2లో

'భారత్ టాక్సీ' సర్వీసులు మొదలు 9లో

# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు

సిఎం చంద్రబాబు ఆదేశం

ఆధునిక నైపుణ్యాల్లో కార్మికులకు శిక్షణ

సంజీవనితో అనుసంధానించి వైద్యపరీక్షలు

కార్మికశాఖపై సమీక్షలో సిఎం



గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరు ద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికా రులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివా హానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అం త్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అం దించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రం గంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్అండ్ టీ, ఎస్సీసీ, మిట్టల్ సహా >>2

సాగునీటి సంఘాలకు జీఎస్టీ మినహాయింపు 2లో

## లడ్డూ కల్తీపాపం నుంచి వైకాపా తప్పించుకోలేదు

దోషులపై కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి :** కరుడుగట్టిన నేరస్థుడు అసత్యాన్ని నమ్మిం చేందుకు చేసే ప్రయత్నమే లడ్డూ కల్తీ విష యంలో జగన్ చేస్తున్నారు అని ముఖ్య మంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జరిగిన అపవిత్రాన్ని సరిచేసేందుకు దేవుడు కల్పిం చిన మహా సంకల్పంగా తిరుమల లడ్డూ వ్యవహారాన్ని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ వ్యవహారాన్ని కూటమి నేత లంతా సమావేశమై ఏం చర్యలు తీసు కోవాలి, ఎలా ముందుకు వెళ్లాలని చర్చించారు. అనంతరం కూటమి >>2

## వచ్చే ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నుండి 28 వరకూ జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ2027పై గురువారం ఎపి సచివాల యంలో రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం(ఎస్ఎల్సిసి)ఆయన అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రకియ సజావుగా జరిగేందుకు ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తుచ తప్పక పాటించి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వ హించేందుకు కృషి చేయాలని అన్నారు. జనాభా లెక్కల సేకరణ2027పై ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక ఐఇసి మెటీరియల్ ను ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని అన్నారు. అంతేగాక ఎన్నికల సమయంలో వలె నిర్దిష్ట కాలపరిమితిలో చేయాల్సిన పనులపై ప్రత్యేకంగా బుక్లెట్‌ను ప్రచురించి జిల్లాలకు పంపాలని సిఎస్ విజయానంద్ సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జనాభా లెక్కల రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ2027పై ప్రజల్లో తగిన అవగాహన కల్పించి వారికి సంబం ధించిన పూర్తి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ జనాభా లెక్కల సేకరణ2027పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ గత జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగిందని తదుపరి జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ఫిబ్రవరి 9నుండి 28 వరకూ జరగనుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీకి సంబంధించిన శాఖల చేయాల్సిన ఏర్పాట్లపై సెన్సస్ డైరెక్టర్ నివాస్ వివరించారు.

ఇంకా ఈసమావేశంలో స్వర్ణ గ్రామ,వార్డుల సంచాలకులు శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# 2032 నాటికి 17 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణం

ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి

**రాజంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** దేశంలో 13,100 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 17 అణువిద్యుత్ రియాక్టర్ల నిర్మాణం 2032 నాటికి పూర్తవు తాయని భావిస్తున్నట్లు కేంద్ర అణు ఇంధన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో వైసిపి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి గురువారం దేశంలో అణు రియాక్టర్ల నిర్మాణం, దీనివలన పర్యావరణ సమస్యలు, ప్రభావం పై ప్రశ్నించారు. అందుకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రావత్‌భట రాజస్థాన్, గోరఖ్‌పూర్ హర్యానా, కూడంకుళం తమిళనాడు,కైగా కర్ణాటక,చుట్కా మధ్యప్రదేశ్, మహి బన్స్వారా రాజస్థాన్ లలో వివిధ దశలలో పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో ప్రస్తుతం స్థాపిత అణు విద్యుత్ సామర్థ్యం 8,780 మెగావాట్లు అన్నారు. 203132 నాటికి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తమిళ నాడులోని కల్పక్కంలో 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ప్రాజెక్టును ప్రారంభిస్తోందన్నారు. ప్రీప్రాజెక్ట్ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. రియాక్టర్ల భద్రత పనితీరును సమీక్షించడం, వాటి భద్రత,పనితీరును అత్యాధునిక స్థాయికి పెంచడానికి అవసరమైన అప్‌గ్రేడ్ చర్యల అమలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అణు విద్యుత్ ప్లాంట్లకు సంబంధించి, ఆమోదించిన నిబంధనల ప్రకారం సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా, అధ్యయనం నిర్వహించబడుతుందన్నారు. ప్రాజెక్ట్ కోసం పర్యావరణ అనుమతి పొందడానికి సూచించిన ప్రక్రియను అనుసరిస్తారన్నారు.

## హైకోర్టులో అంబటి పిటిషన్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టును మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని(Quash) కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

## బిసి జనగణన, వర్గీకరణపై వివరణ ఇవ్వండి

సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బిసి జనగణన, బిసి వర్గీకరణపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖల ముఖ్య కార్యదర్శులు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను ఆదేశించింది. బిసి జనగణన చేశాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలివ్వాలంటూ ఎపిబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన >>2

## ఆక్రమించిన క్వార్టర్లు ఖాళీ చేయించండి: హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆక్రమణలో ఉన్న భూముల, క్వార్టర్లను ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. నిబద్ధత కలిగిన అధికారిని రెండు వారాల్లో నియమించాలని, ఆక్రమణల తొలగింపు >>2

# వారి తప్పుల్ని సవరిస్తున్నా



కాంగ్రెస్‌కు ఆలోచనలు లేవు, ప్రణాళిక లేదు..

విపక్షాలపై నిప్పులు చెరిగిన ప్రధాని మోడీ

వాణిజ్య ఒప్పందాలపై వివరణ

ఖర్గేపై సెటైర్లు.. ప్రతిపక్షాలు వాకౌట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** విపక్షాలతో పాటు గతంలో ప్రధానులుగా పనిచేసిన వాళ్ల తప్పిదాల్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ రాజ్యసభలో వెల్లడించారు. బుధవారం లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నందుకు నిరసనగా గురువారం ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానంగా, భారతదేశం నేడు అనేక దేశాలకు విశ్వసనీయ భాగస్వామి అని, ప్రపంచ సంక్షేమం కోసం దేశం తన పాత్రను పోషిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. దేశం కోసం కాంగ్రెస్‌కు ఎటువంటి దార్శనికత, ప్రణాళిక లేదా ఆలోచనలు లేవని ప్రధాని విమర్శించారు. ఓవైపు తాను ప్రసంగం చేస్తున్నా నిలబడి నినాదాలు చేస్తున్న విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను ఉద్దేశించి "మీ వయస్సు ప్రకారం మీరు కూర్చుని నినాదాలు చేయవచ్చని ప్రధాని మోడీ చురకలు అంటించారు. నినాదాలు చేసిన తర్వాత ప్రతిపక్షాలు రాజ్యసభ నుండి వాకౌట్ చేశాయి, ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ. అనంతరం అభివృద్ధి చెందిన దేశాలకు వృధ్యాప్యం వస్తుంటే, మన దేశానికి మాత్రం యవ్వనం వస్తోందన్నారు. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ప్రతిభావంతులైన సమూహాలలో మనదీ ఒకటన్నారు. ప్రపంచ సంఘర్షణల సమయంలో భారతదేశం ఒక ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. భారతదేశం అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం 2 ప్రత్యేక కలయికను కలిగి ఉందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. ప్రపంచం మొత్తం ప్రపంచ దక్షిణాది గురించి మాట్లాడుతుందని, భారత్ ప్రపంచ దక్షిణాదికి స్వరంగా మారిందన్నారు. గతంలో భారత్‌తో ఒప్పందాలు చేసుకోవడానికి ఏ దేశం సిద్ధంగా లేదని, కానీ ఇవాళ యూరప్, అమెరికా ఒప్పందాలు చేసుకున్నాయని గుర్తు చేశారు. తనమాటల్ని నమ్మకపోతే గతంలో ఎర్రకోట వద్ద ప్రధానులు చేసిన ప్రసంగాలను పరిశీలించాలన్నారు. వారికి ఎటు వంటి ఆలోచన, దార్శనికత, ప్రణాళిక లేదనేదనేది అర్థమ వుతోందనంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. వారి చెత్తను శుభ్రం చేయడమే తన పని అని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. మోడీ తేరీ కబ్రా ఖుదేయి (మోదీ కోసం సమాధి తవ్వండి)" అని పదే పదే చేస్తున్న ప్రయత్నాలు చివరికి విఫలమవుతాయని ప్రకటించారు. 25 సం వత్సరాలుగా వారు ఈ 'కబ్రాఖుదేయి' >>2

## నిందితులను రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్తారా?

పోలీసు చర్యలపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** నిందితుడిని మీకు మీరుగా ముందస్తుగానే నేరస్తుడిగా నిర్ధారిస్తారా ?వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసిన నిందితులతో పోలీసులు రోడ్డుపై ప్రదర్శనే నిర్వహించడం, సరైన విధానం అనుకుంటున్నారా అంటూ ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టడంపైన ఏపీ పోలీసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అభియోగాల దశలో నిందితులను పోలీసులు రోడ్డుపై నడిపించడం, పత్రికలు, టివిల వద్ద ప్రవేశపెట్టడం ఏమిటని ప్రశ్నించింది. నేరం నిరూపణ అయ్యేంత వరకు నిందితులు >>2



గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

## రాయలసీమ ఎత్తిపోతలకు చంద్ర 'గ్రహణం'!

పనులు నిలుపుదలపై భగ్గుమన్న వైకాపా నేతలు

తెలంగాణ సిఎంతో చంద్రబాబు చీకటి ఒప్పందం: సజ్జల

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ..తడారిన గొంతులు తడేపేందుకు..తెలుగు గంగ, గాలేరు నగరి, శ్రీశైలం కుడి గట్టు కాల్వ కింద లక్షలాది ఎకరాల్లో పంటలను రక్షించేందుకు వైఎస్ జగన్ ప్రభత్వ హాయంలో చేపట్టిన రాయల సీమ ఎత్తిపోతలకు చంద్ర గ్రహణం పట్టుకుందని వైకాపా నేతలు ఆరోపించారు. గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో భాగంగా పోతులపాడు సమీపంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో వైకాపా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సభకు వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితర వైకాపా ముఖ్యనేతలు హాజరైయ్యారు. రాయల సీమ ఎత్తిపోతల పథకం పనులను కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడంపై వైకాపా నేతలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా >>2

# ఎఐ ఆధారిత పోలీస్ ప్రాజెక్టు

చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు

ఆరు నెలల్లో ఏఐ టూల్స్ అన్ని జిల్లాల్లో అందుబాటులోకి: డిజిపి హరీష్ గుప్తా

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో సరికొత్త శకానికి నాంది పలుకుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో సాం కేతి కతను మరో మెట్టు ఎక్కించారు. నేర విచారణను వేగవంతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, పౌర సేవలను మెరుగుపరచడం లక్ష్యం గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఎఐ4ఎపి పోలీస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు ఏపీ డీజీపీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో వెల్లడి చేసింది..ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. తొలి దశలో భాగంగా చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య జిల్లాల్లో దీనిని అమలులోకి వస్తుంది. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, సంప్రదాయ పోలీసింగ్ విధానంలో విప్లవాత్మక >>2




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టును ప్రారంభించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా

## ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థిని అనుమానాస్పద మృతి

విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అనస్తీషియా విభాగంలో పీజీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థిని దీపిక మృతి చెందినట్లు సిబ్బంది గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో కలిసి పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిం >>2

6-2Pg2exHNWMJQE 2_6-2Pg2exHNWMJQE.qxd 06/Feb/26 12:14 AM Page 1





గురువారం చలోపోతిరెడ్డిపాడు కార్యక్రమానికి హాజరైన వైకాపా నేతలు

# రాయలసీమ ఎత్తిపోతలకు చంద్ర 'గ్రహణం'!

>> వైకాపా నేతలు మాట్లాడుతూ జగన్ హాయంలో ఈ పనులను రూ.3,707ల వ్యయంతో కాంట్రాక్టు అప్పగించి వేగవంతం చేయించారన్నారు. సీమ ఎత్తిపోతల పదజకం పూర్తైయితే జగన్‌కు ఎక్కడ మంచి పేరొస్తుందననే అక్కసుతో..ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ మహబూబ నగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్‌తో ఎన్ జిటిలో అప్పట్లో రిట్‌పిటీషన్ దాఖలు చేయించారని ఆరోపించారు. దీనిపై విచారించిన ఎన్జీటి, పర్యావరణ అనుమతి తీసుకుని పనులు చేపట్టాలని 2020 అక్టోబర్ 29న ఆదేశిందన్నారు. సిఎం చంద్రబాబు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం కుదుర్చుకుని లిఫ్ట పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. సీమ ఎత్తిపోతల పనులను నిలిపి వేయించా.. కావాలంటే తనికీ చేసుకోవచ్చంటూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నారు. తెలంగాణ సిఎం రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ఎత్తిపోతల పనులను చంద్రబాబు ఆపేసి..కృష్ణా జలాలపై రాష్ట్రలను మళ్లీ తాకట్టు పెట్టారని వారు మండిపడ్డారు. ఈ చీకటి ఒప్పందం కుదరడం వల్లే పర్యావరణ అనుమతిపై కేంద్ర అటవీ,పర్యావరణ శాఖ నిర్వహించిన సమావేశాల్లో ఈఏసి సభ్య కార్యదర్శి అడిగిన వివరాలను బాబు సర్కార్ కావాలనే ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు వ్యాఖ్యానించడం విడ్డూరంగా వుందన్నారు. గ్రేటర్ రాయలసీమ కోసం ఎత్తిపోతల పదజకం సాధించే వరకు వైయస్‌ఆర్‌సిపి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌ఖాన్, మాజీ ఎంపిలు పోచా బ్రహ్మానందరెడ్డి, గోరంట్ల మాదవ్, బుట్టారేణుక, అనంత వెంకట రామిరెడ్డి, మాజీ శాసన సభ్యులు డిఎల్ రవీంద్రారెడ్డి, కాటసాని రామిరెడ్డి, కంగటి శ్రీదేవి, కేతిరెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాదజరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అమర నాదజరెడ్డి, బద్వేల్ ఎంఎల్‌ఎ డాక్టర్ పద్మ, ఎంఎల్‌సి ఇసాక్ బాష,రాష్ట్ర యువజన విభాగం అధ్ యక్షులు బైరెడ్డి సిద్దార్ధరెడ్డి, జల్సా రవిచంద్రారెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ ధార సుధీర్, వైకాపా నాయకులు గంగుల ప్రబాకరరెడ్డి, శిల్పా రవి చంద్రారెడ్డి, బుడ్డాశేషిరెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ తోకల క ృష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు

>> వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధికఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొం దించాలని వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సు లు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందిం చేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మి కుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20లక్షల మంది కార్మికులకు నైపు ణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్య మంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమ లకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లగానూ ప్రోత్స హించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. యూనివర్స ల్ హెల్త్ పాలసీ తో పాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్స లు ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలని స్పష్టం చేశారు. గతంలో కార్మికుల సంక్షేమం కోసం కనస్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్ ఫండ్‌ను టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కార్మికుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆ శాఖ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు ఇతర ఉన్నతా ధికారులు హాజరయ్యారు.

# విద్యార్థిని అనుమానాస్పద మృతి

>> చారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు ఆ విద్యార్థిని విధులు నిర్వర్తించాల్సి ఉంది. ఆకలిగా ఉందంటూ తోటి విద్యార్థినితో ఆమె ఆహారం తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఒంట్లో కాస్త ఇబ్బందిగా ఉందని చెప్పడంతో మరో వైద్య విద్యార్థిని ఇంజక్షన్ చేశారు.రాత్రి రమారమీ 12గంటల సమయంలో ఆపరేషన్ గదిలో బల్లపై పడిపోయిన స్థితిలో ఆమె ఉన్నారు. ఆమె వైద్యులు పరీక్షలు నిర్వహించారు.అయితే అనంతరం ఆమె మృతిచెందినట్లు గుర్తించారు. దీపిక అనుమానాస్పద మృతిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ స్పం దించారు. కడుపులో ఇబ్బందిగా ఉందని, ఇంజక్షన్ చేయాలని జూనియర్ పీజీని దీపిక కోరింది. వైద్య విద్యార్థిని దీపిక మృతిపై కమిటీ వేశాం. వేధింపులు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తు న్నాం. జూనియర్ పీజీ స్టేట్‌మెంట్ రికార్డు చేశాం. కలెక్టర్ ను నివేదిక అడిగారు. విచారణ తర్వాత సమర్పిస్తాం. దీపిక మృతిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత దీపికపై మృతిపై స్పష్టత వస్తుందని విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఏడుకొండలు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతురాలి తండ్రితో మంత్రి మాట్లాడారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దీపిక మృతికి గల కారణాలు తెలుసుకోవాలని సీపీ రాజశేఖర్ బాబును మంత్రి ఆదేశించారు.

## వైకాపా తప్పించుకోలేదు

>> నేతలు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోరమైన నేరం చేసి మాహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్ళ సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. వెంకన్న స్వామి లడ్డూ మాదిరిగా తయారు చేయాలని చూస్తే ఎక్కడా సాధ్యం కాలేదని, అంతటి పవిత్రత ఉన్న తిరుమల లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే తిరుమల మొదలు పెట్టినట్లు తెలిపారు. పొరపాటు జరుగుతోందని నమూనాలను పరీక్షలకు పంపినట్లు స్పష్టం చేశారు. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించినట్లు వెల్లడించారు.ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదన్న సీఎం, బ్రిటీష్ వాళ్లు కూడా వెంకన్నస్వామి జోలికి రాలేదని ఇంకా అభివృద్ధి చేశారని తెలిపారు. తప్పు చేసి దాని నుంచి ప్రజలను దృష్టి మరల్చేందుకు మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఒక నివేదిక పంపిందని, దోషులను అన్నివిధాలుగా శిక్షి స్తామన్నారు. ఏకసభ్య కమిషన్ వేసి అన్ని పరిశీలిస్తామని, అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తామని స్పష్టం చేశారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తప్పును ఖండిం చాల్సిందేనని స్పష్టం చేశారు.

## సాగునీటి సంఘాలకు జీఎస్టీ మినహాయింపు

**విజయవాడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఏపీని సమర్థ పాలన, నిర్దిష్ట ప్రణాళికలతో రైతు సానుకూల రాష్ట్రంగా మార్చా మని స్పష్టం చేశారు. గురువారం అమరావతిలోని నేలపాడు వద్ద ఉన్న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన నీరుప్రగతి, జల హారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ 'మన జీవన విధానంలో నీరు చాలా ముఖ్యం. రాయలసీమలో ఊట కాల్వలు ఉండేవి. వాటిలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు పండేవి. కాలక్రమంలో నీటిపై నిరక్ష్యంతో సమస్యలు వచ్చాయి. సీమ ఎడారిగా మారుతుందని చాలామంది అనేవారు. సీమను రతనాల సీమ చేయాలని ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారంచుట్టారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణమన్నారు.ఒక్క ఏడాదిలోనే 10 లక్షల ఇంకుడు గుంతలు తవ్వాం. మైక్రో ఇరిగేషన్ కింద 90 శాతం సబ్సిడీ ఇచ్చి పండ్ల తోటలకు శ్రీకారం చుట్టాం. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది.

**క్షేత్రస్థాయిలో సాగునీటి సంఘాల పనితీరు బాగుంది**

"ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చేలా తాగు నీటి సంఘాల అధ్యక్షులు కృషి చేయాలి. సమర్థ నీటి వినియోగంలో రైతుల భాగస్వామ్యం కీలకం. ఈ ఉద్దేశంతోనే 1997లో దేశంలోనే మొదటిసారిగా సాగు నీటి సంఘాలు ఏర్పాటు చేశాం. ఈ వ్యవస్థ ద్వారా 14 లక్షల నీటి సంరక్షణ కట్టడాలు నిర్మించాం. ఎంతో ప్రాధాన్యత కలిగిన సాగునీటి సంఘాలు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యాయి. గత పాలకులు సాగునీటి సంఘాలు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వంలో వారి బిల్లు లన్నీ క్లియర్ చేశాం. 2024 డిసెంబర్లో 6,047 నీటి వినియోగదారుల సంఘాలకు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్ట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించాం. నీటి సంఘాల అధ్యక్షులు పనులు సమర్థవంతంగా చేస్తున్నారు. నీటి వినియోగదారుల సంఘాలకు చెందిన ప్రతినిధులు 60 వేల మంది ఉన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులంతా ఓ సైన్యం తలుచుకుంటే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయగలరు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.344 కోట్లతో 7,197 ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ పనులు రైతు సంఘాల ద్వారా చేపట్టాం. సాగు నీటి నిర్వహణ పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగించే పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. కాలువల నిర్వహణ, నీటి పన్నుల వసూలు, వివాదాల పరిష్కారంలో నీటి వినియోగదారుల సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇస్తాం. సమర్థ నీటి నిర్వహణతో జలాశయాలు కళకళలా డుతున్నాయి. ఈ ఏడాది నారు మళ్లకు మే 15 నాటికే నీరు అం దిస్తాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. నీటి వినియోగదారుల సంఘాల సమావేశానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కె.అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎమ్మిగనూరులో నేడు సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. కలుగట్లలో జరిగే మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి 11.30 గంటలకు కలుగట్ల చేరుకుంటారు. గ్రామసభలో పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు రైతులతో ముఖాము ఖి చర్చిస్తారు. చివరిగా కలుగట్లలో జరిగే పార్టీ క్యాడర్ మీటింగ్‌కు హాజరవుతారు. సాయంత్రం 5.30 గంటలకు తిరిగి అమరావతి చేరుకుం టారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ ్రీద్రీ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. అయితే, కలుగట్ల గ్రామంలో 1,178 మంది రైతులకు శుక్రవారం కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.



## కేన్సర్‌తో పోరాడుతూ వాహిని మృతి

### సినిమాలతోపాటు పలు సీరియల్స్‌లోనూ నటించిన వాహిని

**విజయనగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సినీ నటి వాహిని కన్నుమూశారు. కొంతకాలంగా కేన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఆమె తన స్వస్థ లం విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని సినీ నటి కరాటే కళ్యాణి వెల్లడిం చారు. వాహిని మృతి పట్ల సహ నటీనటులు, సినీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 48యేళ్ళ వాహిని విజయనగరంలో జన్మిం చారు. తెలుగుతోపాటు పలు తమిళ చిత్రాల్లో కూడా ఆమె నటించారు. సహాయ నటిగా మంచి గుర్తింపుపొందారు. సినిమాలతో పాటు బుల్లి తెరపై ఆమె సందడి చేశారు. అనేక ప్రేక్షకాదరణ పొందిన సీరియల్స్ లో ఆమె నటించారు. సీరియల్స్‌లో ఎంతో క్రేజ్ తెచ్చుకున్నారు.

## బిసి జనగణన, వర్గీకరణపై వివరణ ఇవ్వండి

>> శంకరరావు వేసిన పిల్‌పై విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.బిసి జన గణన, బిసి వర్గీకరణకు సంబంధించిన అంశాలపై స్పష్టత లేకుండా ప్రభుత్వం స్దానిక సంస్దలు ఎన్నికల ఎలా జరుపుతారని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు ఎదుట తమ వా దన విన్పించారు.ఈ అంశంపై ప్రభుత్వం స్పష్ట తను ఇవ్వాలని కోరారు,ఈ అంశాన్ని ఉటంకిస్తూ బిసి జనగణన, బిసి వర్గీకరణ లేకుండా ఎన్నికలు నిర్వహిస్తారని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వాన్ని వివరణ కోరింది.

## ఎఐ ఆధారిత పోలీస్ ప్రాజెక్టు

>>మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అధునాతన ఎఐ టెక్నాలజీతో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి, డిజిటల్ పోలీసింగ్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పనున్నట్లు వివరించారు. ఎఐ14ఎపి పోలీస్ అనేది ఒక సమగ్రమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కారమని, దీని ద్వారా విచారణ సమయం తగ్గడమే కాకుండా, దర్యాప్తు నాణ్యత పెరిగి శిక్షల రేటు మెరుగుపడుతుందని, పౌరుల సంతృప్తి స్థాయి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది జూన్ 2025లో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఏఐ14 ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్ ఈ ప్రాజెక్టుకు పునాది వేసింది. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆవిష్కర్తలు, టెక్ నిపుణులు పాల్గొన్న ఈ హ్యాకథాన్‌లో వచ్చిన ఆలోచనల ఆధారంగానే ఈ తి। టూల్స్‌ను అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి, నాలెడ్జ్ బదిలీ కోసం అమెరికాకు చెందిన జెనరేటివ్ 4సైట్ ఎఐ సీఈఓ సూర్య కొత్త ను నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా నియమించారు. టెక్నాలజీ భాగస్వామిగా స్పారిట్టీ సంస్థతో పోలీసు శాఖ అవగాహన ఒప్పందం (ఎంవోయు) కుదుర్చుకుంది. హ్యాకథాన్‌లో గెలుపొందిన బృందాల సహకారంతో కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే ఈ తి। టూల్స్‌ను వినియో గానికి సిద్ధం చేసారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 8 ప్రత్యేకమైన ఏఐ టూల్స్‌ను పోలీసింగ్ వ్యవస్థలో ఏకీకృతం చేశారు. వీటిలో ప్రతి ఒక్కటీ శాంతిభద్రతల నిర్వహణ, పౌర సేవల్లో కీలక పాత్ర పోషి స్తుంది. ఎఐ ఫౌండేషన అన్ని ఎఐటూల్స్‌ను ఒకే గొడుగు కిందకు తెచ్చే సాంకేతిక వేదికగా ఉంటుంది.

## నిందితులను రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్తారా?

>> నేరస్తులు కారన్న విషయం తెలియదా? అని నిలదీసింది. పోలీసులు చట్టాన్ని అమలు చేస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టింది. సామాన్యుల పట్ల అమానవీయంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించింది. నిందితులతో పరేడ్ చేయించడంపై రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాల ఎస్పిలకు నోటీసులిచ్చింది. నిందితులతో పోలీసులు పరేడ్ నిర్వహించడాన్ని తప్పుపడుతూ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్మెంటల్ రైట్స్ కృష్ణా జిల్లా అధ్యక్షులు పరసా సురేష్ కుమార్ వేసిన పిల్‌పై తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

# వారి తప్పుల్ని సవరిస్తున్నా

>>నినాదంతో తనను ప్రతిరోజూ అవమానించారని, అయిన ప్పటికీ తాను స్థిరంగా ఉన్నానని, ఆర్టికల్ 370 రద్దు, ఈశాన్యంలో ఉగ్రవాదాన్ని అంతం చేయడం, పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ దాడులు, నక్సల్స్‌పై బలమైన చర్యలు, పాకిస్తాన్‌తో కాలం చెల్లిన నదుల భాగస్వామ్య నిబంధనలను రద్దు చేయడం వంటి ప్రధాన నిర్ణయాల ద్వారా నడిపించబడ్డానని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రసంగించే ప్రతిపక్షాల హక్కు ను ఆయన తిరస్కరించారు, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ఆదివాసీ మహిళను అవమానించారని ఆరోపించారు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రస్తావిస్తూ. భూపేన్ హజారికకు "భారతరత్న" పట్ల అసంతృప్తిని అసోంకు అవమానంగా, సిక్కుల పట్ల ద్వేషాన్ని పెంచుతుందని పేర్కొంటూ, ఈశాన్య ప్రాంతాలను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపిస్తూ "మొహబ్బత్ కీ దుకాన్" (ప్రేమ దుకాణాలు) అనే నినాదాన్ని ఎత్తి చూపుతూ ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రస్తుతం భారత్ సంస్కరణల దిశగా పయనిస్తోందని, మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రపంచం ఆసక్తిగా ఉందని తెలిపారు. అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాత, ప్రపంచం స్థిర త్వంతో పాటు మన వేగాన్ని కూడా గుర్తిస్తుందన్నారు. ఈ ఒప్పందం యువతకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ప్రపంచ మార్కెట్ వారి కోసం తెరిచామన్నారు. భారతదేశం అనేక దేశాలతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేస్తోం దని, అది యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం అయినా లేదా ఇటీవల అమెరికాతో జరిగిన ఒప్పందం అయినా, మొత్తం ప్రపం చం ఈ వాణిజ్య ఒప్పందాలను బహిరంగంగా ప్రశంసిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారం అన్నారు.

**సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు ఎందుకంత ద్వేషం**

సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు (రాహుల్ గాంధీకి) ఎంత ద్వేషం ఉందో ఆయన మాటల్లోనే కనిపించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎంతోమంది వీడారని, కానీ ఆ పార్టీ ముఖ్య నేత మాత్రం రవ్‌నీత్ బిట్టును పార్లమెంట్ ఆవరణలో అవమానించారని మండిపడ్డారు.సిక్కుల పట్ల ఆయనకు ఉన్న ద్వేషం ఈ మాటల్లో కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇదేనా మీరు తెరిచిన మొహబ్బత్ కీ దుకాణం అని ప్రశ్నించారు. ఇదే చోట ఓ ఎంపీని కాంగ్రెస్ అగ్రనేత ద్రోహి అనడం దారుణమని అన్నారు. అతనికి గర్వం తలకెక్కిందని అన్నారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానానికి సవరణలను ప్రతిపాదించగా, తిరస్కరించారు. ఈ సవరణలను ప్రతిపాదించిన చాలా మంది సభ్యులు ఓటింగ్ సమయంలో సభలో లేరు. ప్రధాన ధన్యవాద తీర్మానాన్ని ఓటింగ్‌కు ఉంచి, మూజువాణి ఓటు ద్వారా ఆమోదించడంతో చర్చను అధికారికంగా ముగించారు.

## నేడు జోగి రమేశ్‌కు జగన్ పరామర్శ

**విజయవాడ.ఫిబ్రవరి 5.ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఇంటికి మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసులు జగన్ కు షాక్ ఇచ్చారు. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంటికి వెళ్లడంపై ఆంక్షలు విధించారు విజయవాడ పోలీస్ కమిషనర్. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఉదయం వేళలో.. విజయవాడలో భారీ ట్రాఫిక్ ఉంటుంది.ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారిధి మీదుగా కాకుండా వెస్ట్ బైపాస్ మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమ ర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. మరోవైపు కొందరు జోగి ఇంటిపై దాడి చేశారు. ఈ నేప థ్యంలోనే పరామర్శించేందుకు జోగి ఇంటికి జగన్ వెళ్తున్నారు.

## ఖాళీ చేయించండి: హైకోర్టు

>> విషయంలో సహజ న్యాయసూత్రాలను పాటించి, ఆక్రమణదారులకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఖాళీ చేయించేందుకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టు ముందు ఉంచాలంటూ విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం బుధవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామం శ్రీశైలం ప్రాజెక్ట్‌కు సం బంధించి జలవనరుల శాఖ పరిధిలోని భూములు ఆక్రమణలో ఉన్నాయని, పలు క్వార్టర్లను సైతం అనధికారికంగా వినియో గిస్తున్నారని పేర్కొంటూ న్యాయవాది డి.కాశీ రావు హైకోర్టులో పిల్ వేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పనిచేసే కార్మికుల కోసం క్వార్టర్లు నిర్మించారని, దశాబ్దాలు గడుస్తున్నా వాటిని ఖాళీ చేయడం లేదన్నారు. 121 ఎకరాలు ఆక్ర మణకు గురయ్యాయన్నారు. ఖాళీ చేయిం చడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

## వారం - వర్జ్యం

06-02-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
పంచమి రా.1.22
హస్త రా.12.27
వర్జ్యం : ఉ.9.08-10.52
దు.ఉ.8.56-9.42, 2) మ.12.45-1.31
శుభసమయం:ఉ.7.30-8.30,సా.6.15-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** శత్రువర్గం సృష్టించే సమస్యలు సైతం అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. శ్రమ అధికం.

**కర్కాటకం :** గతంలో కొనుగోలు చేసిన కమర్షియల్ భూములను అమ్మకానికి పెడ తారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:** అనుమానంగా ఉన్న వ్యవహారాలతో సందేహాలు మరింత బలపడతాయి. వృత్తిలో స్వల్ప మార్పులు.

**కన్య :** ఉద్యోగాలలో వెసులుబాటు తెచ్చు కొని ఎంతోకొంత సమయాన్ని కేటాయించి కుటుంబ సభ్యులతో గడుపుతారు.

**తుల:** కొద్దిపాటి పెట్టుబడులతో అధిక లాభాలను తెచ్చే స్వల్పకాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీ భావాలను ఉద్దేశాలను అర్థం చేసుకోగల ఆత్మీయ వర్గం అందుబాటులో ఉ ంటారు.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలుగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. పోటీ పరీక్షలలో విజయం.

**మకరం:** రాజకీయ, కళా రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ధనలాభం, ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్త్రలాభం.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందు తారు. నూతన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** దూరప్రాంత యత్నాలు సానుకూలపడతాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.వాహన సౌఖ్యం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డబ్ల్యుపిఎల్ చాంపియన్స్‌గా ఆర్సీబి

### 6 వికెట్ల తేడాతో విజయం

### పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్

### కదంతొక్కిన మంధాన

**వడోదర, ఫిబ్రవరి 5:** ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ విజేతగా మరోమారు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. గురువారం వడోదర వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రత్యర్థి ఢిల్లీ కేపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డబ్ల్యూపిఎల్ శిఖరాన్ని అధిరోహించింది, కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంలో స్మృతి మంధాన కీలక ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. బెంగళూరు జట్టు 2024లోనూ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, ఢిల్లీ కేపిటల్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు లిజెల్లె లీ (37), షఫాలీ వర్మ (20) రాణించిచారు. వన్‌డౌన్‌లో వచ్చిన లారా వోల్వార్ద్ 25 బంతులెదుర్కొని 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 44 పరుగులతో దూకుడుగా ఆడింది. కెప్టెన్ రోడ్రిగ్యూస్(57) 37 బంతుల్లో ఫోర్లతో అర్ధసెంచరీతో కదం తొక్కింది. ఆఖరిలో చినెల్లీ హెన్రీ 15 బంతుల్లో 2 సిక్స్‌లు, 4 ఫోర్లతో 35 పరుగులతో రెచ్చిపోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు బౌలర్లలో సయాలీ సద్ఘరే, అరుంధతి రెడ్డి, నదినె డి క్లెర్క్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం 204 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన బెంగళూరు జట్టు ఆరంభంలోనే చతికిలపడింది. ఓపెనర్



గ్రేస్ హారీస్ (9) పరుగులకే పెవిలియన్ చేరగా, మరో ఓపెనర్ స్మృతి మంధాన రెచ్చిపోయి ఆడారు. వీలు చిక్కినప్పుడల్లా బౌం డరీలు బాదుతూ ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించింది. మంధానకు జార్జియా వోల్ జత కలిసి జట్టు స్కోరు బోర్డును పరుగు లెత్తించారు. జార్జియా వోల్ 54 బంతులెదుర్కొని 14 బౌండరీలతో 79 పరుగులు చేసి మిన్ను మణి బౌలింగ్‌లో బంతిని బౌండరీకి తరలించే యత్నంలో షఫాలీ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత స్మృతి మంధాన (87) హెన్రీ బౌలింగ్‌లో పెవిలియన్ చేరింది. దీంతో ఆర్సీబి ప్రేక్షకులు ఒకింత ఆందోళనకు గుర య్యారు. మ్యాచ్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. అప్పుడే క్రీజులోకి వచ్చిన రాధా యాదవ్, తన బ్యాట్‌ను ఝులిపించి జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగా, ఆర్సీబి విజయం సాధించి, డబ్ల్యూపిఎల్ విజేతగా నిలిచింది.

# ఏఎన్‌యుకు ఎఫ్ఏసి రేసు షురూ..!
## - పోటీలో 3 వర్సిటీల ప్రొఫెసర్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త: ఏఎన్‌యుకు ఎఫ్ఏసి వీసి రానున్నారు. గడిచిన 17నెలలుగా ఏఎన్‌యుకు ఇన్‌చార్జ్ వీసిగా ఆచార్య కంచర్ల గంగాధరరావు విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది అక్టోబరులో రెగ్యులర్ వీసిగా ఆచార్య ఎస్.వి.సత్యన్నారాయణ రాజు నియమితులయ్యారు. అనివార్య కారణాల వల్ల ఆయన విధుల్లో చేరలేదు. ఈ క్రమంలో వర్సిటీకి ఎఫ్ఏసి హోదాతో వీసిని నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ తరుణంలో ఎఫ్ఏసి హోదా పొందేందుకు మూడు యూనివర్సిటీల నుంచి సీనియర్ ప్రొఫెసర్‌లు ఎఫ్ఏసి వీసి హోదా కోసం వారివారి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈనెలలో వర్సిటీ వార్షిక బడ్జెట్‌కు రూపకల్పన చేయాల్సి ఉంది. ఇందుకు రెగ్యులర్ వీసి లేరు కాబట్టి కనీసం ఎఫ్ఏసి హోదాతో ఒకరికి అవకాశం కల్పించాలనే ఆలోచనలు ఉన్నత విద్యాశాఖ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న గంగాధరరావుకు ఆర్థిక పరమైన నిర్ణయాలు తీసుకోకూడదనే నిబంధన ఉంది. గంగాధరరావును ఎఫ్ఏసి వీసిగా నియమించాలని వర్సిటీలో కొందరు అధికారులు, ఉద్యోగులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కూడా సిఫార్సులు చేస్తున్నారు. రెగ్యులర్ వీసి వచ్చే వరకు వర్సిటీ పాలనా పరమైన విధాన నిర్ణయాల్లో ఇబ్బందులు తలెత్తకుండ ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే ఎఫ్ఏసి వీసి హోదా కోసం కొద్ది నెలల్లో ఉద్యోగవిరమణ చేయనున్న ఒ అధికారి కూడా పావులు కదుపుతున్నట్లు సమాచారం. అలాగే కృష్ణా యూనివర్సిటీ నుంచి ఇద్దరు అధికారులు కూడా అవకాశం కోసం చూస్తుండగా ఒంగోలు లోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వీసి పేరు కూడా వైరల్ అయ్యింది. ఆయనను ఏఎన్‌యుకు బదిలీ చేస్తారని వర్సిటీలో చర్చించుకుంటున్నారు. మొత్తంగా ఎఫ్ఏసి వీసి పదవి కోసం ఏఎన్‌యు, కృష్ణా, ఏకెఎన్‌యుల నుంచి ప్రొఫెసర్‌లు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎఫ్ఏసి వీసి నియామకం జరిగితే పాలన వేగవంతంగా ఉండటంతో పాటు కొన్ని పదవుల్లో మార్పులు వస్తాయని తెలుస్తోంది.




## ఆచార్య చెన్నారెడ్డి రాసిన నవల ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త: ఏఎన్‌యు ఇంగ్లీష్ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి రాసిన ధర్మపురి నవలను గురువారం వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు ఆవిష్కరించారు. సందర్భంగా వీసి మాట్లాడుతూ క్యాంపస్ నుంచి నవలలు రాయడం ప్రారంభించి తరువాత చారిత్రక నవలలు, ఇప్పుడు ఆధ్యాత్మిక నవల ధర్మపురి రాయడం అభినందనీయం అన్నారు. సమాజంలో చైతన్యం నింపడానికి నవలలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సాహిత్య రచనలు క్రమేపి తగ్గుతున్న తరుణంలో ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి మన వర్సిటీ నుంచి ప్రతీ సంవత్సరం నవలలు రాయడం, విద్యార్థులకు, పరిశోధకులకు, రచయితలకు స్ఫూర్తిదాయకం అన్నారు. రానున్న రోజుల్లో ఇతర జోనర్‌లో కూడా నవలలు రాయాలని ఆకాంక్షించారు. రెక్టార్ మాట్లాడుతూ విభిన్న అంశాలు తీసుకుని చెన్నారెడ్డి రచనలు చేయడం అభినందనీయం అన్నారు. సాహిత్యంలో సామాజిక వాస్తవాలు, నడుస్తున్న చరిత్ర నిక్షిప్తమౌతుందని, రానున్న తరాలకు ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. సబ్జెక్టులతో సంబంధం లేకుండ అందరు చదివేది సాహిత్యమన్నారు. తన కలం నుంచి అనేక రచనలు రాస్తు వర్సిటీకి మంచిపేరు తెస్తున్న చెన్నారెడ్డిని అభినందించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో వర్సిటీ ఆచార్యులు రాసిన రచనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇటీవల జరిగిన యూజిసి నెట్ పరీక్షలో చెన్నారెడ్డి రచన సిక్కోలు కథలు పై ఒక ప్రశ్న రావడం మన రచనలు జాతీయ స్థాయి గుర్తింపు రావడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా రచయిత ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి మాట్లాడుతూ ఒకే వ్యక్తి సంపూర్ణమైన సంసారిక జీవితం, పరిపూర్ణమైన సన్యాసి జీవితం గడపడం గౌతమ బుద్దుని లాంటి కొద్ది మందికే సాధ్యమయ్యిందన్నారు. రఘురామ రాజుగా జీవితం సాగించి జ్ఞానానందగా ముగించిన ధర్మపురి వాసి రఘురామ రాజు సంసారిక, సన్యాసి జీవితంను సమానంగా కొనసాగించడం ఈ నవల ఇతివృత్తం అన్నారు. మనిషి ఎంతో ప్రణాళికబద్దంగా జీవితాన్ని ప్రణాళికలు వేసుకున్నా దైవ సంకల్పం తోడైతేనే జీవితానికి పరమార్థం ఉంటుందని జ్ఞానానంద జీవితం మనకు ఒక పాఠం నేర్పిస్తుందని అభిప్రాయపడ్డారు.



## ఏఎన్‌యు డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో డిగ్రీ కోర్సుల 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు విడుదల చేశారు. 8991మంది పరీక్షలు రాయగా వారిలో 6721మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 19లోగా ఒక్కో పేపర్‌కు రూ.1640 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని ఏసిఇ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంలో డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, ఆచార్య జి.చెన్నారెడ్డి, సిఇ శివప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాశరావు, వై.రాధాకృష్ణలు పాల్గొన్నారు.

**స్పెషల్ బియిడి 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల**

ఏఎన్‌యు పరిధిలో స్పెషల్ బియిడి కోర్సు 3వ సెమిస్టర్‌కు గతేడాది నవంబరులో నిర్వహించిన పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు. 33మందికి 33మంది ఉత్తీర్ణత సాధించారని, ఈనెల 16లోగా రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.

**బియిడి 1వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ ఫేక్**

ఏఎన్‌యు పేరుతో బియిడి 1వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారని సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ సమాచారాన్ని నమ్మవద్దని సిఇ సూచించారు. అది ఫేక్ షెడ్యూల్‌గా పేర్కొన్నారు. ఏఎన్‌యు ఇప్పటివరకు షెడ్యూల్ విడుదల చేయలేదన్నారు. తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## జీవనశైలిలో మార్పుతోనే ఆరోగ్యం తథ్యం



అమరావతి,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: దిడుగు గ్రామంలో గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక వివరాలు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి జీవనశైలిలో మార్పులు చెందుతూ ఎదగాలని ఆమె కోరారు. డాక్టర్ శివ రత్నకుమార్,పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరలింగేశ్వరుడిని దర్శించుకున్న మహిళా కమిషనర్

అమరావతి,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పంచరామ క్షేత్రాలలో ఒకటైన అమరావతి శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామిని రాష్ట్ర మహిళా కమిషనర్ శైలజ గురువారం దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో ఆమెకు అర్చకులు స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టమని అన్నారు. పూజల అనంతరం ఆలయ పండితులు ఆమెకు వేదాశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.



## 9, 10 తేదీల్లో నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరంలో ఈనెల 9,10 తేదీలలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు నగర కమిషనర్ కే మయూర్ అశోక్ వెల్లడించారు. తక్కెలపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుంచి తాగునీరు సరఫరా అయ్యే పైప్ లైన్ కు సంబంధించి సీతానగరం వద్ద లీకులు ఏర్పడటం జరిగిందని, ఈ లీకుల కారణంగా నీరు వృధాగా పోతుందని, తక్షణమే పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టడం వల్ల ఈనెల తొమ్మిది పది తేదీలలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ కే మయూర్ అశోక్ వెల్లడించారు. తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ రిజర్వాయర్ పరిధి నుంచి తాగునీరు సరఫరా అయ్యే నెహ్రూ నగర్, వసంత రాయపురం, శారదా కాలనీ, హరిహర మహల్ తదితర రిజర్వాయర్ల పరిధిలోని అన్ని ప్రాంతాలలో తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయిన తర్వాత యధావిధిగా 11వ తేదీ నుంచి తాగునీటి సరఫరా అందించడం జరుగుతుందని కమిషనర్ తెలుగు వివరించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులకు మరమ్మతుడు సచిన్ మీద పూర్తి చేయాలని ఆదేశించారు... సర్వే కి నగర ప్రజలు పూర్తిగా సహకరించాలి : కమిషనర్ గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని వార్డు సచివాలయాల కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కు ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ కోరారు. సర్వే నిర్వహించేందుకు వచ్చే సచివాలయాల అధికారులకు సంబంధిత డాక్యుమెంట్ వివరాలు వెల్లడించి సహకరించాలని సూచించారు. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు అందుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులకు త్వరితగతిన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేయబోతుందని వివరించారు. అందులో భాగంగానే అధికారులు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ వెల్లడించారు.



## క్వాంటం వ్యాలీ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఏడవ తేదీన క్వాంటం వ్యాలీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం ఉద్దండరాయ పాలెం వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా క్వాంటం వ్యాలీ నెలకొల్పుతున్న విషయం విదితమే. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆహ్వానితులు అందరూ మధ్యాహ్నం 1.30 గంటల నాటికి ఆసీనులు కావాలని కోరారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, తదితర అంశాలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, అదనపు ఎస్పీ రమణ మూర్తి, డి ఎస్పీ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



## అనధికారిక లేఅవుట్లను ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ తో రెగ్యులరైజ్ చేసుకోవాలి

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త : గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్లను యజమానులు ప్రభుత్వం అమలు చేసిన ఎల్ ఆర్ ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ సూచించారు. ప్రభుత్వం విధించిన గడువు ముగిశాక రెగ్యులర్ రైస్ చేసుకోవడంలో నిరక్ష్యం వహించి అనధికారిక లేఅవుట్లు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఎల్ ఆర్ ఎస్ స్కీంకు సంబంధించి టౌన్ ప్లానింగ్ కు అందిన దరఖాస్తులపై సిటీ ప్లానర్ రాంబాబు తో కలిసి గురువారం పెద్ద పలకలూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల తదితర ప్రాంతాలలో పర్యటించి అనధికార లేఔట్లను తనిఖీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో గుర్తించిన అనధికార లేఅవుట్ల వారీగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనధికార లేఔట్లకు సంబంధించి అందిన దరఖాస్తులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులపై తగు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో వార్డు సచివాలయాల వారీగా అనధికారిక లేఅవుట్లు ఉండటానికి వీలు లేదని, సచివాలయాల కార్యదర్శులు అనుమతులు లేని లేఅవుట్లను గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజ్ చేసుకునేలా ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ ద్వారా కలిగే ప్రయోజనాలు, రెగ్యులర్ చేసుకోకపోతే కలిగే నష్టాలు, ఇబ్బందుల పై అవగాహన కల్పించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం అందే దరఖాస్తులలో భూమి స్థితి ( క్లాసిఫికేషన్), 22 ఏ, సర్వేనెంబర్, నాలా చార్జీలు, మాస్టర్ ప్లాన్ రోడ్డు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన చేయాలని అయినప్పటికీ ఫైనల్లో సిటీ ప్లానర్ సైతం దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అవసరమైతే జిఎంసి టౌన్ ప్లానింగ్ సర్వేయర్ల రిమార్క్స్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులకు సంబంధించి నిర్దేశిత నిబంధనలు పాటించాలని, నిరక్ష్యం వహించినట్టు గుర్తిస్తే శాఖపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహమాన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ వెంకటేశ్వరరావు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పోలీసు సిబ్బందికి ఫైరింగ్ శిక్షణ

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి5,ప్రభాతవార్తగుంటూరు జిల్లా పోలీస్ సాయుధ బలగాల యుద్ధ సిద్ధతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా వార్షిక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు పర్యవేక్షణలో, మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరేచర్ల ఫైరింగ్ రేంజ్‌లో గురువారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ బలగాల అధికారులు,సిబ్బందికి "వార్షిక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ స్వయంగా ఫైరింగ్ సాధనలో పాల్గొని, అధికారుల లక్ష్య ఛేదన సామర్థ్యాన్ని పరిశీలించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను ధైర్యంగా, నైపుణ్యంతో ఎదుర్కొనడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రతి పోలీసు అధికారి తమకు కేటాయించిన ఆయుధాల పనితీరు, సాంకేతికత,వినియోగ విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా సూచించారు.ఫైరింగ్ రేంజ్‌లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో కూడిన లక్ష్య ఛేదనపై పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి బుల్లెట్ నిర్దిష్ట లక్ష్యాన్ని ఛేధించినప్పుడే పోలీస్ బలగాల వృత్తిపరమైన సామర్థ్యం ప్రతిఫలిస్తుందని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తలెత్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు,ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు పోలీస్ బలగాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆధునిక ఆయుధాలపై పట్టు సాధించడం ద్వారా విధి నిర్వహణలో ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు.వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరచుకోవడం ద్వారానే పోలీస్ విధులను మరింత సమర్థవంతంగా, శక్తివంతంగా నిర్వహించగలమని, తద్వారా గుంటూరు జిల్లా పోలీస్ ప్రతిష్ఠను నిలబెట్టగలమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ సంకురయ్య, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

గుంటూరు వెస్ట్, జనవరి 5,ప్రభాతవార్త: పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు గురువారము పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ సరేంద్రకుమార్ వచ్చారు. ఆలయ అధికారులు, అర్చకస్వాములు మేళతాళములతో పాదర స్వాగతము పలికినారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వార్ల దర్శనము అనంతరము అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేసినారు. అనంతరము ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో భాగముగా ఆలయ కళ్యాణ మండపము నందు వివిధశాఖల అధికారులతో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమా కలిసి సమీక్ష సమావేశము నిర్వహించినారు. బ్రహ్మోత్సవముల ఆహ్వానపత్రికలు, గోడపత్రికలు వివిధ శాఖల అధికారులతో కలిసి గౌరవ శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అవిష్కరించినారు.రెడ్డివారి బావి సెంటర్ నందు ఘుమారు 60 లక్షల రూపాయల వ్యయముతో దేవస్థాన ముఖ ద్వారములు నిర్మాణములు చేయుటకు దాతలైన కుంచనపల్లి గ్రామ వాస్తవ్యులైన తెనెటీ మహేష్ రెడ్డి, తండ్రి, వెంకటేశ్వరరెడ్డిని ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శాలువాతో సత్కరించి అభినందించినారు. దేవస్థాన అభివృద్ధికి దాతలు ముందుకు రావటం శుభపరిణామం అని అన్నారు.పై సమీక్ష సమావేశము నందు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమర్, పెదకాకాని తాహశీల్దారు కృష్ణకాంత్, పెదకాకాని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మంగళగిరి డియస్పి సి.హెచ్. మురళీకృష్ణ సి.ఐ. నారాయణ స్వామి, పంచాయితీ కార్యదర్శి ప్రసాదు, ఆర్. అండ్. బి ఉపకార్యనిర్వాహక ఇంజనీరు, అగ్నిమాపకశాఖ, విద్యుత్ శాఖ, ఆర్.టి.సి. మతుశాఖ, ఆరోగ్యశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్శాఖ తదితర శాఖల నుండి అధికారులు, సిబ్బంది సమావేశమునకు హాజరైనారని ఆలయ ఉపకమీషనడు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఇంకనూ సమావేశము నందు స్థానిక యమ్.పి.పి. శ్రీమతి దొడ్డక శిరీష, గ్రామ ఉపసర్పంచ్ వలివేటి మురళీకృష్ణ, మాజీ పాలకమండలి చైర్మన్ దర్శభాస్కరరావు, స్థానిక పెద్దలు కోసూరి పూర్ణచంద్రరావు, బోయపాటి రామమోహన్రావు. పెండ్యాల నాగు సురేష్, కుక్కల మల్లిఖార్జునరావు, ఉప్పాల సాంబయ్య, వీరిశెట్టి లక్ష్మీనారాయణ, అలపాటి మణికంఠ, అలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## సి.టి.ఎస్ ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ( సి టి ఎస్) తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 92 మంది విద్యార్థులు రూ. 4 లక్షల నుంచి రూ.6.75 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గురువారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి, కోడింగ్ ప్రాక్టీస్, మాక్ ఇంటర్వ్యూలు వంటి కార్యక్రమాల ఫలితంగానే ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, దిగిలీ ప్రాంగణ ఎంపికలో సి.ఎస్.బి.ఎస్ 3 మంది, సి.ఎస్.డి 15 మంది, సి.ఎస్.ఎమ్ 22 మంది, ఐ.ఓ.టి 3 మంది, సి.ఎస్.ఈ 37 మంది, ఈ.సి.ఈ 3 మంది, ఐ.టి 9 మంది, మొత్తం 92 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారని తెలిపారు. వీరిలో 23 మంది విద్యార్థులు జెన్ సి నెక్స్ట్ కేటగిరీలో రూ.6.75 లక్షల ప్యాకేజీతో ప్రోగ్రామర్ అనలిస్ట్ గా, మిగిలిన 69 మంది విద్యార్థులు జెన్ సి, జెన్ సి ప్రో కేటగిరీలలో ప్రోగ్రామర్ అనలిస్ట్ ట్రైనీ గా రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. అంతేకాకుండా, మరికొన్ని ప్రముఖ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కూడా త్వరలో నియామకాలు ఖరారుకానున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్.శ్రీనివాసరావు, డా.కె.సురేష్ బాబు, వివిధ విభాగాల ప్లేస్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.




## నగరంలో ఇళ్ల నిర్మాణం పూర్తయిన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం పూర్తయి ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాలలో మోలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు నగర కమిషనర్ కె మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. కార్పొరేషన్ ఇంజనీర్ విభాగం ఎస్ఈ వెంకటేశ్వరావుతోపాటు ఆ విభాగం అధికారులు, హౌసింగ్ అధికారులతో సంయుక్తంగా గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ లేఔట్లలో అసంపూర్తిగా జరిగిన ఇల్లు నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా కార్పొరేషన్ నోడల్ అధికారులు, హౌసింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి పొందిన లేఅవుట్ల లో ఇళ్ల నిర్మాణం జరిగిన వారి వివరాల నివేదికను అందించాలని ఆదేశించారు. ప్రజలు నివాసం ఉండే ప్రాంతాలలో జంగిల్ క్లియరెన్స్, అప్రోచ్ రోడ్లో ఏర్పాటు, తాగునీటి సౌకర్య కల్పన, మోలిక వసతులు కల్పించే అంశాలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అంచనాలకు సంబంధించిన నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు పీఎం ఏ వై నిధులు అందేలా ఇంటి నిర్మాణ స్థాయిలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, కార్పొరేషన్ ఇంజనీరింగ్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పరామర్శా, రాజకీయ జాతరా?... ఇదేమి పరామర్శ జగన్
### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ ఆగ్రహం

గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : పులివెందుల ఎమ్మెల్యే జగన్.. ఇప్పుడు అంబటి పరామర్శ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులను గుంటూరు తరలించి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించి జాతర చేయమేమిటని ? గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల కార్యాలయంలో గురువారం కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు రెండేళ్ల కాలంలో ఏ రోజు అయినా ప్రజల కోసం బయటికి వచ్చావా ? ఇదేమి పరామర్శ జగన్ అంటూ మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా ఇంకా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. తాడేపల్లి నుంచి గుంటూరుకు కేవలం 35 నిమిషాల సమయం పడుతుందని, అలాంటి కార్యక్రమానికి సుమారు ఏడు గంటలపాటు యాత్రలా చేయడమేమిటని నిలదీశారు. ట్రాఫిక్ తోపాటు అంబులెన్స్ లకు కూడా దారి ఇవ్వాలనే ఇంకితజ్ఞానం మరిచి యాత్ర చేశారని, దీనిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి, తెలుగుదేశం పార్టీ స్పోక్ పర్సన్ పట్టాభి గారి ఇంటిపైకి వెళ్లి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసిన విషయం గుర్తు లేదా అని నిలదీశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తూర్పు గోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు గారి యాత్రను జీవో నంబర్ వన్ సాకుతో అడ్డుకున్న విషయం మరిచావా? మంత్రి లోకేశ్ గారి పాదయాత్రను అడ్డుకుంది మీరు కాదా ? మాస్క్ లు లేవని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ గారిపై పిచ్చివారనే ముద్రవేసి చంపేసింది మీరు కాదా ? అసెంబ్లీ సాక్షిగా తమ అధినేత, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి కుటుంబంపై దాడికి పాల్పడిన విషయం గుర్తు లేదా ? ఎవరిది జంగిల్ రాజ్యం ? ఎవరు జంగిల్ రాజా ? ఒక్కసారి ఆలోచించుకో జగన్ ? అంటూ ఎమ్మెల్యే నసీర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఏ రోజైనా ఎప్పుడైనా ప్రజల గురించి మాట్లాడావా ? రప్పా రప్పా అంటూ సైకోల్లాగా వ్యవహరిస్తోన్న వైసీపీ శ్రేణుల తీరుపై ఏనాడైనా స్పందించావా జగన్ ? అని ప్రశ్నించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, పోలీసు డిపార్ట్ మెంట్ పైనా ప్రతి నిత్యం అంబటి రాంబాబు అవాకులు, చవాకులు పేలుతుంటే ఎందుకు స్పందించలేదన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి జాతరలకు తెరతీశారని చెప్పారు. కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీసీ సైకో సైన్యం రూ.235 కోట్లు దోచుకున్నారనే విషయం నిర్ధారణ అవ్వడంతో సమాధానం చెప్పలేకనే అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి వారు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీరంతా హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని విమర్శించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, మరోసారి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుపై మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.



## మిర్చి రైతులకు అండగా నిలవాలి

గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: మిర్చి యార్డుకు వచ్చే రైతులకు అండగా నిలుస్తూ, భరోసా కల్పించడమే లక్ష్యం కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. మిర్చి యార్డు వైస్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బిట్రగుంట్ల మల్లిక బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ను స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, తనపై ఉంచి మిర్చి యార్డు వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మైనార్టీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ మాట్లాడుతూ మిర్చి యార్డు అభివృద్ధికి ప్రతి నిత్యం కృషి చేయాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ముందుండాలన్నారు. యార్డులో మోలిక సదుపాయాల మెరుగుదల కోసం నిబద్ధతతో పని చేయాలని, మిర్చి రైతులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. లావాదేవాలు పారదర్శకంగా నిర్వహించాలని, ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకూడదని సూచించారు. ఆసియా ఖండంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్న మిర్చి యార్డు ప్రతిష్టను మరింత ఉన్నతంగా మార్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎపి పోలీసు జీతాల ప్యాకేజీ కింద రూ.1.11 కోట్ల బీమా క్లెయిమ్ చెక్కు అందజేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా

గుంటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎపి పోలీసు శాఖ మధ్య కుదిరిన ప్రత్యేక జీత ఖాతా ప్యాకేజీ ఒప్పందం ప్రకారం ప్రమాదవశాత్తూ మరణం సంభవించిన సందర్భంలో ఉద్యోగులకు రూ.1 కోటి వరకు బీమా రక్షణ కల్పించబుతోంది. ఇటీవల ఎపి ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కీర్తి వెంకట రాజు బ్యాంక్ ఆఫ్ బరోడా బాపట్ల శాఖ ఖతాదారుడు. 23 మే 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. 23 నవంబర్ 2023న కుదిరిన అవగాహన ఒప్పందం నిబంధనల మేరకు బ్యాంక్ తక్షణమే చర్యలు తీసుకుని మృతుని భార్య, నామినీ అయిన పెరుగు నన్నూరమ్మకు రూ.1.11 కోట్ల బీమీ క్లయిమ్ మొత్తాన్ని చెల్లించింది.. ఈ కార్యక్రమం మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో జరిగింది. అనంతరం డిజిపి హరీష్‌కుమార్ గుప్తా , బ్యాంకు ఆఫ్ బరోడా గుంటూరుప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్, రీజనల్ హెడ్ అనుపమ్ శ్రీవాస్తవ, హైదరాబాద్ డిఫెన్స్ బ్యాకింగ్ అడ్వైజర్ బ్రిగేడియర్ సంజయ్ కుమార్ ప్రసాద్ తదితరులు పాల్గొని చెక్కును అధికారికంగా అందజేశారు.



# ఊపందుకోని ఉత్సవాల ఏర్పాట్లు

## ..మొక్కబడిగా సాగుతున్న వైనం
## ..కానరాని ఉన్నతాధికారుల పర్యవేక్షణ

యడ్లపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి నేపధ్యంలో ఎక్కడి కక్కడ పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి పరిచే పనిలో నిమగ్నమైంది. ఇందులో భాగంగానే కొండవీటి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అడిగిందే తడువుగా నిధులు కూడా సకాలలోనే మంజూరు చేయటం జరిగింది. ఉత్సవాలను ఏర్పాటు చేయాలని మాసం ముందే నిర్ణయించినా అందుకు అధికారులు మాత్రం సమయం దగ్గర పడేవరకు వేచి చూస్తూనే ఉన్నారు.

..మండల పరిధిలోని చారిత్రక ప్రదేశం రెడ్డి రాజు కళావైభవం కలిగిన ప్రాంతము కొండవీడు. ఈ ప్రాంతములో ఎందరో పేరెన్నికగన్న రాజులు పరిపాలన నిర్వహించారు. నాడు వారి పరిపాలన దక్షతకు నిదర్శనం ఈ ప్రాంతములో ఎక్కడా లేని విధంగా కొండమీద చెరువులు, బావులు, ప్రసిద్ధి చెందిన దేవాలయాలు నాడు ఏర్పాటుచేసారు. కాల క్రమేణా రాజుల పరిపాలన అంతరించి పోవటం ఇవికూడా కనుమరుగుకావటం జరిగింది. తదుపరి ప్రభుత్వాలు రాబోవు తరాలకు పురాతన కళావైభవం నాటి రాజుల పరిపాలనలో ఏర్పాటుచేసిన కళాఖండాలను అభివృద్ధి పరిచి రాబోవుతరాలకు చూపాలన్న తపనతో ఏడాదికేడాది కొండవీడు ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకు పోవటం అందులోను కొండ పై భాగంకు వెళ్లటానికి ఘాట్ రోడ్డు ఏర్పాటుచేయటంతో పర్యాటకులకు ఎంతగానో ఉపయోగ కరంగా ఉంది. ఇందులో భాగంగానే ప్రభుత్వాలు ఏడాది కొకసారి ఈ ప్రాంతములో ఉత్సవాలు ఏర్పాటుచేస్తే మరింత మంది పర్యాటకులు తిలకించే వీలుంటుందని ఉత్సవాల నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టారు. నాటి నుండి అప్పుడప్పుడు కొండవీడు ప్రాంతములో ఉత్సవాలను రెండు రోజుల పాటు ఏర్పాటు చేసి పర్యాటకులకు కనువిందు కలుగ జేస్తున్నారు.







**..కొండవీడు ఫెస్ట్ 2026 :** ఉత్సవాలను ఫిబ్రవరి 7,8తేదీలలో ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు కావల్సిన నగదును ప్రభుత్వం మంజూరు చేయటం జరిగింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు ఉన్నతాధికారులు రివ్యూలకు ఇచ్చిన ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో లేకపోవటం పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఒక్క రోజులో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయవల్సి ఉంది. ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు స్టేజీ కొండ దిగువున ఏర్పాటు చేస్తున్నారు. అదినూ ఇంకా పనుల నిర్వహణలోనే ఉంది. దీనికి అను సందానంగా పార్కింగ్ ప్రాంతము శుభ్రం చేస్తున్నారు. ఇవన్నీ ఇప్పటికే పూర్తి కావల్సి ఉన్నా ఇంకా పనులు నిర్వహించుతూనే ఉన్నారు. ప్రధాన ఘాట్ రోడ్డుకు అనుసంధానంగా పర్యాటకులకు వీలుగా ఉండే లింకు రోడ్డు పనులు నిర్వహించుతున్నారు. కొండవీడు కొండపై ఉన్న రహదారులకు గుంట పడి ఉన్న ప్రదేశంలో మట్టిని తోలి చదును చేస్తున్నారు. ఇటువంటి పనులు వారం ముందుగానే చేసి ఉంటే పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా ఉండేవి. ఇప్పటికి ఇప్పుడు గుంటలు పూడ్చితే అవి ఏమాత్రం అణగకుండా రాళ్లు పైకి లేచి ఉండటం వల్ల పర్యాటకులకు ఇబ్బంది కరంగా మారే ప్రమాదం ఉంది. దీనికి తోడు ప్రధాన చెరువుల వద్ద బారికేడ్లు ఏర్పాట్లుకూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు గాలేదు. చెరువుల నిండా నీరు నిండి ఉండటం వల్ల ఇది ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది. దీనంతటికి ఉన్నతస్థాయి అధికారులు క్రింది స్థాయి అధికారులకు పనులు పురమాయించటం వల్ల పనులలో అలసత్వం ఏర్పడింది. మిగిలిన ఒక్క రోజులో నిర్వహణ పనులు పూర్తిచేయాలంటే అది ఏవిధంగా తూతూ మంత్రంగా ఉంటాయో అర్థమవుతుంది. గడచిన కొద్ది రోజుల ముందు నుండి అనుకున్న ప్రాంతాలలో ఏర్పాటుచేయ దల్చిన పనులను క్రమబద్దీకరంగా చేసు కుంటూ వస్తే ఇటు పర్యాటకుల, అధికారులకు ఇబ్బందులు కలుగ కుండా ఉండేవని పర్యాటకుల అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. కొండ పైభాగంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నవంటూ ఏమీ లేదు. గతంలో ఉన్న వాటిని మెరుగులు దిద్దటం అక్కడ ఉన్న చెత్తా చెదారం తొలగించటం వంటి పనులను మాత్రమే వీరు చేపట్టారు. వీటిని చేయటంలో కూడా అలసత్వం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. వీటిని అన్నింటిని సర్దుకొని ఉన్న ఒక్క రోజులో పనులు అన్నీ పూర్తిచేసుకొని ముందుకు పోవల్సిన పరిస్తితి నెల కొంది. దీనిని పూర్తిచేయటంలో అధికారులకు తలకు మించిన భారంగానే ఉంటుందంటున్నారు. వీటన్నింటిని క్రమబద్దీకరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఇటు పర్యాటకులు, సమీప గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షికోత్సవ మహోత్సవాలు

యడ్లపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు కోట పైభాగంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు గురువారం ప్రారంభమైనాయి. నాడు రెడ్డి రాజుల కాలంలో ఎంతో వైభవోపేతంగా వెలిగిన దేవాలయాన్ని శిదిలావస్థకు చేరుకుంటే ప్రభుత్వం మరలా దీనిని పున:నిర్మాణం గావించి స్వామిని పున:ప్రతిష్ట చేసి ప్రతి ఏటా వార్షికోత్సవ మహోత్సవాలను నిర్వహించుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం దేవాలయ ప్రాంగణంలో స్వామివారిక విష్వక్సే నారాధన, పుణ్యాహవాచన, ఋూత్విగ్వరణ వాస్తుహోమం, శ్రీ సుదర్శన హోమం, వారసింహహవనం పూర్ణాహుతి, నివేదన, నిరాజం, మంత్రపుష్పము అశీర్వచనము అనంతరం ప్రసాద వితరన గావించారు. 6వ తేది స్వామి వారి వార్షికోత్సవం పురస్కరించుకొని శ్రీలక్ష్మీ నసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహించుతున్నట్లు అలయ పూజారి నారాయణ అజయ్ స్కంద తెలిపారు. ఈ కార్యక్రమాలలో దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.



## ఉత్సవాల పుణ్యమా అని రోడ్డు బాగు పడింది

యడ్లపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ప్రభుత్వం కొండవీడ కోట ఉత్సవాల ఏర్పాట్లు నిర్వహించుతుంది. ఇందుకు కొండకు వెళ్ళే మార్గంలో ప్రధాన మార్గం పుట్టకోట గ్రామంలో గుండా పర్యాటకులు వెళ్లవల్సి ఉంటుంది. అయితే కొంత కాలం నుండి రోడ్డు గుంటల మయం కావటం దీనిని ఎవరూ పట్టించుకోకపోవటం జరిగింది. నేడు ఉత్సవాలను ఏర్పాటు చేయటంతో గ్రామంలోని రోడ్డుకు మహర్దశ పట్టిందని, గుంటలు పోయి తారు వేయటం వల్ల రోడ్డు బాగు పడిందని గ్రామస్దులు అనందం వ్యక్తపరుస్తున్నారు.



## బంధించారు..బాధ్యతలు మరిచారు

యడ్లపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : కొండవీడు కోటలో ఈ నెల 7,8తేదీలలో ఉత్సవాల ఏర్పాట్లుకు సన్నద్దం చేపట్టారు. ఇందులో భాగంగా కొండవీడు కొండలలో వేల సంఖ్యలో వానరాలు ఉన్నాయి. అక్కడ దొరికే అకులు, పండ్లు తింటూ జీవనం సాగిస్తున్నాయి. అయితే ఉత్సవాల నేపధ్యంలో పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో వానరాలను బంధించి వేరే ప్రాంతానికి తరలించాలన్న నిర్ణయించి వాటిని బోనులలో బంధించేందుకు సన్నద్ధమైనారు. అయితే రెండు బోనులు ఏర్పాటు చేస్తే చివరికి పడింది మాత్రం 13వానరాలు మాత్రమే. మిగిలినవి వాటి పరిసర ప్రాంతానికి కూడా పోకుండా యదేచ్ఛగా తిరుగుతున్నాయి. అయితే ఇక్కడే అసలు సమస్య ప్రారంభమైంది. యదేచ్ఛగా తిరిగే వానరాలను బంధించిన అటవీ శాఖనఅధికారులు పూర్తిస్థాయిలో పట్టక పోవటం కొద్దిపాటి వానరాలను మాత్రమే బందిచటం వల్ల వాటికి సకాలంలో తింటానికి తిండిగాని, తాగటానికి నీరుగాని పెట్టకపోవటం మిగిలిన వానరాలు తిరుగుతుంటే బంధించిన వానరాలు 13మాత్రం దిగాలుగా కూర్చోని పర్యాటకుల మనసు దోచుకుంటున్నాయి. వీటిని ఎందుకు ఇంతలా బాదిస్తున్నారు అంటూ పర్యాటకులు చర్చించుకుంటున్నారు. పడితే మొత్తం వానరాలను పట్టాలేగాని కొన్ని పట్టి మరి కొన్ని వదిలేస్తే ఎలా అంటున్నారు. కనీసం పట్టిన వానరాలను అయినా నీడలో ఉంచారా అంటే అదీను లేదు బోనును ఎండలోనే ఉంచటం చర్చనీయాంసంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో వానరాలను పట్టి వేరే ప్రాంతానికి తరలించాలని, అదేవిధంగా పట్టుకున్న వాటికి కనీసం త్రాగునీరు, తింటానికి తిండి ఏర్పాటుచేయాలని అంటున్నారు.



## స్వర్ణ గ్రామ అరోగ్య దర్శిని కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

యడ్లపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : జిల్లాలోని గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ కృతిక శుక్లా సరి కొత్తగా స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మొదటి గురువారం ప్రతి పంచాయతీ లోనూ జరుగుతుంది. మన యడ్లపాడు మండలంలోని 18 పంచాయతీ లలోను ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## డ్వాక్రా రుణాల అక్రమార్కులపై చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావు పేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :జిల్లాలో డ్వాక్రా రుణాల అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో మెప్మా, డిఆర్డీయే అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇప్పటివరకూ చేపట్టిన విచారణ ప్రకారం తప్పుడు ధ్రువపత్రాలు, ఫోటోలతో నకిలీ సంఘాలు సృష్టించి రుణాలు తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అవసరమైతే వారి ఆస్తులను జప్తు చేయాలని, ఆస్తులు అమ్మకాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ మురళీ కృష్ణ, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, జిల్లా సహకార ఆడిటర్ నాగ శ్రీనివాస రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్పన, డీఎస్పీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే అభివృద్ధి :జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఎమ్మెల్యే

నరసరావుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. ఆరోగ్యంగా బ్రతకడానికి వ్యాప్తిలో ఉన్న సీజనల్ వ్యాధులు, జీవన విధాన వ్యాధులపై అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇప్పటికే వ్యాధుల బారిన పడిన వారు తమ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించేందుకు జిల్లాలో నేటి నుంచి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం యల్లమంద గ్రామంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుతో కలిసి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు. పుట్టిన ప్రతి బిడ్డనీ అంగన్వాడీల్లో నమోదు చేయాలని, ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం క్రమం తప్పకుండా అందించాలన్నారు. ప్రజలు అందరూ ఎప్పటికప్పుడు గ్రామాల్లోకి వచ్చే 104 వాహనాల వద్ద వైద్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తీసుకోవాల్సిన ఆహారంపై పాఠశాలల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బాలికల్లో కనిపించే రక్త హీనత, చూపుసమస్యలునివారించేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి 21 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పేదరికం, అవగాహన లేమి, పారిశుద్ధ్య లోపాలు వంటివి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు ఆరోగ్య జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, ఎంపీడీవో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా నేతలకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి:: జనసేన

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :: నియోజకవర్గ కూటమి నాయకుల ఆధ్వర్యంలో బరంపేట లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమానికి నాయకత్వం జనసేన నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో తిరుపతి లడ్డు కల్తీ రసాయనాలు చింతటిక్. కూడిన మిశ్రమాన్ని వాడి. లడ్డు తయారు చేశారన్నారు. భక్తుల ఆరోగ్యంతో చెలగాటమాడారని ఆరోపించారు . సిట్ విచారణ, నివేదిక. ఎఫ్ఐఆర్లో వివరాలు తెలియజేస్తూ నివేదిక కోర్టుకు సమర్పించిన్నా రు. ప్రజలకు నిజాలు తెలుస్తాయని ఉద్దేశంతో అంబటి రాంబాబు,జోగి రమేష్ లతో కొత్త డ్రామాకు వైకాపా పార్టీ తెర తీశారని విమర్శించారు. ఇటు కులాల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేశారన్నా రు. అందులో భాగంగానే. ఆంధ్రప్రదేశ్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా ఇరువురు నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు ఉందన్నారు. ఇప్పటికైనా వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని బరంపేటపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో పూజల నిర్వహించడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి. అద్దేపల్లి ఆనందబాబు. మండల అధ్యక్షులు కృష్ణం శెట్టి గోవిందరావు. హాస్పటల్ బోర్డు నెంబర్ మిరియాల వెంకట సుబ్బమ్మ. తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నామ ఉదయశ్రీ. జక్కా నిర్మల. లక్ష్మి ౖ. శ్రావణి. పట్టణ ప్రధాన కార్యదర్శి. గుప్తా శ్రీకాంత్. ఉల్లి చంటి. గోపి. దొడ్డి వినయ్. చింతా నాగరాజు. చావా అనిల్. దేశు కళ్యాణ్. ఆవుల సాయిచంద్. జన సైనికులు పాల్గొన్నారు..



## గుండె వ్యాధులపై అవగాహన సదస్సు

నకరికల్లు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::ప్రాథమిక వైద్యంలో ఆర్ఎంపి వైద్యుల ఆవశ్యకత ఉందని నరసరావుపేటలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ అన్నారు. ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి ( ఐ) పిఎంపి 213/84 సంఘం ఆధ్వర్యంలో నకరికల్లు మండలంలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు నరసరావుపేట శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో గుండె వ్యాధులపై గురువారం నకరికల్లు లో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు డివిజన్ అధ్యక్షులు షేక్ బాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మాట్లాడుతూ బిపి షుగరు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ తగిన వ్యాయామం క్రమబద్ధమైన జీవనశైలి అలవర్చుకొని గుండెపోటు నుంచి బయటపడాలన్నారు. వ్యాధి లక్షణాలు చేయదగిన ప్రాథమిక వైద్య చికిత్సలపై అవగాహన కల్పించారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్ మహేశ్వర రావు, గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి తదితరులు ప్రాథమిక వైద్య చికిత్సలపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్యులను ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గం ఎన్పిఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి(ఐ) పి ఎం పి 213/84 నకరికల్లు మండల శాఖ కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. సీనియర్ ప్రాక్టీషనల్ కేసరి నరసింహారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా బాపతు చెన్నారెడ్డి ఉపాధ్యక్షుడిగా సరికొండ అన్నజ రాజు, ప్రధాన కార్యదర్శిగా షేక్ సైదా, సహాయ కార్యదర్శిగా ఆచారి, ట్రెజరర్ గా నారాయణ అలాగే గౌరవ అధ్యక్షులుగా కేసరి నరసింహారెడ్డి, చింతపల్లి ఫకీర్ అహ్మద్, డాక్టర్ షేక్ హుస్సేన్, గౌరవ సలహాదారులుగా వజ్రాల వెంకటరెడ్డి, వేల్పూరీ వెంకట చంద్రశేఖరాచారి, బద్రి రమణా రెడ్డి , మారుతి, షేక్. హుస్సేన్ లను అలాగే గ్రామ ప్రతినిధులుగా మరో 12 మందిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.



## జీఓ ప్రతుల దహనం... అంగన్వాడీల నిరసన

నకరికల్లు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::బడ్జెట్ లో అంగన్వాడీల వేతనాలు పెంపు, స్కీం నిర్వహణకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి విమర్శించారు. గురువారం ధర్నా చౌక్ వద్ద బడ్జెట్ జీఓ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య పిలుపులో బడ్జెట్ ప్రతులు దహనం చేశామన్నారు. ఐసిడీస్,ఇతర స్కీం వర్కర్లకు ప్రాథమిక సేవల పథకాలలో మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యతపై బడ్జెట్ కేటాయింపులలో ఎటువంటి పెరుగుదల లేదన్నారు.కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు కనీస వేతనాలు అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం స్కీమ్ కార్మికులకు సామాజిక భద్రత, పెన్షన్,అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదని, గ్రాట్యుటీ మంజూరు చేస్తామని చెబుతూనే బడ్జెట్ కేటాయించలేదన్నారు.అంగన్వాడీ పథకం గత ఏడాదికి 50 ఏళ్ళు పూర్తి చేసుకుందని కానీ నేటికీ అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు లేవన్నారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు ఈ నెల 12 న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డీసీవ్ కుమారి అంగన్వాడీలు నిర్మల, మాధవి, విజయలక్ష్మి ౖ, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు. జీఓ ప్రతులు దహనం... నకరికల్లు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::బడ్జెట్ లో అంగన్వాడీల వేతనాలు పెంపు, స్కీం నిర్వహణకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి విమర్శించారు. గురువారం ధర్నా చౌక్ వద్ద బడ్జెట్ జీఓ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య పిలుపులో బడ్జెట్ ప్రతులు దహనం చేశామన్నారు. అంగన్వాడీ పథకం గత ఏడాదికి 50 ఏళ్ళు పూర్తి చేసుకుందని కానీ నేటికీ అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు లేవన్నారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు ఈ నెల 12 న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డీసీవ్ కుమారి అంగన్వాడీలు నిర్మల, మాధవి, విజయలక్ష్మి ౖ, సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ వినతి

రొంపిచర్ల,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :: పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన వ్యక్తపరిచి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది రోజుల క్రితం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం రమేష్ ను అత్యంత దారుణంగా కొంతమంది అగ్రకులస్తులు ట్రాక్టర్ తో తొక్కించి చంపించడం జరిగిందన్నా రు. వా రిలో కొంతమందిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపించడం జరిగిందన్నా రు. కుటమీ ప్రభుత్వం టిఎం రమేష్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు ఒక ఉద్యోగం అలాగే 5 ఎకరాల సాగు భూమి ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు, పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్,. పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. కందుల జర్జీ, ప్రధాన కార్యదర్శి గుజ్జలపూడి అశోక్, కార్యదర్శి పలుకూరి రామారావు, చింతపల్లి గంగాధర,. పచ్చిగోళ్ళ సుధాకర్,మాదిగ మహిళ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరేచర్ల బుజ్జమ్మ,. పల్నాడు జిల్లా మహిళా అధికార ప్రతినిధి బొంత రాణి, మహిళా అధ్యక్షురాలు రేపూరి కుమారి . దేవదానం తదితరులు పాల్గొన్నారు.



## తక్కువ ధరకు బంగారు నాణాలు అంటూ ఆశచూపి రూ.20.25 లక్షలకు టోకరా

నరసరావుపేట క్రైమ్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::నరసరావుపేటలో బంగారు నాణాల బురిడీ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. పోలీసులకు అందిన ఫిర్యాదులో వివరాలు ఇ లా ఉన్నాయి.విజయవాడలో బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న నరసరావుపేటకి చెందిన తిరుపతి రెడ్డి పెనమలూరులో తనకు తెలిసిన వ్యక్తి వద్ద బిల్లులు లేని బంగారు నాణేలు ఉన్నాయని సమాచారం వచ్చింది. ఈ సమాచారాన్ని ఇటీవల తిరుపతి రెడ్డికి బంధువు నరసింహ రెడ్డి తెలిపారు.తక్కువ ధరకు బంగారం ఇస్తారని శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని నరసింహ రెడ్డి బాధితునికి పరిచయం చేశారు.వీడియో కాల్ చేసి సదరు వ్యక్తిని తిరుపతి రెడ్డి సంప్రదించారు.వీడియో కాల్ చేయగా తన వద్ద ఉన్న కొన్ని బంగారు నాణాలను శ్రీనివాసరెడ్డి చూపించాడు. దీంతో వీడియో కాల్ లో బంగారు నాణాలు చూసి కొనుగోలుకి బాధితుడు అంగీకరించాడు.20 గ్రాములున్న 17 నాణాలు 37.40 లక్షల విలువ ఉంటాయని బాధితునికి అవతల వ్యక్తులు చూపించారు.తన వద్ద 20.50 లక్షల నగదు మాత్రమే ఉందని తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి తెలిపారు.నగదు తీసుకుని పెనమలూరు శివారు గంగూరు డిమార్ట్ వద్దకు రమ్మని కేటుగాళ్ళు చెప్పారు.ఈనెల 2న 20.50 లక్షల నగదు తీసుకుని పెనమలూరు డిమార్ట్ వద్దకు బాధితులు వెళ్లారు.గుర్తు తెలియని వ్యక్తి వచ్చి రోడ్డు అవతల వైపు కారులో నాణాలు ఉన్నాయని చెప్పాడు.నగదు ఉన్న బ్యాగ్ తనకు ఇచ్చి కారు వద్దకు వెళ్లాలని మోసగాళ్లు సూచించారు.నాణాలు తీసుకునేందుకు కారు ఎక్కబోయిన తిరుపతి రెడ్డి,మరో బంధువు మల్లారెడ్డినిముందుగా వేసుకున్న పధకం ప్రకారం ఒక్కసారిగా పక్కకు నెట్టి మోసగాళ్లు కారుతో ఇద్దరు దుండగులు పారిపోయారు.కారు స్టార్ట్ చేసారని తెలుసుకోని డోర్ ని గట్టిగా పట్టుకున్న తిరుపతి రెడ్డి ఘటనలో గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మోసపోయినట్లు గుర్తించి పెనమలూరు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పెనమలూరు పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సాతులూరులో పోలేరమ్మ తల్లి సిరిమానోత్సవ జాతర

నరసరావుపేట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ::నియోజకవర్గంలోని నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో గ్రామదేవత పోలేరమ్మ తల్లి సిరిమానోత్సవ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.స్వగ్రామం కావడంతో గ్రామదేవత జాతరలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పోలేరమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరుకున్నారు.జాతర సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సుమారు 500 మంది మహిళలు నగరోత్సవంలో పాల్గొని ఒకరిపై ఒకరు వసంతం చల్లుకుంటూ సంప్రదాయాలను చాటిచెప్పారు. డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఊరేగింపులు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామస్థుల ఉత్సాహం మధ్య పోలేరమ్మ తల్లి సిరిమానోత్సవ జాతర ఘనంగా సాగింది.



## కోటప్పకొండ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు - ఎమ్మెల్యే

నరసరావుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :: కోటప్పకొండలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న త్రికోటేశ్వర స్వామి వార్షికోత్సవ తిరుణాళ్ళ మహోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం సాయంత్రం ప్రత్యక్షంగా పరిశీలించారు.తిరుణాళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. తిరుణాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. కోటప్పకొండ లో ఎర్ర చెరువు ఘాట్ రోడ్డు శివ కుటుంబం వద్ద నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పరిశీలించారు.



## ఆరోగ్యకరమైన సమాజం అందరి బాధ్యత

పెదకూరపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: 75 తాళ్లూరు గ్రామంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్పెషలాఫీసర్ భాషా పాల్గొని ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు చేసుకోవడం అందరు బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే తమ కుటుంబం బాగుందని ఎంపీడీవో సాయి లీల అన్నారు. హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం సభకు తరలి వెళ్లిన రైతులు

పెదకూరపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు కార్యక్రమానికి పెదకూరపాడు 14వ డిసి సంఘం వడ్లమూడి అప్పారావు ఆధ్వర్యంలో రైతులు రాజధానికి బయలుదేరారు. సెక్షన్ ఏఈ చైర్మన్ అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. సీఎం చంద్రబాబు సమక్షంలో నీటి సంరక్షణ అంశంపై జరిగే సమావేశానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆర్త రమేష్ షేక్ ముంతాజ్ గోపాలరావు పాల్గొన్నారు.



## కులతత్వ నిర్మూలనకు గురు రవిదాస్ కృషి అమోఘం

క్రోసూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కులతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు గురు రవిదాస్ అని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కంతేటి బ్రహ్మయ్య కొనియాడారు. గురువారం మండల బీజేపీ కార్యాలయంలో దమ్మాలపాటి శ్రీనివాస్ అధ్యక్షతన రావిదాస్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమాజంలో సమానత్వం కోసం రావిదాస్ చేసిన బోధనలు అందరికీ ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీను,ఎస్సి మోర్చా కార్యదర్శి పోసిపోగు చిన్న వెంకయ్య,జిల్లా అధ్యక్షుడు మధుబాబు,పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వీరబాబు,చిన్న శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సులు పెంచాలి - సిపిఐ డిమాండ్

అచ్చంపేట ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త): పల్నాడు జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట డిపోతో పాటు పిడుగురాళ్ల, సత్తెనపల్లి డిపోలలో ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల సంఖ్యను తక్షణమే పెంచాలని కూటమి ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేసింది.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడంతో, ఆర్టీసీలో ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో 67 శాతం నుంచి 98 శాతానికి పెరిగిందని సిపిఐ పేర్కొంది. దీని వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది.డిపోలలోనే బస్సులు సామర్థ్యానికి మించి ప్రయాణికులతో నిండిపోవడంతో మధ్య స్టేజీల్లో ప్రయాణికులను ఎక్కించుకోవడం లేదని, అలాగే ఆగాల్సిన ప్రదేశాల్లో ఆగకుండా ముందుకు వెళ్లిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ పరిస్థితుల కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు సకాలంలో పాఠశాలలు, కళాశాలలు మరియు కార్యాలయాలకు చేరుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ సూచించింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్.కె. మస్తాన్ బుజ్జి, సీనియర్ నాయకులు సంపంగుల ఏడుకొండలు, ఎస్.కె. మీరస బుడే ఆంజనేయులు, సందెపగు అశోక్, ఎస్.కె. హసన్, కొమెర పద్మ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## ఆత్మకూరు దళిత కుటుంబాలకు చంద్రబాబు భరోసా
## - 115 కుటుంబాలకు రూ.కోటి 15 లక్షలు పంపిణీ

వెల్దుర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తల్లడిల్లిపోయిన దళిత హృదయాలకు ఏపీ సీఎం చంద్రబాబు భరోసా కల్పించారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలో విపరీతమైన కుల వివక్షను ఎదుర్కొని, గ్రామ బహిష్కరణకు గురై, ఐదేళ్లపాటు నానా వెతలు పడ్డ 115 మంది దళిత బాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్షల చొప్పున గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మొత్తం రూ. కోటి 15 లక్షలు నగదు చెక్కులను కూటమి ప్రభుత్వం ద్వారా అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి, ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం (దాసు), దళిత నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సమయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీఎస్ ఆంజనేయులు ఫోన్ ద్వారా బాధిత దళితులకు భరోసా కల్పించేలా తన సందేశాన్ని అందించారు. అనంతరం కార్యక్రమాన్నిఉద్దేశించి జూలకంటి మాట్లాడుతూ వైసీపీ హయాంలో దళిత బిడ్డలెందరో జగన్‌రెడ్డి ఊచకోతకు బలైపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆత్మకూరు దళితులకు బాసటగా నిలుస్తోందని చెప్పారు. ఐదేళ్లపాటు వైసీపీ దౌర్జన్య పాలనలో ఆత్మకూరు దళితులు గ్రామాన్ని వదిలి ప్రత్యక్ష నరకం చవిచూశారన్నారు. ఆనాటి ప్రభుత్వంలో దళితులు పడ్డ ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు, తాము అధికారంలోకి రాగానే నష్టపోయిన ప్రతిఒక్కరిని పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధి నిమిత్తం ఆర్థికసాయం అందించారని వివరించారు. గత ప్రభుత్వంలో దాదాపు 3 వేల మంది దళితులు చంపబడ్డారని, 3 లక్షలకుపైగా సామాజికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాపోయారు. అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను గంజాయివనంలా మార్చి, డ్రగ్స్‌కు కేరాఫ్‌గా చేశారని విమర్శించారు. దళితులకు బలం, భరోసా కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆత్మకూరు దళితుల ఉపాధికై సీఎం చంద్రబాబు అందించిన సాయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





**దళితులకు అండగా ఉంటాం: చీఫ్ విప్ జీవీ**

దళితులకు అండగా ఉంటామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు. దళితులకు నగదు చెక్కులు అందజేసే కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఫోన్ చేసి, ఫోన్ ద్వారా దళితులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మీ కోసం బ్రహ్మానందరెడ్డి ఎంతో పాటుపడ్డారని, కూటమి ప్రభుత్వం కూడా అనేక విధాలుగా మిమ్మల్ని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధికి ఆర్థికసాయం చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

**దళితుల హక్కులను కాపాడుతుంది: ఎస్సీ కమిషన్ మెంబర్ భిక్షం**

దళితుల హక్కులను కూటమి ప్రభుత్వం కాపాడుతోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల బిక్షం (దాసు) చెప్పారు. వివక్షలు, అణచివేతలపై కమిషన్ పూర్తిస్థాయిలో బాధితుల పక్షాన నిలుస్తోందని వివరించారు. 2019 నుంచి ఆత్మకూరు దళితులు పడ్డ వెతలను గుర్తించి, ఆర్థికసాయం చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ మధు, దుర్గి మార్కెట్ యార్డు ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, దుర్గి మండల పార్టీ అధ్యక్షులు జానకి రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు మాగులూరి నారయ్య, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజాదర్బార్: ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రతి సమస్యకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నియోజకవర్గ ప్రజల నుంచి వేర్వేరు సమస్యలపై అర్జీలను సమర్పించారు. వివిధ మండలాల నుంచి 33 మంది అర్జీలు అందించగా అందులో వైసీపీ హయాంలో కబ్జాకు గురైన భూములు, పలు రెవెన్యూ సమస్యలు, సివిల్ కేసులు పరిష్కరించాలని బాధితులు విన్నవించుకున్నారు. బాధితుల విన్నపాలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింతలతండాలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని

విజయపురిసౌత్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ మరియదాసు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, పిల్లలు, పెద్దల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, గ్రామపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 777 వ రోజు భరతమాత అన్నప్రసాద వితరణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో, కోమెరపూడి గ్రామానికి చెందిన జంగా శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని శ్రీలక్ష్మి గార్ల పెద్ద కుమారుడు జంగా వంశీ వెంకటరెడ్డి ధర్మపత్ని పూజిత గార్ల వివాహ వార్షికోత్సవ శుభ సందర్భంగా వీరి యొక్క, 6,000 రూపాయల ఆర్థిక సహాయంతో విందు భోజనం తరహా గా 121మందికి అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఈనాటి దాతలు గతంలోనూ అనేక సందర్భాల్లో ఈ పథకంలో నిరుపేదల ఆకలి తీర్చారు. అలాగే ఈ రోజు అనగా గురువారం మధ్యాహ్నం 12.30నిముషాలకు ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి కార్యక్రమం దాతలకు వీరి కుటుంబ సభ్యులకు, ఈనాటి కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు కు, సరసమైన ధరకు రుచి మరియు శుచి కరమైన భోజనం అందించిన ఓగిబోయిన కొండలు కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



## పరివర్తన..లో ఘనంగా కొరబండి వెరొనికమ్మ వర్ధంతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో నాగరికత పేరుతో మానవత్వం మంటకలుస్తున్న వేళా కొరబండి వెరొనికమ్మ ఏకైక కుమారుడైన కొరబండి ఆంథోనీ ఇరవై ఐదు సంవత్సరాలుగా తల్లి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది దాసరి జ్ఞానరాజు పాల్ లు మాట్లాడారు. గురువారం స్థానిక పరివర్తన మానసిక ఆశ్రమపాఠశాల్లో జరిగిన కొరబండి వెరొనికమ్మ 25 వ వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. వెరొనికమ్మ కుమారుడు కొరబండి ఆంథోని, జిల్లెళ్ళ పాల్ రాజ్, రొంపిచర్ల పురుషోత్తం లు మాట్లాడారు. తొలుత కొరబండి వెరొనికమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో షేక్. హైదర్, జెట్టి శేఖర్, ఇంటూరి మోహన్, కొరబండి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామం లో పౌష్టి కాహారం తోనే సంపూర్ణ ఆరో గ్యం సాధ్యమ వుతుం దని ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. "స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని" సభలో మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే పౌష్టికాహారం పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా, ఆరోగ్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## వినుకొండ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: జీ.వీ., మక్కెన
### ప్రభుత్వం నుంచి రూ.8.60 కోట్లు విడుదల

శావల్యాపురం,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని శానంపూడి గ్రామం నుంచి మతుకుమల్లి వరకు వెళ్లే మార్గంలో వాగుపై 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాజ్వే పనులకు డీసీసీబీ ఛైర్మన్ మక్కెనతో కలసి జీ.వీ ఘనంగా శంకుస్థాపన చేశారు. జీవీ మాట్లాడుతూ వర్షాకాలంలో వాగు పొంగి ప్రవహించడం



వల్ల శానంపూడి,మతుకుమల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఈ కాజ్వే నిర్మాణంతో ఆ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని చెప్పారు. రూ. 40 లక్షల నిధులతో చేపట్టే ఈ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి బీటీరోడ్లు,డ్రైనేజీ,రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే వయ్యకల్లు గ్రామంలో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో లోలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో రూ.8.60 కోట్లనిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీని పెంచుతున్నామని చెప్పారు. సీసీరోడ్లు,డ్రైన్లు,లోలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వయ్యకల్లు గ్రామంలో రూ.18 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్లు నిర్మాణానికి,వినుకొండ మండలం విఠంరాజుపల్లి పిచికలపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.3.40కోట్లు,గంటావారిపాలెం వెలమావారిపాలెం రోడ్డుకు రూ. 84 లక్షలు,ఈపూరు ఊడిజర్ల రోడ్డుకు రూ.1.కోట్లుతో సహ మొత్తంగా 5 రోడ్లకి రూ.8.60 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం

వినుకొండ,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పెరుమాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణగ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం గురువారం నిర్వహించారు. సర్పంచ్ లగడపాటి రవి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు చేరువ చేయాల్సిన అవశ్యకత గుర్తించి కలెక్టర్ ఇటువంటి కార్యక్రమం ప్రారంభించడం హర్షణీయన్నారు. ప్రతినెలా మొదటి గురువారం తప్పని సరిగా స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడివో పుట్టారెడ్డి,మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకరరావు,కార్యదర్శి ముల్లా అల్లీషా,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆశా కార్యకర్త,అంగన్వాడీ కార్యకర్త, గ్రామపెద్దలు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

నూజెండ్ల,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: గ్రామస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ కె.రామబాలాజీ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం నిర్వహించారు. మండలకేంద్రమైన నూజెండ్లలో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు,వ్యాధులనియంత్రణ,పారిశుధ్యంకు సంబంధించిన అవగాహన కల్పించడమే లక్ష్యంగా నెలలో ప్రతి మొదటి గురువారం స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్య,వైద్య,అంగన్‌వాడి,పారిశుధ్య శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రస్తుతం ఆ శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్డారామయ్య,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు



## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ఆరోగ్యదర్శిని లక్ష్యం: జీ.వీ,మక్కెన

శావల్యాపురం,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని శానంపూడి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమానికి జీ.వీ,డీసీసీబీ మక్కెన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్‌ను జీవీ స్వయంగా సందర్శించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవలు,మందులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని,ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అందుకోసం ఇంటి పెరటిలో కిచెన్ గార్డెన్ పెంచుకుని కూరగాయలు,ఆకుకూరలు పెంచుకోవాలని చెప్పారు.డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నీటి సంఘాల సమావేశానికి భారీగా తరలిన కారంపూడి రైతులు

కారంపూడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అమరావతిలో గురువారం జరిగిన నీటి సంఘాల సమావేశానికి కారంపూడి నుంచి డీసీ ఛైర్మన్-4 పంగులూరి అంజయ్య ఆధ్వర్యంలో రైతులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి నీటి సంఘాల సభ్యులు, రైతులు వెళ్లారు. ఈ సందర్భంగా తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, పంగులూరి అంజయ్య జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఈ సమావేశానికి రైతులు వెళ్లేందుకు ప్రభుత్వం ఉచితంగా బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని సీఎం ఏర్పాటు చేశారని తెలిపారు.



## జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం: ఎంపీడీఓ

కారంపూడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: జీవనశైలిలో మార్పుతోనే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండి జీవనశైలిలో మార్పులు చెందుతూ ఎదగాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైకాపా ఎస్సీసెల్ నాయకుడు అబ్రహం మృతి
### నివాళులర్పించిన మండల మాజీ కన్వీనర్ నక్కానాగిరెడ్డి
### మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

నూజెండ్ల,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: మండలంలోని కంభంపాడు గ్రామానికి చెందిన వైకాపా ఎస్సీ సెల్ నాయకులు పాలెపోగు అబ్రహం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నూజండ్ల మండల వైకాపా మాజీ కన్వీనర్ నక్కానాగిరెడ్డి అబ్రహం పార్థివదేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైకాపా నాయకులు,కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకునేందుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా జడ్పీ కో ఆప్షన్ మెంబర్ స్వేనోమ్,ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ నరాలశెట్టి శ్రీనివాస్,బొల్లాపల్లి మండలం మాజీ జేసిఎస్ కన్వీనర్ అవినాష్ రెడ్డి,తెల్లమేకల రాజుయాదవ్,పసుపులేటి కొండలు,మారాసు కొండలు,తిరుమలశెట్టి శ్రీను,నీలం సతీష్, యు.కాశయ్య,కార్యకర్తలు,నాగిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంఘాల సమావేశానికి వినుకొండ నుంచి పయనం

వినుకొండ,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గానికి చెందిన సాగు నీటి సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కోసం అమరావతిలో నిర్వహించనున్న ఒకరోజు సమావేశానికి రాష్ట్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలో మూడు బస్సులు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీటి సంరక్షణ - భద్రత - భవిష్యత్తు అనే అంశంపై సాగు నీటి సంఘాల పాత్రపై దిశానిర్దేశం చేసే సమావేశం అమరావతిలో జరగనుంది. ఈ సమావేశానికి హాజరయ్యే సాగు నీటి సంఘాల ప్రతినిధుల కోసం ఎన్ఎస్పి గ్రౌండ్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ సాగునీటి నిర్వహణలో సాగు నీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని నీటి వనరుల సంరక్షణతోనే రైతుల భవిష్యత్తు సురక్షితమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,సాగు నీటి సంఘాల సభ్యులు,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రజాదర్బార్‌లో సమస్యలను స్వీకరించిన పూడా ఛైర్మన్ మధుబాబు

మాచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కష్టాల్లో ఉన్నవారికి టీడీపీ పార్టీ అండగా ఉంటుందని సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, పూడా ఛైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు భరోసా ఇచ్చారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రితోపాటు చిరుమామిళ్ల మధుబాబు గారిని కలిసి తమ సమస్యలు విన్నవించారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మధుబాబు హామీ ఇచ్చారు.



## బీసీవై పార్టీ పల్నాడు జిల్లా కన్వీనరుగా సైదులు



మాచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బీసీవై పార్టీ పల్నాడు జిల్లా కన్వీనరుగా గుండాల సైదులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి బహుజన రాజ్య సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తానన్నారు. నూటికి 90 శ్శాతం ఉన్న ఎస్సీ, ఎ స్టీ బీసీ, మైనార్టీల, అగ్రకుల సామాన్య ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా రాష్ట్రంలో, పల్నాడు ప్రాంతంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాగద్వేషాలకు, మతాలకు, కులాలకు లోబడకుండా పనిచేస్తానని ప్రమాణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## జమ్మలమడకలో స్వర్ణగ్రామ ఆరోగ్య దర్శిని

మాచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మాచర్ల మండలం అమ్మాని జమ్మలమడక గ్రామంలో స్వర్ణగ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాన్ని తహశీల్దారు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది వివరాలు ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్, తహశీల్దారు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా జమ్మలమడక గ్రామానికి సంబంధించిన బాదే రామయ్య ఫిర్యాదును తహశీల్దారు కిరణ్‌కుమార్ పరిశీలించారు. బాధితుని పొలం వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఏసీ టెక్నీషియన్లను ఆదుకోవాలంటూ ఎమ్మెల్యేకు వినతి

మాచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఏసీ టెక్నీషియన్లుగా జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి షాపుల నిర్మానానికి స్థలాన్ని కేటాయించాలని ఏసీ రిఫ్రిజిరేషన్ టెక్నీషియన్ల యూనియన్ ఉమ్మడి గుంటూరు జిల్లాల సలహాదారు దాసరి రమేష్ కోరారు. వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఏసీ టెక్నీషియన్లు కరోనా సమయం నుంచి కాలసం కలసిరాక పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనిచేసుకోవడానికి షాపులు, ఉండటానికి ఇళ్ల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ స్థలాన్ని కేటాయించేలా అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ బాజీ, నరసింహారావు, సైదులు, షాకీర్, మీరావలి, పండు, జాకీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది: ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ పెద్దకొడుకులా అండగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంరెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం రెంటచింతల మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. టీడీపీ నాయకులు రావెల చెంచయ్య చౌదరి విద్యుత్తు షాక్‌తో మృతి చెందగా, ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇటీవల గ్రామంలోని ఎస్సీ కాలనీలో టీడీపీ కార్యకర్త బాసిపోగు మాణిక్యం పెద్దకుమారుడు రాంబాబు అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు యరపతినేని మట్టయ్య, శీలంనేని శివ, గోగుల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో స్వర్ణ గ్రామ దర్శిని



పిడుగురాళ్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు స్వర్ణ గ్రామ దర్శిని కార్యక్రమం నిర్వహించారు. అధికారులు గ్రామ దర్శిని కార్యక్రమంలో పాల్గొని ప్రజలు పలు సూచనలు చేశారు. ప్రతి నెలా మొదటి గురువారం అన్ని గ్రామ పంచాయతీలు గ్రామ దర్శిని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆరోగ్యపరంగా హైరిస్క్ ఉననన వారిని గుర్తించి వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించి రానున్న రోజుల్లో ఆరోగ్యవంతులుగా చేయనున్నట్లు చెప్పారు. మండల ప్రత్యేకాధికారి ఆంజనేయులు బ్రాహ్మణ పల్లిలో జరిగిన గ్రామ దర్శిని కార్యక్రమంకు హాజరయ్యారు. అలాగే కోనంకి గ్రామంలో ఎంపీడీవో మొక్కపాటి నాగచంద్రకుమారి హాజరయ్యారు.

## డ్రగ్స్ నియంత్రణ అందరి బాధ్యత

గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: సమాజంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులు గురువారం నగరంలో నిర్వహించి డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రగ్స్



వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఈగల్ టీమ్ ద్వారా డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి కాలేజీలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై తెలియజేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ కలియున్నా, వినియోగించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కళాశాలల్లో డ్రగ్స్ కదలికలు ఉంటే సహించబోమని హెచ్చరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో డ్రగ్స్ మహమ్మారి ఎక్కువగా ఉండేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికాయుతంగా డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

## బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి5,ప్రభాతవాముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామ సమీపంలోని హైకోర్టు రహదారిపై ఉన్న పరేడ్ మైదానంలో నిర్వహించనున్న"మన నీరు – మన భవిష్యత్తు: నీటి వినియోగదారుల సంఘాల పాత్ర" అనే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో, ఆయన పర్యటనకు సంబంధించిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను




గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం, భద్రతా బందోబస్తు విధులకు నియమితులైన పోలీస్ అధికారులు, సిబ్బందికి విస్తృత స్థాయిలో బ్రీఫింగ్ నిర్వహించారు. వీవీఐపీ, వీఐపీ రాకపోకల సమయంలో తీసుకోవలసిన అప్రమత్తత చర్యలు, సభా ప్రాంగణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర భద్రతా, బందోబస్తు మ్యాప్‌ను ప్రదర్శిస్తూ, ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, సభా వేదిక వద్ద బహుస్థాయి భద్రతా చర్యలు, వీవీఐపీ,వీఐపీ మార్గాలు, సభా ప్రాంగణంలోకి ప్రవేశించే వ్యక్తుల నియంత్రణ విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అలాగే ప్రజలు, మీడియా ప్రతినిధులు ఆహ్వానితులతో మర్యాదపూర్వకంగా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని స్థాయిల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టంగా ఉంచి పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా ముగిసేలా అందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), ఏ.టి.వి. రవికుమార్ (లి వీ), తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, ఎస్బీసీఐ రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెదిరింపులకు మోడీ ప్రభుత్వం లొంగిపోయిందన్న విమర్శలకు సమాధానం చెప్పాలి

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : వాణిజ్య ఒప్పందంపై ఎలాంటి స్పష్టతా ఇవ్వకుండా ట్రంప్ కి కృతజ్ఞతలు చెప్పటానికి మోడీ ప్రభుత్వం పరిమితి కావడం విచారకరమని,బెదిరింపుల వ్యూహానికి మోడీ లొంగి పోయారన్న విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అమెరికా--భారత్ ల మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన అధికారిక సోషల్ మీడియాలో ప్రకటించడం ఆ తర్వాత మన ప్రధాని మోడీ అవునన్నట్లుగా ట్రంప్‌కి ధన్యవాదాలు చెప్పుకోవడం ఒక చిత్రమైన పరిణామమన్నారు. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించడం దగ్గర నుండి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయడం దాకా ట్రంప్ సాగించిన బెదిరింపుల వ్యూహానికి మోడీ ప్రభుత్వం లొంగిపోయిందని వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాల్సి ఉందేనన్నారు. విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ వాణిజ్య ఒప్పంద విధి విధానాలపై ఇంకా స్పష్టం లేనప్పటికీ సుంకాల భారం దిగి రావడం మాత్రం సంతోషదాయకమన్నారు. చర్చలో విశ్రాంత అధికారి మల్లేశ్వరరావు,మురళీకృష్ణ,పి.ఎస్.మూర్తి,సదాశివమ్ తదితరులు ప్రసంగించారు.

## కార్పొరేట్ రంగానికి ఉత్సాహం...సామాన్యులకు నిరుత్సాహం కలిగించిన కేంద్ర బడ్జెట్

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : జనాకర్షణల జోలికి పోకుండా ఆచితూచి వేసిన అంచనాలతో రూపొందించబడిన 2026--27కేంద్ర బడ్జెట్‌తో కార్పొరేట్ కుబేరులు సంతోషంతో ఉన్నారని,మిగతా అన్ని రంగాల వారు నిరాశకు గురయ్యారని అవగాహన సంస్థ నిర్వహించిన కేంద్ర బడ్జెట్ విశ్లేషణ సభలో పాల్గొన్న విశ్లేషకులు,ఆర్థికవేత్తలు,ఆడిటర్లు అభిప్రాయపడ్డారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన బడ్జెట్ విశ్లేషన సభ జరిగింది. ప్రముఖ విశ్లేషకులు,మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2026-27కేంద్ర బడ్జెట్ ఆసాంతం ప్రజా వ్యతిరేకత కార్పొరేట్,కుబేరుల అనుకూలత,ఫెడరల్ సూత్రాల విఘాతాలను సంతరించుకుందన్నారు. సీనియర్ ఆర్థికవేత్త డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కొత్త బడ్జెట్ ఎలాంటి మెరుపులు,ఆశ్చర్యపరిచే ప్రకటనలు లేకుండా సాగిపోయిందన్నారు. హిందూ కళాశాల అర్థశాస్త్ర శాఖాధిపతి డాక్టర్ పి.వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తాత్కాలికంగా ప్రజలను ఆకట్టుకునే హామీలకు బదులు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం ,క్రమశిక్షణ, అభివృద్ధిపై దృష్టి సారించిందని చెప్పుకోవచ్చున్నారు. ఆడిటర్ కె.శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పన్నుల చెల్లింపులో సరళత్వం,అనవసర కేసులు తగ్గించడం వంటి చర్యలు పెట్టుబడిదారులకే నమ్మకం కలిగిస్తాయన్నారు. ఈ విశ్లేషణ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి,మాజీ ఎమ్మెల్సీ లింగంశెట్టి ఈశ్వరరావు,జన విజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వేణుగోపాలరావు తదితరులు ప్రసంగించారు.

## 12న సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని చేపట్టిన ప్రచార జాత

పెదనందిపాడు ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని గుంటూరు జిల్లాలో ఈనెల 5, 6,7 తేదీలలో జరప తలపెట్టిన ఆటో ప్రచార జాతా గురువారం సాయంత్రం పెదనందిపాడు మండలానికి చేరుకుంది. ఈ ప్రచార జాతా కు పెదనందిపాడు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీ ్మనారాయణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎమ్.హనుమంతరావు, సిఐటియు పెదనందిపాడు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు లు మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మిక హక్కులను దెబ్బతీస్తుందన్నారు. వీటి వలన కార్మికులకు ఉన్న కనీస వేతనం, పని గంటలు, సామాజిక భద్రత, సమ్మె హక్కు వంటి అంశాలను లేకుండా చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. రమణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి. జగన్నాథం, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి షేక్ షమీ, ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్దూరి సరిత, సరళా దేవి, మధ్యాహ్న భోజన సంఘం నాయకురాలు లలిత కుమారి, వెంకటేశ్వరమ్మ, అనూష, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

పెదనందిపాడు ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2006 నుండి అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గురువారం పెదనందిపాడు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్న కేంద్రం 90 , రాష్ట్రాలు 10 వాటాలను మార్చి , కేంద్రం 60 , రాష్ట్రాలు 40 నిధులు కేటాయించేలా పథకాన్ని మార్చిందన్నారు. దీనివల్ల రాష్ట్రాలపై అదనపు భారం పడి, ఉపాధి పనులు తగ్గుతాయి అన్నారు. ఒకపక్క ధరల పెరుగుదల, మరొక పక్క ఉపాధి లేకపోవడం వలన గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి నిధుల కేటాయింపులు తగ్గించటం దారుణమన్నారు. నిధులు తగ్గించి, గతంలో కన్నా పని దినాలు పెంచుతామని హామీ ఇవ్వటం పేదలను మోసం చేయడమేనని అన్నారు. కావున విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లగా మార్చారన్నారు. పని గంటలు పెంచి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, వారికున్న హక్కులను తీసివేశారన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిన ఈ నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## చర్మకార సేవా సంఘం నూతన కార్యవర్గం



కొల్లిపర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:చర్మకార సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దేపల్లి క్రిష్టాఫర్ ఆదేశాల మేరకు కొల్లిపర మండల చర్మకార సేవా సంఘం కమిటీ సభ్యులను గురువారం మండల కేంద్రమైన కొల్లిపరలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్మకార సంఘం అధ్యక్షునిగా పందిపాటి అశోక్‌కుమార్, ఉపాధ్యక్షునిగా పందిపాటి సత్యానందం, కార్యదర్శిగా సిద్దెల కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పందిపాటి ఏసురత్నం, జాయింట్ సెక్రటరీగా అత్తోట ఆదాం ఎన్నికయ్యారు.

## భూముల రీసర్వేకు రైతాంగం సహకరించాలి

కొల్లిపర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:గ్రామాలలో భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని కొల్లిపర



మండల తహశీల్దార్ సిద్ధార్థ అన్నారు. గురువారం మండలంలోని చివలూరు, తూములూరు గ్రామాలలో జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. భూములను రీ సర్వే చేయడం వలన రైతులకు కలిగే ప్రయోజనాలను తెలిపారు .భూములను రీసర్వే చేసే సమయంలో రైతులు విధిగా ఉండాలని తహశీల్దార్ సిద్ధార్థ సూచించారు. క్షేత్రస్థాయిలో రైతుల సమక్షంలోనే భూముల రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. భూ వివాదాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సిద్ధార్థ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హరికృష్ణ, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని జివిఎస్ ఆర్ అండ్ ఎస్ ఎఆర్ జూనియర్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో వేలాది మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చినందుకు ఆయన సేవను




గుర్తించి తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్శిటీ వారు గౌరవ డాక్టరేట్ పులివర్తి సోమయ్యకు ఇచ్చినందుకు ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా సోమయ్య దంపతులను శాలువతో సన్మానించారు. సభలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, వేమూరు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సుంకర రామ్మోహన్‌బాబు, ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, కుర్ర సత్యనారాయణ, కొల్లూరు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా

కొల్లూరు, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మరియు స్కిల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయంతో మండల కేంద్రమైన కొల్లూరులోని జివిఎస్ఆర్ అండ్ ఎస్ఐఆర్ జూనియర్ కళాశాలలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళా కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన 15ప్రముఖ జాతీయ మరియు బహుళజాతి సంస్థలు పాల్గొని యువతకు ప్రత్యక్ష నియామక అవకాశాలు కల్పించాయి. ఐటీ, ఫార్మా, తయారీ, హెల్త్‌కేర్, రిటైల్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పలు ఉద్యోగాల కోసం 400మంది ఇంటర్వ్యూలు




నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ 10వ తరగతి నుండి డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఫార్మశీ, నర్సింగ్ తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులు పాల్గొన్నారు. పురుషులు మరియు మహిళలకు సమాన అవకాశాలు కల్పించబడ్డాయి. ఈ జాబ్‌మేళా ద్వారా వేమూరు నియోజకవర్గంలోని గ్రామీణ మరియు పట్టణ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి ప్రభుత్వ లక్ష్యం, మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ సుంకర రామ్మోహన్‌బాబు, తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహారావు, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సుంకర రామ్మోహన్‌బాబు ఎమ్మెల్యే ఆనందబాబును ఘనంగా సన్మానించారు.

## కార్మికుల శ్రమదోపిడీని అరికట్టాలి: ప్రజాసంఘాల నేతలు

తెనాలి టౌన్ ఫిబ్రవరి5(ప్రభాతవార్త): కార్మికుల శ్రమదోపిడీని అరికట్టాలని, కాంట్రాక్ట్ కార్మికుల దుర్భర పరిస్థితులను మెరుగు పరిచేందుకు ఒక లక్ష్యంగా పనిచేయాలని, సిఐటీయు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. గురువారం చెంచుపేట లోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో, జిల్లా కార్యదర్శి కె. బాబూ ప్రసాద్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, ది కాంట్రాక్టు లేబర్ యాక్ట్1970 ప్రకారం, శాశ్వత స్వభావం గల పనులలో కాంట్రాక్ట్ కార్మికుల చేత



పనిచేయించరాదని, అందుకు నిషేధం విధించాలని, కాంట్రాక్ట్ కార్మికుల సర్వీసెస్ కండిషన్స్ మెరుగు పరిచేందుకు వారికి సేఫ్టీ భద్రత కల్పించాలని అందుకు ఒక చట్టం అవసరం అని పార్లమెంటు భావించిందని ఆయన తెలిపారు. అదే విధంగా పంచవర్ష ప్రణాళికలు అమలు జరుగుతున్న సమయంలో, లక్షలాది కాంట్రాక్ట్ కార్మికుల అవసరం యేర్పడ్డదని, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు భారీ పరిశ్రమలు, నౌకాయానంలు, విమానాశ్రయంలు, రైల్వేట్రాక్ లు, స్టేషన్ లు జాతీయరహదారులు, భారీవంతెనలు, కాలువలు విద్యుత్, టెలిఫోన్ టవర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలనిర్మాణంలో, కార్మికులకు భద్రత లేకుండా పోయిందని, అంతేకాకుండా, మానవ నిర్మిత నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో రోజుకు 22 వేల మంది కార్మికులు పనిచేసేవారని, వారిలో వందలాది మంది చనిపోయారని, దేశవ్యాప్తంగా వివిధనిర్మాణ పనులలో కాళ్లు, చేతులు, వేళ్లు, కళ్లు పోగొట్టు కున్నవాళ్లు, చనిపోయిన వాళ్లు, వందల సంఖ్యలో వుండేవారని, ఈ పరిస్థితి చక్కదిద్ది కార్మికులకు పనిప్రదేశాల్లో రక్షణ కల్పించపోయినా ,సరైన వేతనాలు చెల్లించకపోయినా, కార్మిక సంఘాల ఆందోళనలు నిరంతరం కొనసాగుతూ ఉంటాయని బాబూ ప్రసాద్ పేర్కొన్నారు. అదే విధంగా, 2,వ ప్లానింగ్ కమీషనర్ సమావేశంలోమానవ హక్కులసంఘాలు, వామపక్ష పార్టీల వత్తిడి వెరశి 1967 వ సంవత్సరం లో జ్యూలై 31 న పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారని, సుదీర్ఘ చర్చల అనంతరం 1970సెప్టెంబర్ 5న చట్టం చేయబడినదని, ఇంత లోతుగా విస్తృత స్థాయిలో వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు, సలహాలు చర్చ ఇతర చట్టాలు చేసే సందర్భంలో జరగలేదని, ఈ చట్టానికి అంత ప్రాధాన్యత వుందని, దేశ స్వావలంబనలో భాగం అయినా కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ మెరుగైన జీవితం కల్పించాలని విశాల దృక్పథంతో ఈ చట్టం చేయబడినదన్నారు.

## నూతన నటులతో తెనాలిలో దర్శకుడు దిలీప్ రాజా 'ప్రయోగం

తెనాలి టౌన్ ఫిబ్రవరి5(ప్రభాతవార్త): సినీదర్శకుడు దిలీప్ రాజా నూతన నటీనటులతో సినిమాఖి ప్రయోగంఖి చేస్తున్నారు. గత రెండు రోజులుగా తెనాలి పరిసర ప్రాంతాల్లో కొలకలూరు, అంగలకుదురు, వడ్లమూడి వద్ద క్వారీ లొకేషన్లలో దర్శకుడు దిలీప్ రాజా నూతన నటీనటులతో సినిమా "ప్రయోగం" చేస్తున్నారు. విశాఖపట్నంకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రిత్విక్ రెడ్డి, పాలకొల్లుకు చెందిన సాయి ప్రకర్ష, జంగారెడ్డిగూడెం కి చెందిన, సుజితలపై యూనివర్శిటీ నేపథ్యంలో జరుగుతున్న





చరిత్రకి సంబంధించిన ప్రధాన సన్నివేశాలను ఆయన పూర్తి సాంకేతిక సహకారంతో చిత్రీకరించారు. ఈ సందర్భగా గురువారం షూటింగ్ విశేషాలను సీనియర్ దర్శకుడు దిలీప్ రాజా మీడియాకు వెల్లడించారు. ఇటీవల తెనాలిలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోటీల్లోని విజేతలను ప్రోత్సహిన్చేందుకుగాను కొత్తవారితో ఖిప్రయోగంఖి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఖిమాఏపిఖి షార్ట్ ఫిల్మ్ విజేతలను గుర్తించి ప్రభుత్వం తరపున రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సత్కరించ్చినదుకు దిలీప్ రాజా ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేశారు. రిత్విక్ రెడ్డి, సాయి ప్రకర్ష, సుజితలపై మాంటెజెస్, ఎక్స్ ప్రెషన్స్ ఓరియెంటెషన్ సన్నివేశాలను చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించిన నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న అర్హతగల యువతను సినీనటులుగా తయారుచేస్తున్నట్లు ఆయన వివరించారు .దీనికి తగిన శిక్షణ కూడా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కృత్రిమ వర్షం, గ్రీన్‌మేట్, స్మోక్ ఎఫెక్టులను సృష్టించి ఆయా సన్నివేశాల్లో నూతన నటీనటులు ఏవిధంగా నటించాలో సూచించి చిత్రీకరించామని దిలీప్ రాజా చెప్పారు. శుక్రవారం నుంచి సూర్యలంక బీచ్‌లో షూటింగ్ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా ఈ చిత్రానికి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ మైనేని హరి శ్రీనివాస్, మేకప్ చెన్న కేశవ రెడ్డి, కాస్ట్యూమ్స్ సునీత, ఎడిటింగ్ కుమార్ నాయక్, కోఆర్డినేటర్ కొలకలూరు భాస్కర్, సహాయ దర్శకుడు నరేష్ దోనే, యూనిట్ సభ్యులు సురేష్ నాయక్, భాస్కర్, ఉదయ్ మోదుకూరి, చిత్రీకరణలో సాంకేతికసాయం అందించారని దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా సీనియర్ న్యాయవాది శరత్ చంద్ర ప్రసాద్

మంగళగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మంగళగిరి సివిల్ జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గాసీనియర్ న్యాయవాది పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్ కు మంగళగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, స్నేహితులు, స్నేహితులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు



## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజం : చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజం. సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా వైసీపీ అధినేత బుకాయిస్తున్నారని ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో




గురువారం ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. వైసీపీ చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడన్నారు. ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని బయటకు వచ్చాకే, ప్రభుత్వం విచారణ చేపట్టింది. విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలిందన్నారు. ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుందని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్స్ వేయగానే వైసీపీ నాయకులు గగ్గోలుపెడుతున్నారు. అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు... అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికేట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తుందన్నారు. నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అక్కడ తిరుపతి లడ్డూ గురించి చర్చించాలని నిలదీశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మంగళగిరి శ్రీ పానకాల శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు బళ్ళ ఉమామహేశ్వరావు, జనసేన నాయకులు జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో వార్షిక అథ్లెటిక్స్ పోటీలు

మంగళగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం నుంచి వార్షిక అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం అయ్యాయి. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ క్రీడల పతాకాన్ని ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలు శారీరక ధృఢత్వానికి దోహద పడతాయనీ, విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలకు అంకురార్పణ చేశారు. పోటీల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్ సీ సీ కవాతు విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను



వర్సిటీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్, షార్ట్ ఫుట్, జావలిన్ త్రో, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఏడాదికోసారి జరిగే యూనివర్సిటీ వార్షిక అథ్లెటిక్స్ పోటీల్లో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొంటారని స్పోర్ట్స్ డైరెక్టర్ విర్ జీ పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డైరెక్టర్లు గురుప్రీత్ సింగ్, అనూపి సింగ్, పంకజ్ బల్వేరియా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నులకపేటలో డ్రైనేజీల నిర్మాణ పనులకు శంఖుస్థాపన

తాడేపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : నులకపేటలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం నుంచి డ్రైనేజీల నిర్మాణానికి రూ.21లక్షల 80వేల నిధులు మంజూరు కావడంతో స్థానిక



నాయకులు డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నులకపేటలో మురుగునీరు వెళ్ళేందుకు మార్గం లేక ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు పడటాన్ని స్థానిక ప్రజలు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వం నుంచి విడతల వారీగా నిధులు మంజూరు చేయిస్తున్నారు. వారం రోజుల క్రితం రూ.26లక్షలు మంజూరు కాగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ.21లక్షల 80వేలు మంజూరు కావడంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్లలు, మురుగు సమస్యలు తగ్గి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్లా భాస్కరరావు, సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, ఉద్దంటి ధనూజ్, షేక్ సైదా, పోతాబత్తుని శ్రీనివాస్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యుకి గ్రీన్ ఉర్జా,ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు

తాడేపల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త : పచ్చదనం కలిగిన క్యాంపస్ నిర్మాణం మరియు సౌర విద్యుత్ వినియోగంలో విశేష కృషి చేసినందుకు కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గ్రీన్ ఉర్జా మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డు లభించినట్లు కెఎల్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ తెలిపారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, డెలాయిట్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 6వ గ్రీన్ ఉర్జా మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డు కార్యక్రమంలో న్యూఢిల్లీలో ఈ నెల 4న జరిగిన గ్రీన్ ఎనర్జీ సమ్మిట్--డాన్ ఆఫ్ ఏ న్యూ ఎరా సందర్భంగా ఈ అవార్డును ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు ఈ అవార్డును స్వీకరించారు. వర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సౌర మరియు పవన విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల ద్వారా 3.854మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి




జరుగుతుండగా, ఇది మొత్తం ఇంధన అవసరాల్లో సుమారు 48శాతం వరకు తీర్చుతుందని వెల్లడించారు. గత మూడు సంవత్సరాల్లో విశ్వవిద్యాలయం అనేక జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు పొందింది. వాటిలో జిఆర్ఐహెచ్ఎ 5-స్టార్ గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ గోల్డ్ అవార్డు, సిఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ గుర్తింపు, ఆలిండియా స్మార్ట్ క్యాంపస్ అవార్డు, టెరీ వాటర్ సస్టైనబిలిటి అవార్డు, అలాగే ఐసిసి గ్రీన్ ఉర్జా, ఎనర్జీ ఎఫిషియెన్స్ గోల్డ్ అవార్డు ఉన్నాయి. వడ్డేశ్వరం గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లోని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగానే ఈ గౌరవం సాధ్యమైందని ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పి అండ్ డి సీనియర్ డైరెక్టర్ కమాండర్ జి.గురుమూర్తి, అసోసియేట్ డీన్లు, డి.శేషిరెడ్డి, డాక్టర్ కె.జె.బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువులతో అధిక దిగుబడులు

కొల్లిపర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:జీవన ఎరువుల వినియోగం వలన ఆశించిన అధిక దిగుబడులు సాధించగలరని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.శ్రీలత చెప్పారు. మండల కేంద్రమైన కొల్లిపరలో గురువారం భూమి యాజమాన్యంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవన ఎరువుల కారణంగా పంటల



దిగుబడి 20 నుంచి 25 శాతం వరకు పెరుగుతుందని తెలిపారు. నత్రజని, భాస్వరం వంటి రసాయన ఎరువుల వాడకాన్ని 15 శాతం నుంచి 20 శాతానికి తగ్గించుకోవచ్చన్నారు. కొన్ని రకాల జీవన రసాయనాలను సూక్ష్మజీవులు వేర్ల ప్రాంతంలో విడుదల చేయడం వలన మొక్క పెరుగుదల బాగుంటుందన్నారు. మంచి సూక్ష్మ జీవుల సంఖ్య పెరిగి నేల ఉత్తేజమవుతుందని నేల సారవంతమవుతుందని కొన్ని రకాల రోగాలను అరికట్టి కాపాడుతుందని ఆమె వివరించారు. జీవన ఎరువులను అన్ని పంటలకు వాడుకోవచ్చన్నారు. ఎకరాకు 500 ఎంఎల్ జీవన ఎరువును బాగా కుళ్ళిన 200 కిలోల పశువుల ఎరువు లేదా ఏదైనా సేంద్రీయ ఎరువులో కలిపి చివరి దుక్కులో చల్లుకోవాలని తెలియజేశారు. ఈ జీవన ఎరువు పర్యావరణరహితంగా ఉండి ఎటువంటి కాలుష్యం కలిగించదని శ్రీలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక సైంటిస్ట్ డాక్టర్ పి.స్వాతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో రైతులకు మేలు



కొల్లిపర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:మట్టి నమూనా సేకరించేటప్పుడు పొలంలో పలుచోట్ల ఐదు నుంచి పది ప్రదేశాలలో 'వి' ఆకారంలో 6 నుంచి 9 అంగుళాల లోతు వరకు తవ్వి మట్టిని సేకరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.పద్మావతి చెప్పారు. గురువారం కొల్లిపర మండలంలోని శివలూరి గ్రామంలో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఎపిసిఎన్ఎఫ్ డిపిఎం రాజకుమారి మండల వ్యవసాయశాఖ అధికారి ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, విఎఎ బంగారు బాబు, రైతులు పాల్గొన్నారు.

6-2Pg 9_6-2Pg5.qxd 05/Feb/26 10:21 PM Page 1



# లోక్‌సభలో ఎడతెగని రగడ



## ట్రేడ్ డీల్‌పై చర్చకు విపక్షాల పట్టు

ప్లకార్డులతో నిరసన, స్పీకర్ ఆగ్రహం, వాయిదా

ప్రధాని మోడీపై దాడికి కాంగ్రెస్ ఎంపిల కుట్ర?

అందుకే సభకు రావద్దని ప్రధానికి చెప్పా: ఓం బిర్లా

ప్రధాని ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం

స్పీకర్ ఆరోపణలను తోసిపుచ్చిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** లోక్‌సభలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే గురువారం కూడా సభ ముగిసింది. ఉదయం సభ ప్రారంభం కాగానే, భారత్‌– అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చకు అవకాశమివ్వాలని ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. నరేంద్ర –సరెండర్ అంటూ ప్లకార్డులు చేతబూని నినాదాలిచ్చారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ కొనసాగించాలని విపక్ష సభ్యులకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను వాయిదా వేశారు. మళ్లీ పున: ప్రారంభమైనప్పటికీ సభలో పరిస్థితి మారలేదు. ఈ సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ప్రధాని కుర్చీ సమీపంలో ఒక అనుచిత సంఘటన జరగవచ్చనే సమాచారం ఉన్నందున, సభలో గందరగోళం నెలకొనే ఆందోళనల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీని సభకు హాజరుకావద్దని తాను సలహా ఇచ్చానని తెలిపారు. లోక్‌సభలో మాట్లాడుతూ బిర్లా, "అత్యంత విచారంతో తాను సభకు తెలియజేయాలనుకుంటున్నాను, నిన్న లోక్‌సభ ఛాంబర్‌లో కొందరు ఎంపీలు ప్రవర్తించిన తీరు దారుణం. లోక్‌సభ చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు. మన పార్లమెంటరీ ఛాంబర్‌లో స్పీకర్‌కు గౌరవప్రదమైన స్థానం ఉంది, ఈ విషయం రాజ్యాంగంలో కూడా పేర్కొనబడింది. పార్లమెంటులో అభిప్రాయ భేదాలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి, కానీ ఇంతకు ముందు ఇలాంటి ప్రవర్తన చూడలేదు" అని అన్నారు. "ప్రతిపక్ష నాయకులు చేసినది పార్లమెంటరీ కార్యకలాపాలకు తగినది కాదు. ఇది ఒక నల్ల మచ్చ లాంటిదని తాను చెబుతాను. పార్లమెంటు సజావుగా నడవడానికి మనమందరం సహాయం చేయాలి," అని బిర్లా అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, సభా నాయకుడు సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ ఎంపీలు అనుచిత పరిస్థితిని సృష్టించవచ్చని తనకు సమాచారం అందిందని స్పీకర్ చెప్పారు. సభా నాయకుడు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పుడు, కొందరు కాంగ్రెస్ ఎంపీలు ఏదైనా అనుచితమైన పని చేయవచ్చని నాకు సమాచారం అందింది. పార్లమెంటులో తాను ఇలాంటివి కూడా చూశాను' అని ఆయన అన్నారు. ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను తీవ్రంగా దెబ్బతీసేదని బిర్లా అన్నారు. "ఒకవేళ అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను ఛిన్నాభిన్నం చేసేది. కాబట్టి, అలాంటి పరిస్థితిని నివారించడానికి, నిన్న సభకు రావద్దని తాను ప్రధానమంత్రిని కోరాను. స్పీకర్‌గా, పార్లమెంటు మర్యాదను కాపాడటం నా బాధ్యత," అని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా, బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షాలు వరుసగా నాలుగో రోజు కూడా నిరసనలు కొనసాగించడంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంప్రదాయ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ గురువారం ఆమోదించింది. అయితే, ఈపరిణామం పూర్తిగా అసాధారణమైనది కాదు. 2004లో, అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కూడా ప్రతిపక్షాల అంతరాయాల కారణంగా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం ఇవ్వకుండా ఆమోదించారు. గురువారం కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఆమోదం పొందినప్పుడు ప్రధానమంత్రి మోడీ లోక్‌సభలో లేరు. సభను శుక్రవారానికి వాయిదా పడింది.

**ఆరోపణలు నిరాధారమైనవి:కాంగ్రెస్**

లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రతిపక్ష ఎంపీలు బెదిరించారని లేదా అడ్డుకోవడానికి ప్రయత్నించారని వచ్చిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు గురువారం తోసిపుచ్చారు, "ప్రణాళికాబద్ధమైన" సంఘటన జరిగిందనే వాదనలు అబద్ధమని, పార్లమెంటు కార్యకలాపాల్లో అంతరాయాల నుండి దృష్టిని మళ్లించే లక్ష్యంతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రధానమంత్రిని అడ్డుకోవడానికి లేదా హాని కలిగించడానికి ప్రయత్నించారని సూచించే నివేదికలను కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తోసిపుచ్చారు, అలాంటి వాదనలను 'పూర్తిగా తప్పు' అని పిలిచారు. "అలాంటి సమస్య ఏమీ లేదు. ఎటువంటి ప్రణాళిక లేదు'అని ఆమె అన్నారు. కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కూడా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీరును తప్పుపట్టారు. బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాజీ ప్రధానమంత్రులు, ఇతరులపై తాను ఉపయోగించిన "అసభ్యకరమైన భాష" అని అభివర్ణించిన దానిని పాలక పార్టీ ఆమోదించిందా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడితో సహా ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు.

**ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడటానికి అనుమతించాలని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కోరారు. రాష్ట్రపతి ప్రసంగం సందర్భంగా ఆయన వ్యాఖ్యలపై లేవనెత్తిన అభ్యంతరాలు ఒక పెద్ద పార్లమెంటరీ సమస్యను సృష్టించాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న విషయాలనే ఉటంకిస్తున్నారని థరూర్ అన్నారు. "ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించాలి. ఆయన ఇప్పటికే ఒకపత్రికలో ప్రచురితమైన విషయాన్ని ఉటంకిస్తున్నారు. అది ఇకపై అప్రచురితమైన విషయం కాదు. ఆయన కేవలం తన అభిప్రాయాన్ని చెప్పి, ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంలోని ఇతరఅంశాల గురించి మాట్లాడాలనుకున్నారు. ఇంతపెద్ద అభ్యంతరం చెప్పి, ఆయనను మాట్లాడకుండా అడ్డుకోవడం ద్వారా, ఒక పెద్ద సమస్యను సృష్టించారు," అని ఆయన అన్నారు.



## చమురు కొనుగోళ్లపై భారత్‌దే తుది నిర్ణయం

### అమెరికాతో ఒప్పందంపై రష్యా స్పందన

**మాస్కో, ఫిబ్రవరి 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీల మధ్య కుదిరిన చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై వస్తున్న ఊహాగానాలకు మాస్కో తెరదించింది. భారత్ తన శక్తి అవసరాల కోసం ఎవరి దగ్గరైనా చమురుకొనుగోలు చేసుకునే పూర్తి స్వేచ్ఛ ఉందని, ఈవిషయంలో తాము ఎటువంటి ఆందోళన చెందడం లేదని రష్యా స్పష్టం చేసింది.

**'ఇందులో కొత్తేమీ లేదు' : రష్యా స్పందన**

రష్యాకు భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామి అని, ఇంధన రంగంలో తమ మధ్య ఉన్న బంధం ఇరు దేశాలకు ప్రయోజనకరమని రష్యా విదేశాంగశాఖ పేర్కొంది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ 'భారత్ ఎప్పుడూ రష్యా నుంచే చమురు కొనడంలేదు. ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేస్తోంది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సరఫరా దారులను మార్చుకోవడంలో భారత్‌కు పూర్తి సార్వభౌమ అధికారం ఉంది' అని వ్యాఖ్యానించారు.

**ట్రంప్ క్లెయిమ్..మోడీ మౌనం**

ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన భేటీ తర్వాత ట్రంప్ ఒక సంచలన ప్రకటన చేశారు. అమెరికాతో కుదిరిన డీల్‌లో భాగంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందని దానికి బదులుగా అమెరికా లేదా వెనిజులా నుంచి చమురు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రధాని మోడీ తన ప్రకటనలో కేవలం సుంకాల తగ్గింపు గురించి మాత్రే ప్రస్తావించారు. కానీ రష్యా చమురు కొనుగోలు నిలిపివేతపై ఎక్కడా పెదవి విప్పలేదు. కానీ దీనిపై రష్యా స్పందించి భారత్ తమ చమురు కొనుగోలు చేయమని ఎక్కడా చెప్పలేదని వివరించింది. అలాగే రష్యా-భారత్ మధ్య ఉన్న ఇంధన భాగస్వామ్యం అంతర్జాతీయ మార్కెట్ స్థిరత్వానికి అవసరమని మాస్కో నొక్కి చెప్పింది.

**రష్యా చమురుపై భారత్ ఎంతగా ఆధారపడింది?**

2021 వరకు భారత్ దిగుమతి చేసుకునే చమురులో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రే ఉండేది. కానీ, 2022 ఉక్రెయిన్ యద్ధం తర్వాత రాయితీ ధరకు రష్యా చమురు లభించడంతో భారత్ తన కొనుగోళ్లను భారీగా పెంచింది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం చమురులో సుమారు మూడోవంతు అంటే 35 శాతం రష్యా నుంచే వస్తోంది. ప్రతిరోజూ సుమారు 1.3నుంచి 1.5 మిలియన్ బారెల్ల రష్యా చమురు భారత రిఫైనరీలకు చేరుతోంది.

రాజకీయ పార్టీల ఉచిత హామీలపై పిల్

## అత్యంత ప్రాముఖ్యతతో విచారిస్తాం



త్రిసభ్య ధర్మాసనం విచారిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను పంపిణీ చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను 'అత్యంత ప్రాముఖ్యత' కలిగినవిగా సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. 'ఇది అత్యంత ముఖ్యమైనది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా దీనిని ముగ్గురు న్యాయ మూర్తుల ధర్మాసనం విచారించాలి' అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ అధ్యక్షత వహించిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం పేర్కొంది. ఫ్రీబీ సంస్కృతిని సవాలు చేస్తూ అడ్వకేట్ అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు దృష్టికి తీసుకువెళ్లి, ఈ విషయాన్ని మరింత ఆలస్యం చేయకుండా కోర్టును కోరారు. 'ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలువస్తున్నాయి సూర్యుడు, చంద్రుడుమాత్రమే వాగ్దానం చేయబడటానికి మిగిలి ఉన్నారు' అని పిటిషనర్ తరఫు న్యాయ వాది ఎత్తిచూపారు. 'ఇవి(ఉచితాలు) అవినీతి పద్ధతులు'అని ఆయనపేర్కొన్నారు. మార్చిలో విచారిస్తామని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

# ‘భారత్ టాక్సీ’ సర్వీసులు మొదలు




### ఓలా, ఉబెర్ బాదుడుకు బ్రేకులు పడినట్లేనా?

### న్యూఢిల్లీలో యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశీయ టాక్సీ సేవల రంగంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ సంస్థల ఆధిపత్యానికి చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం మద్దతుతో రూపొందించిన 'భారత్ టాక్సీ' సేవలు గురువారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఈ వినూత్న యాప్‌ను లాంచ్ చేశారు. 'సహకార్ సే సమృద్ధి' అనే నినాదంతో డ్రైవర్లే యజమానులుగా సాగే ఈ సరికొత్త ప్రయాణం ప్రయాణికులకు కూడా ఊరటనివ్వ నుంది.

**డ్రైవరే యజమాని..** 'భారత్ టాక్సీ' అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు ఇది 'సహకార టాక్సీ కో ఆపరేటివ్ లిమిటెడ్' ద్వారా నడిచే ఒక సహకార వ్యవస్థ. అమూల్ విజయ గాథను స్ఫూర్తిగా తీసు కుని ఐఎఫ్ఎఫ్‌సిఒ, నాఫెడ్ వంటి దిగ్గజ సహ కార సంస్థల భాగస్వామ్యంతో దీనిని రూపొం దించారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరే ప్రతి డ్రైవర్‌ను 'సారథి' అని పిలుస్తారు. ప్రతి సారథికి ఈ సహకార సంస్థలో ఐదు షేర్లు ఉంటాయి. అంటే డ్రైవర్లు కేవలం పని చేసేవారే కాదు.. సంస్థలో భాగస్వాములు కూడా.

**జీరో కమీషన్.. ఫిక్స్‌డ్ ఫీజు:** ప్రస్తుతం ఓలా, ఉబర్ వంటి సంస్థలు డ్రైవర్ల సంపాదనలో 20 నుంచి 30శాతం వరకు కమీషన్ రూపంలో తీసుకుంటున్నాయి. కానీ 'భారత్ టాక్సీ'లో ఎలాంటి కమీషన్‌ఉండదు. డ్రైవర్లు యాప్‌ను వాడుకున్నందుకు రోజుకు కేవలం 30 రూపాయల నామినల్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన



మొత్తం డ్రైవర్ జేబుకే వెళ్తుంది. దీనివల్ల డ్రైవర్ల ఆదాయం పెరగడమే కాకుండా ప్రయాణికులకు కూడా సాధారణ ధరలకే 30 శాతం తక్కువకే రైడ్స్ లభించే అవకాశం ఉంటుంది.

**ప్రయాణికుల భద్రతకు పెద్దపీట:** ప్రయాణికుల భద్రత కోసం భారత్ టాక్సీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. డ్రైవర్లు అందరినీ ఢిల్లీ పోలీసుల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే విధుల్లోకి తీసుకుంటారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో ఢిల్లీ పోలీసుల సహకారంతో మొత్తంగా 35 ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేశారు. ఎమర్జెన్సీ అలర్ట్స్, లైవ్ రైడ్ ట్రాకింగ్ వంటి ఫీచర్లు కూడా యాప్‌లో అందుబాటులో ఉన్నాయి.

**పైలట్ ప్రాజెక్టు సక్సెస్ కావడంతో..** గత డిసెంబరు నుంచి ఢిల్లీ, గుజరాత్‌లో జరిగిన ప్రయోగాత్మక పరిశీలనలో ఈ యాప్ అద్భుతమైన ఫలితాలను సాధించింది. రోజుకు సగటున 10,000 రైడ్స్‌ను పూర్తి చేస్తూ సుమారు 3 లక్షల మంది డ్రైవర్లు ఇప్పటికే ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరారు. రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలకు ఈ సేవలను విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ భారత్ ట్యాక్సీతో ఉబర్, ఓలా వంటి సంస్థలకు బ్రేక్ పడే అవకాశం ఎక్కువగా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## తగ్గిన పసిడి, వెండి ధరలు

**ముంబై, ఫిబ్రవరి 5:** రెండు రోజుల పెరుగుదల తర్వాత గురువారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి, అయితే వెండి ధర 8 శాతానికి పైగా పదునైన పతనాన్ని నమోదు చేసింది. ఉదయం 10.25 గంటల ప్రాంతంలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఎంసిఎక్స్ ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.98 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,51,552కి చేరుకుంది. అదే సమయంలో, ఎంసిఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ 8.39 శాతం పడిపోయి కిలోకు రూ.2,46,283కి చేరింది. ఉదయం ప్రారంభ ట్రేడింగ్‌లో బంగారం, వెండి ధరలు సుమారు 6 శాతం పెరిగినప్పటికీ, ఆ స్థాయిలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాయి.. కొత్త ఫెడ్ చైర్మన్‌గా కెవిన్ వార్ష్ నామినేషన్‌ను మార్కెట్లు చాలా వరకు స్వీకరించడంతో, వారం ప్రారంభంలో బంగారం, వెండి ధరలలో పతనం అదుపులోకి వచ్చిందని విశ్లేషకులు తెలిపారు. అమెరికా బలగాలు ఇరాన్ డ్రోన్‌ను కూల్చివేయడంతో ఉద్రిక్తతలు పెరిగినప్పటికీ సురక్షిత పెట్టుబడుల కొనుగోళ్లు ఇంకా కొనసాగుతున్నాయి.

## బొగ్గు గనిలో పేలుడు: 16 మంది దుర్మరణం

### మేఘాలయలో దుర్ఘటన

**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** మేఘాలయలో ఓ బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 16మంది కార్మికులు మృతి చెందారు. శిథిలాల కింద మరికొంత మంది కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కార్మికుల కోసం రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపడుతోంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, మేఘాలయలోని తూర్పు జైంటియా హిల్స్ జిల్లాలోని థాంగ్స్కు ప్రాంతంలో అనుమానిత అక్రమ బొగ్గు గనిలో భారీ పేలుడు జరిగింది. అప్రమత్తమైన అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. 16 మంది కార్మికుల మృత దేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయని



తూర్పు జైంటియా హిల్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాష్ కుమార్ తెలిపారు. చిక్కుకుపోయిన కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందన్నారు. గని లోపల బొగ్గు తవ్వకాల సమయంలో పేలుడు సంభవించిందని అనుమానిస్తున్నారు, దీని ఫలితంగా అనేక మంది కార్మికులు భూగర్భంలో చిక్కుకున్నట్లు కూలిపోయింది. పేలుడుకు ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడలేదు, కాగా ఈ సంఘటన నుండి ఒక కార్మికుడు గాయాలతో బయటపడ్డాడు. స్థానిక పోలీసులకు, అధికారులకు సహాయక చర్యల్లో సహాయం చేయడానికి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాలను ఆ ప్రాంతానికి తరలించినట్లు కుమార్ చెప్పారు. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తుకు మేఘాలయ ప్రభుత్వం ఆదేశించింది.

'రాజస్థాన్‌లో హనీమూన్ హత్య' తరహా ఘటన

## భర్తను వాకింగ్‌కు తీసుకెళ్లి ప్రియుడితో చంపించిన భార్య



**షిల్లాంగ్, ఫిబ్రవరి 5:** పెళ్లయిన మూడు నెలలకే భర్తను హత్య చేయించిందో యువతి. వాకింగ్‌కు వెళదామని తీసుకెళ్లి ప్రియుడితో కొట్టి చంపించింది. ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. మేఘాలయ 'హనమూన్ హత్య'ను గుర్తుచేస్తున్న ఈ దారుణ ఘటన రాజస్థాన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన ఆశిష్‌కు మూడు నెలల కిందట అదే ప్రాంతానికి చెందిన అంజూతో వివాహమైంది. అయితే కొన్ని రోజులకే వీరి మధ్య మనస్పర్థలు రావడంతో అంజూ పుట్టింటికి చేరుకుంది. ఆ తర్వాత పెద్దల సమక్షంలో సమస్య పరిష్కారమవడంతో మళ్లీ అత్తింటికి చేరుకుంది. జనవరి 30న రాత్రి 9 గంటల సమయంలో వీరిద్దరూ రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉండగా అటుగా వెళుతున్న కొందరు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆశిష్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వాహనం తమను ఢీకొట్టిందని, ఆ తర్వాత అందులో నుంచి కొందరు వ్యక్తులు దిగి తనను బెదిరించి నగలు దోచుకెళ్లినట్లు అంజూ విచారణలో పేర్కొంది. అయితే ఆమె చెప్పిన సమాధానానికి, ఘటనా స్థలంలోని పరిస్థితులకు పొంతన లేకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. అంతేగాక, అంజూకు ఎలాంటి గాయాలు కాకపోవడం, ఆశిష్ ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు ఆమెను గట్టిగా విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అంజూ పెళ్లికి ముందు తన ఇంటి సమీపంలో నివసించే సంజూని ప్రేమించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. వివాహం తర్వాత కూడా అతడితో ఫోన్‌లో టచ్‌లో ఉన్నట్లు తెలిపారు. పుట్టింటికి వెళ్లిన సమయంలో బాయ్‌ఫ్రెండ్‌ను కలిసిన ఆమె భర్త హత్యకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన రాత్రి ఆశిష్‌ను తీసుకుని అంజూ నిర్మానుష్య రహదారిపై వాకింగ్‌కు వెళ్లిందని అప్పటికే అక్కడ సంజూ తన స్నేహితులతో కలిసి మాటు వేసినట్లు తెలిపారు. వారంతా ఆశిష్‌పై దాడి చేసి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత అంజూ ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

## రేపు మలేసియాకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు మలేషియాలో పర్యటిం చనున్నారు. వాణిజ్యం, శక్తి, సముద్ర భద్రత, పెట్టుబడులు తదితర అంశాలపై ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అక్కడ నివసిస్తున్న భారతీయులు, వాణిజ్య, వ్యాపారవేత్తలతో సమావేశమవుతారని అధికార వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రధాని మోడీ మలేషియాను సందర్శించడం ఇది మూడోసారి.

## సంక్షిప్తంగా..

### ఐదు తేజస్ మార్క్1-ఎ యుద్ధ విమానాలు సిద్ధం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** మిలిటరీ విమానాల ఉత్పత్తి సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ గురువారం కీలక ప్రకటన చేసింది. అయిదు తేజస్ మార్క్ 1-ఎ ఫైటర్ విమానాలు సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. భారతీయ వైమానికదళం కోసం ఈ యుద్ధ విమానాలను ఉత్పత్తి చేశారు. అయితే ఫ్యాక్టరీలో మరో 9 విమానాలు సిద్ధంగా ఉన్నాయని, అమెరికా జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ సరఫరా చేసే ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్నట్లు హెచ్ఎల్ తన ప్రకటనచెప్పింది. డెలివరీకోసం అయిదు విమానాలు సిద్ధం అయ్యాయని, ఒప్పందం ప్రకారం ఆ విమానాలను రూపొందించామని, అదనంగా 9 విమానాలను, అమెరికా ఇంజిన్ల కోసం ఎదురుచూస్తున్న బెంగళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ వెల్లడించింది.

### పుచ్చకాయల వాహనంలో పేలుడు పదార్థాలు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 5:** పుచ్చకాయల లోడ్‌తో వెళుతున్న మినీ లారీలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేశారు. పుచ్చకాయలను తొలగించారు. వాటికింద దాచిన బాక్సుల్లో భారీగా పేలుడుపదార్థాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన మినీ లారీలో పుచ్చకాయలమాటున పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్నట్లు కేరళ పోలీసులకు సమాచారం అందింది. కాగా ఫిబ్రవరి 3న రాత్రి 9 గంటల సమయంలో వాలాయర్, వడక్కెంచేరి జాతీయ రహదారిలోని పాలక్కాడ్ ప్రభుత్వమెడికల్ కాలేజీసమీపంలో ఆ మినీలారీని పోలీసులు అడ్డుకున్నారు. పుచ్చకాయలను బయటకు తీసి వందకు పైగా పెట్టెల్లో పేలుడు పదార్థాలు ఉండటం చూసి పోలీసులు అవాక్కయ్యారు. లక్షల విలువైన 4,000 జిలెటిన్ స్టిక్స్, 17 డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు.

### మధ్యప్రదేశ్ ఆసుపత్రిలో కాల్పులు: నర్సు దారుణ హత్య



**భోపాల్, ఫిబ్రవరి 5:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నర్సును ఒక వ్యక్తి హత్య చేశాడు. గన్‌తో ఆమెపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. నర్సు హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 25ఏళ్ల దీప్‌శిఖా చదర్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్నది. నైట్ డ్యూటీకి ఆసుపత్రికి చేరుకున్న నర్సు దీప్‌శిఖా ప్రధాన ద్వారం వద్ద ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై దాడి చేశాడు. నర్సును కిందకు తోసి గన్‌తో మూడురౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. రక్తపు మడుగులో ఉన్న ఆమె అక్కడికక్కడే మరణించింది. ఇది చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు.

### వందేళ్ల వృద్ధుడికి హత్య కేసు నుంచి విముక్తి

**అలహాబాద్, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లో 100 సంవత్సరాల వృద్ధుడికి దాదాపు నాలుగున్నర దశాబ్దాల తర్వాత న్యాయం దక్కింది. 1982 నాటి హత్య కేసులో ఈ వృద్ధుడిని అలహాబాద్ హైకోర్టు నిర్దోషిగా తీర్పు చెప్పింది. నాడు ఒక భూవివాదం గొడవ ఒకరి హత్యకు దారితీసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హమీన్‌పూర్‌లో 1982లో జరిగిన ఈ హత్య ఘటనలో మైకు అనే వ్యక్తి ప్రధాన నిందితుడు కాగా, ధనీరామ్, సత్తిదిన్ ప్రేరేపించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసును విచారించిన హమీన్‌పూర్ సెషన్స్ కోర్టు 1984లో ధనీరామ్, సత్తిదిన్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. సెషన్స్ కోర్టు తీర్పుపై 40 ఏళ్ల క్రితం వారు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. పిటిషన్ విచారణ దశలో ఉండగా, వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మైకు అరెస్టు కాలేదు. ఈ కేసును హైకోర్టు తాజాగా విచారణ జరిపింది. ప్రధాన నిందితుడు మైకును అరెస్టు చేయకపోవడాన్ని ప్రశ్నించింది. అనంతరం ధనీరామ్ అప్పీలుపై నిర్ణయంలో జాప్యం, ప్రాసిక్యూషన్‌లో లోపాలను ఎత్తి చూపిన న్యాయస్థానం అతడిని నిర్దోషిగా తేల్చింది. అతడి వయస్సును కూడా పరిగణనలోకి తీసుకుని నిర్దోషిగా తేల్చింది.

# కృషి నుంచి కీర్తి వరకు.. రంగస్థలంపై డాక్టర్ సురేష్ బాబు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: స్ఫూర్తిదాయక ప్రయాణం కృషి, పట్టుదలే విజయానికి మూలం ఏ పని చేయాలన్నా కృషి, పట్టుదల, దూరదృష్టితో కూడిన ఆలోచన అవసరం. ఈ మూడు కలిసి జీవన సూత్రాలుగా మారినప్పుడు వ్యక్తి ప్రయాణం సామాజిక ప్రస్థానంగా రూపాంతరం చెందుతుంది. అటువంటి స్ఫూర్తిదాయక వ్యక్తిత్వానికి నిలువెత్తు ఉదాహరణ డాక్టర్ సురేష్ బాబు. 1991లో మొదలైన రంగస్థల ప్రయాణం 1991 సంవత్సరంలో ఒక సాధారణ నటుడిగా "ఎడ్ల పాడు నుంచి జరుగుల రామా రావు గారి దర్శకత్వంలో" బుద్ధుడు పుట్టిన భూమి లో " నాటిక లో పాత్ర ద్వారా నాటక రంగంలో అడుగుపెట్టిన డాక్టర్ సురేష్ బాబు, కాలానుగుణంగా తన ప్రతిభను పదునుపెట్టుకుంటూ ముందుకు సాగారు. నటనతోనే పరిమితం కాకుండా, నాటకాన్ని ఒక సాంస్క ృతిక బాధ్యతగా భావిస్తూ రంగస్థల విస్తరణకు నిరంతరం కృషి చేశారు. స్వయంకృషితో సాధించిన ప్రత్యేక గుర్తింపు ఏ పెద్ద వేదిక, వారసత్వం లేకుండానే స్వయంకృషితో ఎదిగి, నాటక రంగంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించారు. కష్టపడితే కలలు నిజమవుతాయని, ఆయన జీవితం నిరూపిస్తోంది. గురువు రామారావుకు అంకిత భావం తన నాటక జీవితం వెనుక నిలిచిన గురువు రామారావు గారి స్ఫూర్తితో ఆయనకు అంకిత భావంతో ముందుకు సాగడం డాక్టర్ సురేష్ బాబు ప్రత్యేకత. గురువు ఒక్కోసారి వెనకడుగు వేయాలి అని హెచ్చరించినా.. తన శైలి లో తన మనసు చూపిన దారినే తన మార్గంగా మలుచుకోవడం ఆయన వ్యక్తిత్వానికి మణిపూస. ఎడ్లపాడు నుంచి అంతర్జాతీయ వేదికకు తన పుట్టిన గ్రామం ఎడ్లపాడు పేరు అంతర్జాతీయ స్థాయిలో వినిపించాలనే సంకల్పంతో డాక్టర్ సురేష్ బాబు చేపట్టిన మహత్తర ప్రయత్నమే అంతర్జాతీయ నాటక ఉత్సవం. ఫిబ్రవరి 6, 7, 8, 9, 10 తేదీల్లో నిర్వహించబడుతున్న ఈ ఉత్సవం, గ్రామీణ సంస్క ృతి నుంచి ప్రపంచ రంగస్థలానికి వేసిన బలమైన అడుగు. కళకు సరిహద్దులు లేవని నిరూపణ ఈ నాటకోత్సవంలో వివిధ దేశాల నాటక బృందాలు పాల్గొనడం ద్వారా భాషల మధ్య ఉన్న గోడలు కూలిపోతున్నాయి. భావాలు, అనుభూతులు ఒకే వేదికపై కలిసి నాటకాన్ని విశ్వభాషగా నిలుపుతున్నాయి. ఇది కేవలం ఉత్సవం కాదు సాంస్క ృతిక సంభాషణ. నాటకం - సమాజానికి అద్దం



నాటకం వినోదం మాత్రమే కాదు, సమాజాన్ని ప్రశ్నించే శక్తి కలిగిన కళ. ఈ ఉత్సవం ద్వారా సామాజిక స్పృహను, మానవ విలువలను ప్రేక్షకుల ముందు నిలబెట్టే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తుంది. రేపటి తరానికి స్ఫూర్తి డాక్టర్ సురేష్ బాబు ప్రయాణం యువతకు ఒక బలమైన సందేశం ఇస్తుంది కలలకు కృషి జతైతే, ఊరికి ప్రపంచం దగ్గరవుతుంది. ఎడ్లపాడు నుంచి వెలువడిన ఈ సాంస్క ృతిక ఉద్యమం, రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. తెలుగు నాటక చరిత్రలో ఒక మైలురాయి వ్యక్తిగత విజయాన్ని సామాజిక విజయంగా మలచగలిగిన డాక్టర్ సురేష్ బాబు నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ నాటక ఉత్సవం, తెలుగు నాటక రంగ చరిత్రలో ఒక గుర్తుండిపోయే అధ్యాయం... నమస్కారం. నా పేరు డాక్టర్ ముత్తవరపు భార్గవి చౌదరి . వైద్యురాలిగా నేను మనిషి దేహంలోని జీవక్రియలను నేను నిత్యం గమనిస్తుంటాను. కానీ, ఆ దేహానికి ఊపిరి పోసేది ప్రాణం అయితే, ఆ ప్రాణానికి పరిమళాన్ని ఇచ్చేది మాత్రం కళ మాత్రమే.

శరీరానికి వైద్యం అవసరమైనట్టే, సమాజ మానసిక ఆరోగ్యానికి సంస్క ృతి చాలా అవసరం. ఈ సత్యాన్ని నమ్మి లక్ష్యం గా చేసుకున్న వ్యక్తి మా నాన్న డాక్టర్ ముత్తువరపు సురేష్ బాబు.




ఆంధ్ర రాష్ట్రానికి విశ్వ కళారూపాలను తొలిసారిగా పరిచయం చేయాలని భారతరంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం ఏర్పాటుకు కారణం. దేశ విదేశీ సంస్క ృతి సంప్రదాయాలతో ప్రదర్శించే నాటక బృందాలకు మన గుంటూరు నగరం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం కావటం మనమందరం గర్వించదగ్గ విషయం. ఢిల్లీకి చెందిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం.. వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుండి 10వ తేదీ వరకు భారత అంతర్జాతీయ నాటక మహోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది. దేశ విదేశాల సంప్రదాయాలను, ఆధునిక నాటక రీతులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అంటే.. అది కేవలం ప్రదర్శన కాదు, ప్రపంచ నాగరికతల కలయిక.

ఐదు రోజులు పాటు జరిగే భారత్ రంగ్ మహోత్సవంఖి మన కళ్ళ ముందు ఒక సరికొత్త లోకాన్ని ఆవిష్కరించబోతోంది. ఈ అద్భుత ప్రదర్శనలు కేవలం వినోదం , విజ్ఞానం.. మాత్రమే కాదు. ఒక జీవన పాఠం ఆవిష్కరిస్తాయని భావిస్తున్నాను. మన మూలాలను వెతుక్కుంటూనే, ప్రపంచ పోకడలను అర్థం చేసుకునేందుకు ఇదొక అరుదైన అవకాశం. రండి..గుంటూరు గడ్డపై జరుగుతున్న ఈ అంతర్జాతీయ వేడుకను మనందరం కలిసి విజయవంతం చేద్దాం. రండి.. కళల సాక్షిగా మన సంస్క ృతిని గౌరవించుకుందాం

## బండారు వెంకటేశ్వర్లు మృతికి ప్రత్తిపాటి సంతాపం



చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఎస్‌బి ( స్పెషల్ బ్రాంచ్ ) సిఐ బండారు సురేష్ బాబు తండ్రి జై జపాలి ఫౌండర్ చైర్మన్ బండారు వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమం స్వస్థలమైన పర్చూరు నియోజకవర్గం, ఆదిపూడి గ్రామంలో జరిగింది. ఆ కార్యక్రమానికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ఘనంగా వీరాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలోని,



కావూరు డొంక నందు వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి చతుర్ద ( నాలుగవ ) వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ చాలీసా పారాయణం, సహస్రనామాలతో, పుష్పాలతో, తమలపాకులతో స్వామి వారికి విశేష అలంకరణ మరియు ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, పాటిమీద, వెంకటాచారి నగర్ నందు వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ పూజల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే పరమావధిగా పనిచేయండి : నల్లమోతు హరిబాబు

నాదెండ్ల ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామాన్ని, గ్రామంలోని ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని గ్రామ పెద్దలు, నాదెండ్ల పిఏసీఎస్ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు కోరారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి. చెందినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నాదెండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో




గురువారం జరిగిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థులతో పాటుగా గ్రామంలో ఉన్న వివిధ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన వారికి సూచించారు. గ్రామంలో 24 గంటలు పనిచేసే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, అందులో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని, గ్రామస్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలన్నారు. నాదెండ్ల ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, సిబ్బంది పనితీరు కూడా సంతృప్తికరంగా ఉంటుందన్నారు. వచ్చే సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ విభాగాలలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఒక్కొక్కరికి గ్రామ పంచాయతీ నుండి ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కార్యక్రమ అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన వివిధ పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్థులకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థులకు కళ్ళజోళ్ళను అందించారు. కాగా స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమ అమలు, పర్యవేక్షణ కోసం 13 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి గ్రామ పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మొగిలి నాగలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ షేక్ సల్మాన్, మెడికల్ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రధానోపాధ్యాయురాళ్ళు వాణి, మాధవి లత, సీసీ హేమలత, మొగిలి సాంబయ్య, స్వర్ణ గ్రామ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిణిగా అమల కుమారి

నాదెండ్ల ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నాదెండ్ల మండల ప్రత్యేక అధికారిణిగా ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కారుమూరి అమల కుమారి నియమితులయ్యారు. మూడ్రోజుల క్రితం మండల ప్రత్యేక అధికారిగా పల్నాడు జిల్లా లీనిశిలీతి శిదీ చాట్ల మురళి నియమితులైన విషయం తెలిసిందే. ఈ



నియామకం పట్ల ఆయన అయిష్టత చూపడంతో తాజాగా అమల కుమారి నియామితులైనట్లు సమాచారం. కాగా, అమల కుమారి నేడు చిరుమామిళ్ళ గ్రామంలో జరిగిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులలో రక్త హీనత సమస్యలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత అదే గ్రామంలో జరిగిన భూసార పరీక్షలను పర్యవేక్షించారు.

## ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి: డాక్టర్ కందిమళ్ల జయమ్మ



చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఒయాసిస్ వెల్ఫర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రత్న ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్ పండరిపురం నందు 70 మంది విద్యార్థులు కు ఈవెనింగ్ స్నాక్ పంచారు. డాక్టర్ కందిమాళ్ళ జయమ్మ మాట్లాడుతూ పిల్లలు స్కూల్ హౌర్స్ అయినా తరువాత అయినా వారు అలసిపోయి, చదువు మీద ఏకగ్రతగా ఉండాలిఅంటే వారికీ ఎనర్జీ కోసం ఈవెనింగ్ స్నాక్స్ అవస్నర మార్చ్ 16 నుండి ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి కాబట్టి విద్యార్థులు ఒక ప్రణాళిక తో చదువుకోవాలి అని, అలాగే ఒయసిస్ సభ్యులు ఈవెనింగ్ స్నాక్ అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో కరణం. విజయలక్ష్మి, డాక్టర్ పి ప్రఫుల్లా దేవి, 37 వ వార్డు కౌన్సిలర్ శివమ్మ, లక్ష్మి గార్లు పాల్గొన్నారు.

## కృష్ణానదీ గర్భంలో కలిసిపోయిన మోర్తోట ముక్తేశ్వరస్వామి దేవాలయం భూములు

### -159.73 ఎకరాల భూములు అదృశ్యం

### -శాశ్వత రక్షణగోడ లేనందున విస్తరిస్తున్న కృష్ణానది

**రేపల్లె-ప్రభాతవార్త**

కృష్ణానది కరకట్టకు రక్షణ కొరవడిన కారణంగా మెరక భూములు నదిలో కలిసిపోతున్నాయి. వరదల సమయంలో కృష్ణానది కోతకు గురికావడంతో నదీ పరివాహక గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. ప్రజలు సమస్యల్లోకి నెట్టబడుతున్నారు. 2009 సంవత్సరం నాటి వరదల సంఘటన గుర్తుచేసుకుంటే 11 లక్షల 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం కారణంగా 350 గ్రామాలు ముంపుకుగురై లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి కృష్ణానదికి వరదలు వస్తున్నాయంటే ప్రజలు భయపడుతూ ఉంటారు. నదీ తీరం వెంట ఉన్న పుణ్యక్షేత్రాలు సైతం వరద నీటిలో చిక్కుకుని నష్టపోతున్నాయి. వరద ముంపు తగ్గేవరకు పూజా కార్యక్రమాలు







నిలిచిపోతున్నాయి. శాశ్వత పరిష్కార మార్గం ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోకపోవడమే సమస్యలకు ప్రధాన కారణమని ప్రజలే స్పష్టం చేస్తున్నారు. భారతదేశంలోనే 1400 కి.మీ దూరం ప్రయాణించే అతి పొడవైన నదుల్లో కృష్ణానది 3వ స్థానంలో ఉంది. అదే దక్షిణ భారతదేశంలో 2వ పెద్దనదిగా భాసిల్లుతోంది. నీటి ప్రవాహం పరంగా దేశంలో 4వ స్థానంలో ఉంది. మహారా ష్ట్రలోని మహాబలేశ్వర్‌కు ఉత్తరంగా పడమటి కనుమలలో మహాదేవ్ పర్వత శ్రేణిలో సముద్రమట్టానికి 1337 మీటర్ల ఎత్తులో చిన్నధారగా ప్రారంభమైన కృష్ణానది అనేక ఉపనదులను కలుపుకుంటూ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తూ దివిసీమలోని హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. కృష్ణానది పొడవునా ఎన్నో పుణ్యక్షేత్రాలు అలరారుతున్నాయి. ప్రధానంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం, అలంపూర్‌లో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం, అమరావతిలోని శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయం, విజయవాడ కనకదుర్గ దేవాలయం, మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం, రేపల్లె మండలంలోని మోర్తోటలో శ్రీ ముక్తేశ్వరస్వామి దేవాలయం కృష్ణానది వెంట ఉన్నాయి. నదీ తీరాలను నీటి ప్రవాహం వలన ఏర్పడే కోత నుండి రక్షించడానికి కరకట్ట స్థిరత్వాన్ని పెంచడానికి నిర్మించే శాశ్వత రక్షణ గోడ గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోని కారణంగానే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

రాళ్ళు, కాంక్రీట్, గేబియన్లు, ఇతర గట్టిపదార్థాలతో రివర్ రివిట్‌మెంట్ వాల్ ఏర్పాటు చేస్తే కృష్ణానది ఒడ్డు కోతకు గురికాకుండా ఉంటుంది. వరదల సమయంలో నది కరకట్ట కోతకు గురికాకుండా రివర్ రివిట్‌మెంట్ వాల్ ఉపయోగపడుతుంది. నదిలో నిరంతరం మారుతున్న నీటి మట్టాలను తట్టుకుని నది కరకట్టను స్థిరంగా ఉంచుతుంది. రివర్ రివిట్‌మెంట్ వాల్ వలన నదీ ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడానికి ఒడ్డున ఉన్న నిర్మాణాలను రక్షించడానికి వీలేర్పడుతుంది.

**అన్యాక్రాంతంలో ముక్తేశ్వరస్వామి దేవాలయ భూములు...**

రేపల్లె మండలంలోని మోర్తోట శ్రీ ముక్తేశ్వరస్వామి దేవాలయం స్వాధీనంలోని 91 ఎకరాల 21 సెంట్ల భూములు కృష్ణానదీ గర్భంలో కలిసిపోయాయి. కృష్ణానదీ ప్రవాహం ఉధృతి కారణంగా నది విస్తరించుకున్న నేపథ్యంలో దేవాలయం భూములు కనుమరుగయ్యాయి. నదీపాతానికి గురైనట్లు దేవాదాయశాఖ అధికారులు నిర్ధారించారు. రివర్ రివిట్‌మెంట్ వాల్ ఏర్పాటు చేసి ఉంటే దేవాలయం భూములు సాగులో ఉండేవి. ఈ దేవాలయాలనికి 330 ఎకరాల 5 సెంట్ల భూములు ఉన్నట్లు అప్పటి వంశపారంపర్య ధర్మకర్త కాశీభొట్ల సత్యనారాయణ సెప్టెంబరు 3వ తేదీ 1938 సంవత్సరంలో నిర్ధారించారు. ఈ మేరకు జనవరి 26వ తేదీ 1940 సంవత్సరంలో బిఓనెం.527 ప్రకారం మద్రాస్ హెచ్‌ఆర్‌అండ్‌ఇ బోర్డు అధికారులు ఆమోదించారు. నదీపాతంలో 91.21 ఎకరాల భూమి నష్టం జరిగితే సర్వీసుదార్ల పరిధిలో 107.76 ఎకరాల భూమి, శాశ్వత జిరాయితీదార్లుకు 127.67 ఎకరాల భూములు, దేవాలయం స్వాధీనంలో 3 ఎకరాల 41 సెంట్ల భూములు ఉన్నట్లు నిర్ధారించారు. దేవాలయానికి సంబంధించిన సేవల నిర్వహణ కోసం ఈనాముగా 107 ఎకరాల 76 సెంట్ల భూమి పొందిన సర్వీసుదార్లు 75 సంవత్సరాలుగా సర్వీసు చేయడంలేదు. మోర్తోట ముక్తేశ్వరస్వామి దేవాలయం కోసం 1755 సంవత్సరంలో రేపల్లె తాలూకా పరిధిలోని చాట్రగడ్డ, కామరాజుగడ్డ, ఉప్పూడి గ్రామాలలోని 127 ఎకరాల 67 సెంట్ల భూమిని రాచూరు జమీందారు కేటాయించారు. ఈ భూమిని అప్పటి మేనేజింగ్ ట్రస్టీ కాశీభొట్ల తిమ్మన్న 1187 ఫసలీలో మైనేని సుబ్బన్న, మైనేని నాపన్న, మైనేని పెదబాహుదు, కొత్తపల్లి అచ్చన్నలకు కౌలు కింద ఇచ్చారు. 1878 సంవత్సరంలో అప్పటి మేనేజింగ్ ట్రస్టీ శాశ్వత జిరాయితీదార్లపై బాపట్ల డిఎంసి కోర్టులో ఓఎస్‌నెం.701,702 ప్రకారం ఎవిక్షన్ కోసం దావాలు వేసి డిక్రీలు పొందారు. ఆ తరువాత శాశ్వత జిరాయితీదార్లు సూట్ నెం.45 మరియు 50 ప్రకారం 1880 సంవత్సరంలో కృష్ణాజిల్లా కోర్టులో అప్పీలుకు వెళ్ళారు. దీంతో కింది కోర్టు ఆర్డర్‌ను తిరస్కరించారు. ఈ నేపథ్యంలో మేనేజింగ్ ట్రస్టీ మద్రాసు హైకోర్టులో 343,344 ప్రకారం 1881 సంవత్సరంలో రెండవ అప్పీలు దాఖలు చేయగా సదరు హైకోర్టు ఏమి చేసిందంటే జిల్లా కోర్టు ఉత్తర్వును ధృవీకరిస్తూ జిరాయితీని శాశ్వతం చేస్తూ 9-5-1882న రెండవ అప్పీలును డిస్‌మిస్ చేసింది. ఆనాటి నుంచి శాశ్వత జిరాయితీదారులు వారి వారసులు కౌలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉంటే శాశ్వత జిరాయితీదారుల కింద ఉన్న 127 ఎకరాల 67 సెంట్ల భూముల్లో 68 ఎకరాల 52 సెంట్ల భూములు నదీపాతంలో కలిసిపోయినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ దృష్టికి వచ్చింది. సర్వీసుదార్లుకు ఇచ్చిన 107 ఎకరాల 76 సెంట్ల భూమిలో ఏమేర నదీపాతానికి గురైందో నిర్ధారణ జరగాల్సి ఉంది. అయితే సర్వీసు చేయని సర్వీసుదారుల వద్ద నుంచి తిరిగి భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా 15 ఎకరాల భూముల వరకు దేవాలయం స్వాధీనంలోకి చేరినట్లు తెలిసింది. అంటే దేవాలయం స్వాధీనంలో ఉన్న 3 ఎకరాల 41 సెంట్ల భూమితో కలుపుకుంటే 18 ఎకరాల భూములు మోర్తోట ముక్తేశ్వరస్వామి దేవాలయం కింద ఉన్నట్లు సమాచారం. అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## కొండవీడును ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం : ప్రత్తిపాటి

### 7, 8 తేదీల్లో నిర్వహించే ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర రాష్ట్ర మంత్రులు, పలువురు శాసనసభ్యులు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరిలో కొండవీడు ఉత్సవాలు నిర్వహించామని, మరలా ఇన్నేళ్ల తర్వాత అప్పటికంటే ఘనంగా భావితరాలకు కొండవీడు చారిత్రక గొప్పతనం తెలిసేలా 7, 8 తేదీల్లో ఉత్సవాలకు శ్రీకారం చుట్టామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం కొండవీడు ఫెస్ట్ 2026 ప్రచార కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించిన 2కె రన్ లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, డీ.ఎఫ్.ఓ, ఇతర ప్రధానాధికారులు, కూటమినాయకులతో కలిసి రన్ లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రెడ్డిరాజుల ఘనచరిత్రకు ప్రతీక అయిన కొండవీడు కోట గొప్పతనం భావితరాలకు తెలియచేయాలన్న ఆలోచనతోపాటు, కోటను ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంలో భాగంగా భారీ ఎత్తున కొండవీడు ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ చూడని, అనుభూతి చెందని ప్రత్యేక కార్యక్రమాలు ఉత్సవాల్లో





ఏర్పాటు చేశామన్నారు. కొండ పైన, దిగువన పర్యాటకుల ఆనందమే లక్ష్యంగా వివిధ వినోద, సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని, దేవాదాయమంత్రి ఆనం మరుసటి రోజు మంత్రులు సత్యప్రసాద్, బీసీ జనార్ధర్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుల రా కకొండవీడు ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి రానున్నారని ప్రత్తిపాటి చెప్పారు.



వారితో పాటు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని ప్రత్తిపాటి తెలిపారు. 7వ తేదీ సాయంత్రం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పలువురు శాసనసభ్యులు వేడుకల్లో సందడి చేస్తారన్నారు. 8వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేశ్, రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విచ్చేస్తారని, సాయంత్రం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావులు ప్రత్యేక అతిథులుగా విచ్చేయనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. వీరే కాకుండా మరికొందరు ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొని సందడి చేస్తారని ఆయన చెప్పారు. డైనమిక్ కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో, కొండవీడు ఉత్సవాలతో పాటు కోటప్పకొండ తిరునాళ్ల కార్యక్రమాలు ప్రజలు మెచ్చేలా ఈ ఏడాది భారీస్థాయిలో జరగనుందని ప్రత్తిపాటి తెలిపారు. 2 కె మారథాన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పర్యాటకుల ఆనందానికి లోటు లేకుండా కార్యక్రమాలు : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సీఆర్డీఏ పరిధిలో మంచి పర్యాటక ప్రాంతంగా కొండవీడు కోట నిలవనుందని, 7, 8 తేదీల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాల విశిష్టతను తెలియచేసేలా నేడు పట్టణంలో భారీస్థాయిలో 2కె రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా తెలిపారు. హెలికాప్టర్ రైడ్, బోటింగ్, హార్స్ రైడింగ్, కయాకి, ఫ్లవర్ షో, కల్చరల్ షోలు ఏర్పాటు చేశామని, పర్యాటకుల ఆనందానికి లోటులేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. 2కె రన్ లో ప్రారంభించిన ప్రత్తిపాటి, కలెక్టర్ బుల్లెట్ లపై కూర్చొని విద్యార్థుల్ని ఉత్సాహపరిచారు. రన్ ప్రారంభానికి ముందే కొండవీడు ఫెస్ట్ 2026 ప్రచార స్టిక్కర్స్, గోడ ప్రతుల్ని ప్రత్తిపాటి, కలెక్టర్, వివిధ విభాగాల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర సాంస్కృతిక విభాగ నాయకులు కందిమల్ల సాంబశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు, ఇనగంటి జగదీష్, అమరా రమాదేవి, బేరింగ్ మోలాలి, మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, ప్రముఖ వైద్యులు కొమ్మినేని వీరశంకరరావు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పెంపకం, బలప్రదర్శన పోటీలంటే రైతులకు ఎంతో మక్కువ : ప్రత్తిపాటి

నాదెండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నాదెండ్లలో వేంచేసి ఉన్న శ్రీ నందికుంట విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా కనుల పండువగా ఏర్పాటు చేసిన ఎడ్ల బలప్రదర్శన పోటీలకు బుధవారం రాత్రి ముఖ్య అతిథిగా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందికుంట విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం ఎడ్ల నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేసి అభిమానులు తెలిపారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ మాట్లాడుతూ... ఎడ్ల పోషణ,



వాటి బలప్రదర్శన పోటీలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎంతో మక్కువన్నారు. గతంలో ఎడ్ల పందేలపై నిషేధం కోరుతూ కొందరు కోర్టులను ఆశ్రయించి, వాటిని నిలిపివేయించారన్నారు. రైతులు అమితంగా ఇష్టపడే పోటీల నిలుపుదలను సవాల్ చేస్తూ, తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, సహకారంతో ఎడ్ల పందేలను తిరిగి కొనసాగించేలా చేసినట్టు, నాటి అంశాలు తలుచుకుంటే నేటికీ గర్వకారణంగా ఉంటుం దని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పందేలపై న్యాయస్థానాలు విధించిన న్యాయపరమైన అడ్డంకుల్ని అధిగమించి మరలా రైతుల సంతోషం కోసం అవి నిర్వహించేలా చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఎడ్ల పోషణలో వ్యయప్రయాసలు అధికంగా



ఉన్నప్పటికీ ఒక లక్ష్యంతో ఒంగోలు జాతి ఎడ్లు అంతరించిపోకుండా కాపాడుతున్న ప్రతి ఒక్కరికీ ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు మెచ్చే, రైతులకు నచ్చే ఎడ్ల బలప్రదర్శన పోటీలకు మరింత ప్రాచుర్యం, ప్రాధాన్యం దక్కేలా తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, వలేటి హిమవంతరావు, కోటేశ్వరరావు, తుబాటి శ్రీహరి, గ్రామ నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



పొన్నూరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్సులను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను, రైతులను కోరారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులు ఆధునిక బానిసలుగా మారుతారన్నారు. కార్పోరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా కార్మికుల ప్రయోజనాలకు ఒక పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. ఈ బడ్జెట్లో 18రంగాలకు సంబంధించిన నిధులు తగ్గించారని అన్నారు. ఫిబ్రవరి 12న ఉదయం 10గంటలకు మండల కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శన, సమ్మెలో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.రమణ, నిమ్మకూరి రమేష్‌బాబు, జగన్నాధరావు, పి.సత్యనారాయణ, హనుమంతరావు, పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధే పురపాలక సంఘం ధ్యేయం



పొన్నూరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: పట్టణాభివృద్ధే ప్రధాన ఎజెండాగా పురపాలక సంఘం ముందుకు సాగుతుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన గురువారం పర్యటించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పట్టణంలోని ప్రజలు ఎన్నో ఏళ్ళుగా కాలువలు, డ్రెయిన్ల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు సమస్యలను విన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. వార్డు ప్రజల సమస్య తీరుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాగునీటిని పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పొన్నూరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: సాగునీటిని పరిరక్షించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ చలమశెట్టి సీతారామయ్య అన్నారు. నీరు ప్రగతి-జలహారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు పొన్నూరు నుంచి నీటి సంఘాల నాయకులు ప్రత్యేక బస్సులో బయలు దేరి వెళ్ళారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి పొన్నూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సంబంధించిన ప్రయోజనాలను చేకూర్చడంలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## 12న సమ్మెను జయప్రదం చేయండి

చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి హనుమంతరావు కోరారు. మండల కేంద్రమైన చేబ్రోలులో గురువారం జరిగిన జీపుజాత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు అన్యాయం చేస్తూ కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చేవిధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, వీటిపై ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూలీలకు లబ్ది చేకూరే విధంగా ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించడం ధారుణమన్నారు. తక్షణమే ఉపాధిహామీ పథకాన్ని పునరుద్దరించాలన్నారు. కే ంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల కూలీలు, రైతులు, కార్మికులు ఇబ్బందులు పడడంతోపాటు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం తమ మొండి వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మస్తాన్‌వలి, జగన్నాథరావు, పి.సత్యనారాయణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## కళా నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి

## -గెలుపు ఒక వాక్యం, ఓటమి ఒక పాఠశాల

**-విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థిలోనూ పుట్టుకతోనే ఏదో ఒక కళా నైపుణ్యం ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాలని ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమాండూరి రామాచారి కోరారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న విజ్ఞాన్ మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కొమాండూరి రామాచారి మాట్లాడుతూ విద్యార్థి పరిపూర్ణతకు మూడు సూత్రాలు ముఖ్యమన్నారు. సైన్స్, ఫైన్ ఆర్ట్స్, స్పోర్ట్స్... ఈ మూడింటి కలయికే ఒక వ్యక్తిని సమాజంలో తిరుగులేని నాయకుడిగా నిలబెడుతుందని చెప్పారు. కేవలం పుస్తక పఠనం, సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే విద్యార్థిని ఉన్నతుడిగా తీర్చిదిద్దలేవని, సైన్స్-టెక్నాలజీతోపాటు లలిత కళలు, క్రీడలలో ప్రావీణ్యం ఉన్నప్పుడే ఒక విద్యార్థి పరిపూర్ణమైన వ్యక్తిగా ఎదుగుతాడన్నారు. ఈ మూడు రోజుల మహోత్సవాన్ని కేవలం గెలుపోటముల పోటీగా చూడవద్దని, ఇది విజ్ఞానాన్ని పంచుకోవడానికి, నేర్చుకోవడానికి ఒక అద్భుతమైన వేదిక అని విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. విజ్ఞాన్స్ సంస్థ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ప్రశంసించారు. దేశంలోని అన్ని విద్యాసంస్థలు ఇదే బాటలో పయనిస్తే, భారతదేశం విశ్వగురువుగా ఎదగడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఓటమికి తలవంచకండి....పోరాడి గెలవడమే అసలైన విజయం. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదు. అని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.









**గెలుపు ఒక వాక్యం....ఓటమి ఒక పాఠశాల: డాక్టర్ లావు రత్తయ్య**

విజ్ఞాన్ మహోత్సవ్ సందర్భంగా జరిగిన సభలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ క్రీడాకారులకు గెలుపు ఒక వాక్యం....ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని చెప్పారు. ఆటలో గెలిచినవారికి శుభాకాంక్షలు చెప్పడం సహజమన్నారు కానీ ఓడిన వారినీ అభినందించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు ధైర్యంగా బరిలో నిలబడ్డారన్నారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడలో గెలిచినా, ఓడినా, ఇద్దరికీ చప్పట్లు కొట్టాలి. అదే నిజమైన స్పోర్ట్స్ స్పిరిట్ అని తెలిపారు. ఒక మ్యాచ్ ఓడిపోవడం అంటే కెరీర్ ముగిసిపోవడం కాదన్నారు. అది కొత్త వ్యూహాలకు, కొత్త ఆలోచనలకు, కొత్త విజయాలకు మొదలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. సరిగ్గా 19ఏళ్ళ క్రితం విజ్ఞాన్స్ సంస్థ ఈ మహోత్సవ్‌ను ప్రారంభించిందని గుర్తు చేశారు. తనతోపాటు మరో వంద మంది నాయకులను తయారు చేసినప్పుడే నిజమైన నాయకత్వం సిద్దిస్తుందన్నారు. అతిథిగా విచ్చేసిన రామాచారి వేలాది మందిని తీర్చిదిద్దడం ఇందుకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. జీవితంలో గెలుపోటములను సమానంగా స్వీకరించండి. ఓటమిని చూసి కుంగిపోవద్దు.....ఎదుకంటే ఓటమి అనేది విజయానికి పునాది రాయి వంటిదని విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు.

**పాల్గొనడమే అసలైన విజయం: సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి**

మరో అతిథి విజ్ఞాన్స్ సిఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ గెలుపు మాత్రమే ముఖ్యమైంది కాదు, పాల్గొనడమే అసలైన విజయమని చెప్పారు. విద్యార్థుల్లో స్ఫూర్తితోపాటు స్నేహ భావం కూడా పెంపొందాలనేది మా ఉద్దేశమన్నారు. ఈ వేడుకల్లో 80కిపైగా పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి విద్యార్థి ఈ అనుభావాలను మధుర జ్ఞాపకాలుగా తీసుకెళ్లాలని, ఇతర కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి, పరస్పరం పరిచయాలు పెంచుకొని, వారిని స్నేహితులుగా మార్చుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు.

**కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదు: వీసి కేవీ క్రిష్ణకిషోర్**

జీవితంలో ఏవైనా కొత్తవి నేర్చుకునేందుకు ఆలస్యం చేయకూడదని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వీసి కేవీ క్రిష్ణకిషోర్ సూచించారు. జీవితంలో ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒకటి సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులు జీవితంలోని ప్రతి దశను, ప్రతి నిమిషాన్ని ఆస్వాదించి విజయతీరాలకు చేరాలన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా యోగా, సంగీతం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్‌ను చేశారు. విద్యార్థులు పిరమిడ్ వేసి ఉత్సాహపరిచారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీఎంవీ రావు, అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, మహోత్సవ్ కన్వీనర్లు,, కోఆర్డినేటర్లు, డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 5(ప్రభాతవార్త): 23 వ వార్డు రావి రవీంద్రనాథ్ కాలనీ, పరిసర ప్రాంతాల్లోమున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెండో లైన్లో కాలువలు శుభ్రం చేసేందుకు అడ్డుగా ఉన్న నాపరాళ్ళు ఇతర ఆక్రమణలను జెసిబి ద్వారా తొలగించారు. కాలువలు తీసేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులకు చెప్పారు. భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో కాలువ ఇసుక, మట్టితో పూడుకుపోవడాన్ని గమనించి సిబ్బంది చేత వెంటనే పూడిక తీయించారు . పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు. ఇంటింటికి చెత్త సేకరణ కాలువలు శుభ్రం చేయించడం చెత్త తరలించడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. కాలువల మీద వీధుల వెంబడి ఆక్రమణలు జరక్కుండా చూడాలని ప్లానింగ్ సెక్రటరీలను,టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ సమీపంలోఉన్న కల్వర్టు శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు,ప్లానింగ్ సెక్రటరీలు, పారిశుధ్య,టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## బండారు వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా అన్నదానం

తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 5(ప్రభాతవార్త): పోలీస్‌అధికారిగా ఉన్నతమైన సేవలందిస్తున్న బండారు సురేష్ బాబు తండ్రి కీ.శే బండారు వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా, పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో,స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గురువారం మధ్యాహ్నం,పేదలు, నిరాశ్రయులు,వికలాంగులకు బండారు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ,సేవా సమితి సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో,పి. శ్రీనివాసరావు,పొదుగు బ్రహ్మం,పొదుగు నాగేశ్వరరావు,డి. వీరరాఘవరావు,సిహెచ్. రాము మరియు శ్రీ శివ లింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్ ఫిబ్రవరి5(ప్రభాతవార్త): విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు విద్యుత్ లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగింపు కారణంగా,తెనాలి రూరల్ మండల గ్రామాలైన చక్రాయపాలెం,చదలవాడ, కాకర్లమూడి గ్రామాల్లో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఏపీసిపిడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా మనవి చేస్తున్నామన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే వ్యవసాయ అభివృద్ధి : పూషడుపు కుమారస్వామి

చెరుకుపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : రానున్న కాలంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందడటంలో ఎలాంటి సందేహం లేదని టిడిపి సీనియర్ నాయకులు పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమారస్వామి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతి నిర్వహిస్తున్న నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు కార్యక్రమానికి తరలి వెళ్లే సాగునీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షుల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. వెల్లటూరి ఛానల్ పరిధిలోని డిసి చైర్మన్, వైస్ చైర్మన్ నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకట కరుణ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ వెలగపూడి రవి ప్రసాద్, ఏఈ నీలం సువర్చల, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, లచ్చి రామారావు ఛానల్ పరిధిలోని అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ప్రారంభించారు.



## నరేంద్ర వర్మ మాటంటే మాటే

నాడు మాట ఇచ్చారు నేడు చేసి చూపించారు అని బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి అన్నారు. గత ప్రభుత్వంలో పొన్నూరు చందోలు ప్రధాన రహదారి గుంతలమయంగా ఉండి వర్షం వచ్చినప్పుడు జలమయమై ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురైయ్యేవారని తెలిపారు. ఆనాడు నరేంద్ర వర్మ ఆ రోడ్డు పరిస్థితిని ప్రజల అవస్థలను చూసి చలించి చాలా ఆవేదనతో ఎన్నికల తరువాత వచ్చేది మన ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత వెంటనే రోడ్డు వేయించే బాధ్యత నాది అని ఆరోజు మాట ఇచ్చారని తెలిపారు. ఆ మాట ప్రకారం పొన్నూరు నుండి చందోలు వెళ్లే ప్రధాన రహదారి ని నిర్మించడమే నిదర్శనమని, నరేంద్ర వర్మ మాటలు చెప్పరు పనులు చేసి చూపిస్తారు అనుటలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి బాపట్ల శాసనసభ్యులు నరేంద్రవర్మ కు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



## పోలీస్ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలి: ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసు బలగాల పాత్ర ఎంతో కీలకమని, వృత్తిపరమైన క్రమశిక్షణతో శాఖా ప్రతిష్టను ఇనుమడింపజేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పరేడ్ మైదానంలో నిర్వహించిన"డీ మొబిలైజేషన్" ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరేడ్ వాహనంలో ప్లటూన్లను పరిశీలించి, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఏఆర్ సిబ్బందిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఏటా మొబిలైజేషన్ నిర్వహిస్తామన్నారు. జనవరి 19న ప్రారంభమైన ఈ శిబిరంలో జిల్లావ్యాప్తంగా 307 మంది సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. 15 రోజుల పాటు వీరికి అత్యాధునిక ఆయుధాల వినియోగం, ఫైరింగ్, మాబ్ కంట్రోల్, వీఐపీ ఎస్కార్ట్, బీడీ టీమ్ విధులతో పాటు సర్వీస్ రూల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యపోలీసుల సంక్షేమానికి తమ శాఖ పెద్దపీట వేస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు. "సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం"ఎస్పీ సంపర్క్, రెండో శనివారం"పోలీస్ సహచర ఓపెన్ హౌస్' నిర్వహిస్తున్నాం. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు" అని భరోసా ఇచ్చారు. అలాగే బాపట్లలో త్వరలోనే రాయితీ ధరలకే నిత్యావసరాలు అందించేలా పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్ అందుబాటులోకి తెస్తామన్నారు.



**హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవండి..**

ప్రజలకు నీతులు చెప్పే పోలీసులు ముందుగా నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లే సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ షేక్ మొలుద్దీన్, ఇతర అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, సీఐలు, ఏఆర్ అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బాపట్ల ఏఎస్ఐ వెంకటరమణ కన్నుమూత

### నివాళులర్పించిన డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐ రాంబాబు

బాపట్ల, ఫిబ్రవరి 5: ప్రభాత వార్త:బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటరమణ (57) గుండెపోటుతో అకాల మరణం చెందారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో తెనాలిలోని హరిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో పోలీస్ శాఖలో విషాద ఛాయలు అలముకున్నాయి. గురువారం పొన్నూరు మండలం గాయంవారి పాలెంలోని నివాసంలో ఉంచిన ఆయన పార్థివ దేహానికి బాపట్ల సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పట్టణ సీఐ ఆర్. రాంబాబు, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ శాఖకు తీరని లోటువెంకటరమణ 1990లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం బాపట్ల పట్టణ స్టేషన్‌లో పని చేస్తూ అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారనారుఅండగా ఉంటాం: జిల్లా ఎస్పీఏఎస్ఐ వెంకటరమణ మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. "పోలీస్ యూనిఫామ్ ధరించిన వారంతా ఒకే కుటుంబం. వెంకటరమణ గారి మరణం మా కుటుంబ సభ్యుడిని కోల్పోవడమే" అని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చూస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అధికార లాంఛనాలతో అంతిమ యాత్రస్పీ ఆదేశాల మేరకు పోలీసులు అధికార లాంఛనాలతో వెంకటరమణ అంత్యక్రియలు నిర్వహించారు. మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. 1,00,000/ నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గాయంవారి పాలెం సమీపంలోని స్మశాన వాటికలో గాలిలోకి తూటాలు పేల్చి ఏఎస్ఐకి కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొని అశ్రునయనాలతో నివాళులర్పించారు.

## ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తాం: కొనకాల రవి కిరణ్



చెరుకుపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టనున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి తనయుడు కొనకాల రవి కిరణ్ తెలిపారు. గురువారం బలుసుల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో మెట్ట గౌడ పాలెం, గంజిరబోయిన వారిపాలెం, పొదిలివారిపాలెం, ఆట్ల వెంకటరెడ్డి పాలెం ప్రాంతాల్లో ఆయన పర్యటించి త్రాగునీటి సరఫరా పై స్థానికలతో సమీక్ష జరిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా త్వరలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన గ్రామస్తులకు తెలిపారు.

## నేడు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

చెరుకుపల్లి ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : నేడు మండలంలోని ఆరంబాక రాజవోలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శంకుస్థాపన చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు గురువారం ప్రకటనలో తెలిపారు. ఆరంబాక గ్రామ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, రాజవోలు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేయనున్నట్లు కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనవలసిందిగా తాత ఏడుకొండల తెలిపారు.

## విఆర్వోల సంఘం కోశాధికారిగా శివరామకృష్ణ



భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:భట్టి ప్రోలు మండలంలోని వెల్లటూరు విఆర్వో పోతార్లంక వెంకట శివరామకృష్ణ రేపల్లె డివిజన్ స్థాయి విఆర్వోల సంఘం కోశాధికారిగా ఎన్నికయ్యారు. బాపట్ల జిల్లా కమిటీలో భట్టిప్రోలు మండలం తరఫున జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెదపులివర్రు విఆర్వో చిట్టిబాబు ఎన్నికయ్యారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివరామకృష్ణ,చిట్టిబాబులను మండల ఇన్‌ఛార్జి ఆర్ఐ మండ్రు జక్రయ్య,విఆర్వోల సంఘం అధ్యక్షుడు పి.కాళీకృష్ణ,విఆర్వోలు సిహెచ్.రవికుమార్,ఎన్ .లక్ష్మి,ఎల్.సురేష ,సిహెచ్.పుల్లయ్య,ఎ.ప్రసాద్,అబ్దుల్ కరీం బేగ్ తదితరులు అభినందించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు చేయాలి

రేపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్ జీ నూతన చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో రేపల్లె మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2025 నూతన గ్రామీణ ఉపాధిచట్టం పేదల పని హక్కును హరించివేస్తున్నదన్నారు. మహాత్మా గాంధీ ఉపాధిహామీ చట్టం వలన గ్రామీణ కూలీలకు పని భరోసా,మహిళలకు సమాన వేతనం,వలసల తగ్గింపు సాధ్యపడిందని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వమే 90 శాతం నిధులను కేటాయించేదన్నారు. నూతన చట్టంలో కేంద్రం వాటా తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర,జాబ్ కార్డుల రద్దు,ఆధార్,కేవైసీ పేరుతో కోట్లాది మంది కూలీలను పనుల నుంచి కుదించే ప్రక్రియ వలన అనేక మంది నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పంట కోతల సమయంలో 60 రోజులు సీలింగ్ విధించడం విచారకరమన్నారు. గతంలో రాష్ట్రంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ వంద రోజులు పని పొందేవారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాత నిధులిచ్చి అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకునేవన్నారు. 2005 చట్టాని న్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. మండల ఆర్ఐ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు కె.గోపి,కె.ఆశీర్వాదం,సిహెచ్.ప్రకాష్,కె.నాంచారమ్మ,రత్నబాబు,వి.ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్య ప్రమాణాలను పరిరక్షించుకోవాలి

రేపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:ఆరోగ్య ప్రమాణాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మాధవి అన్నారు. స్పర్శ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ విభాగం ఆధ్వర్యంలో గురువారం కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాక్టీరియా వల్ల చర్మం,నరాలు,కళ్ళు,శ్వాసనాళాలపై ప్రభావం చూపే దీర్ఘకాలిక అంటువ్యాధి అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. చర్మంపై రంగు మారిన మచ్చలు లేతగా,ఎర్రగా,రాగి రంగులో కనిపిస్తుంటాయని ఆమె వివరించారు. చర్మపు మచ్చలు ఉన్న ప్రదేశంలో స్పర్శ తెలియదన్నారు. చేతులు, కాళ్లలో తిమ్మిరి,బలహీనత,మొద్దుబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆమె చెప్పారు. చర్మం పొడిబారడం,గడ్డలు లేదా మందపాటి చర్మం ఏర్పడటం,కను రెప్పలు మూసుకుపోవడం,దృష్టి సమస్యలు చోటుచేసుకుంటాయని తెలిపారు. 95 శాతం మందికి రోగనిరోధక శక్తి ఉండటం వలన కుష్టువ్యాధి రాదన్నారు. అదేవిధంగా ఈ వ్యాధికి చికిత్స అందుబాటులో ఉందని మాధవి వివరించారు. ఈ వ్యాధికి ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచిత చికిత్స లభిస్తున్నదన్నారు. ప్రారంభంలోనే గుర్తిస్తే వైకల్యాన్ని నివారించవచ్చన్నారు. అంటువ్యాధి అయినందున సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా సామాజిక వివక్షను తొలగించవచ్చునని ఆమె పేర్కొన్నారు. జి.చక్రధరరావు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాలలో రహదారులకు మహర్దశ

నగరం,ఫిబ్రవరి5,ప్రభాతవార్త: గ్రామాలలో రహదారులకు మహర్దశ కలిగిందని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలోని కొలగానివారిపాలెం పంచాయితీలో వడ్డేవారిపాలెం,నాగిశెట్టివారిపాలెం గ్రామాలలో 20లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని,గత ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడవేయలేదని ,ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు,రేపల్లే నియోజకవర్గ జనసేన పీఏసి మత్తి బాస్కరావు, జడ్పీటీసీ సభ్యులు మన్యం నాగలక్ష్మీ,సర్పంచ్ భీమా శ్రీనివాసరావు,టీడీపీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు ,గ్రామనాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ లైన్లకు మరమ్మతులు

రేపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:పట్టణంలోని 11 కెవి 5వ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లు మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ శ్యామ్ సుధాకరబాబు గురువారం తెలిపారు. పేటేరు రోడ్డు,అంకమ్మ చెట్టు సెంటర్,పెద్ద మసీదు ఏరియా,ప్రభుత్వ వైద్యశాల ఎదురు రోడ్డు,తాలూకా కార్యాలయాలు,రైల్వే స్టేషన్ రోడ్డులో విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని చెప్పారు.

## అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ

**కార్మికులకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ . సంజీవనితో అనుసంధానించి వైద్య పరీక్షలుకార్మిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు**

గుంటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ సహా వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధిక ఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొందించాలని.. వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మికుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లగానూ ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తో పాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్సలు ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలని స్పష్టం చేశారు. గతంలో కార్మికుల సంక్షేమం కోసం కన్‌స్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్ ఫండ్‌ను టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

### వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్..

# మూడు రికార్డులు బద్దలు కొట్టిన మీరా



**న్యూఢిల్లీ:** జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 48 కిలోల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి మూడు జాతీయ రికార్డులను నమోదు చేసింది. మీరా మొత్తం 205 కిలోల బరువు ఎత్తి, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్, మొత్తం మీద కొత్త జాతీయ రికార్డులను సృష్టించింది.

31 ఏళ్ల ఆమె స్నాచ్‌లో 89 కిలోలు ఎత్తి, ఆ తర్వాత క్లీన్ అండ్ జెర్క్‌లో 116 కిలోలు ఎత్తి బంగారు పతకాన్ని సులభంగా కైవసం చేసుకుంది. మీరా మొత్తం వెయిట్ లిఫ్టింగ్ ఆమె మునుపటి అత్యుత్తమ బరువు 199 కిలోల (ఫోర్డ్‌లో 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం) నుండి 6 కిలోలు భారీగా మెరుగుపడి 2023 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 205 కిలోలకు చేరుకుంది. 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో ఆమె గతంలో 48 కిలోల విభాగంలో 115 కిలోలు మరియు మొత్తం 199 కిలోల (ఆ పోటీలో) జాతీయ క్లీన్ అండ్ జెర్క్ రికార్డును కలిగి ఉంది. భవిష్యత్తులో, టోక్యో ఒలింపిక్ పతక విజేత ఆసియా క్రీడల తర్వాత క్రమంగా 53 కిలోల విభాగానికి చేరుకుంటారని భావిస్తున్నారు.

53 కిలోల విభాగం ఎల్ఎ 2028 ఒలింపిక్ క్రీడలలో మహిళల అత్యల్ప బరువు తరగతి అవుతుంది. ముఖ్యంగా, ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మూడు పతకాలు మరియు మూడు కామన్వెల్త్ గేమ్స్ పతకాలతో సహా మీరాబాయి చాను సాధించిన ప్రధాన అంతర్జాతీయ విజయాలన్నీ 50 కిలోల కంటే తక్కువ విభాగాలలో వచ్చాయి.

ఆట

### ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# రస్మిక, వంశికకు స్వర్ణం, రజతం

### మిక్స్‌డ్ జోడీ సురుచి-రాణాకు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026, ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో వ్యక్తిగత విభాగాల్లో రస్మిక సెహగల్ స్వర్ణ పతకం సాధించగా, వంశికా చౌదరి రజతాన్ని దక్కించుకుంది. అలాగే భారత్ మిక్స్‌డ్ ద్వయం సురుచి సింగ్, సామ్రాట్ రాణా రజత పతకాన్ని గెలుచుకుంది. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో మహిళల జూనియర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో, భారతదేశం స్వర్ణం మరియు రజతం గెలుచుకుంది, రష్మిక సహగల్ 237.9 స్కోరుతో ఫైనల్‌ను గెలుచుకోగా, వంశికా చౌదరి 236.7 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచి రజతాన్ని దక్కించుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఉజ్బెకిస్తాన్‌ను సురుచి-సామ్రాట్ జోడీ తృటిలో ఓడించింది. 479.6 పాయింట్లతో ముగించారు. ఈ జంటను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నిగినా సైద్కులోవా-ముఖమ్మద్ కమాలోవ్ ఓడించి, రెండవ అర్ధభాగంలో బలమైన ఆటతీరును కనబరిచి 481.3 పాయింట్లతో స్వర్ణం సాధించారు. చెంగ్ యెన్‌చింగ్ మరియు హ్సీహ్ హ్సియాంగ్‌చెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న చైనీస్ తైపీ 412.2 పాయింట్లతో కాంస్యం సాధించింది. తొలి రెండు సిరీస్‌ల తర్వాత భారత్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది, తద్వారా ఉజ్బెకిస్తాన్‌ను ప్రారంభంలోనే ఒత్తిడిలోకి నెట్టింది. ఉజ్బెక్





ద్వయం మూడవ సిరీస్ నుండి పోటీని మలుపు తిప్పింది. అయితే, భారత్ జంట క్రమంగా 1.7 పాయింట్ల ఆధిక్యంతో ఫైనల్‌ను ముగించింది. అంతకుముందు సురుచి మరియు సామ్రాట్ 583 పాయింట్లతో క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు.



# జాగ్రెబ్ ఓపెన్‌లో సుజిత్‌కు స్వర్ణం

### అమన్, అభిమన్యకు రజత, కాంస్యం

**న్యూఢిల్లీ:** జాగ్రెబ్ ఓపెన్‌లో 2026లో భారత వర్ధమాన రెజ్లర్ సుజీత్ కల్కల్ ఈ ఏడాది తన తొలి అంతర్జాతీయ టోర్నమెంట్‌లో బంగారు పతకాన్ని సాధించాడు. క్రొయేషియాలో జరిగిన పోటీల్లో సుజీత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచి 3 బౌట్లలో ఒక్క పాయింట్ కూడా కోల్పోకుండా పురుషుల 65 కిలోల ఫ్రీస్టైల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే అమన్ సెహ్రావత్ (61 కిలోలు), అభిమన్యు మాండ్వాల్ (70 కిలోలు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. యూరోపియన్ రజత విజేత ఫ్రాన్స్‌కు చెందిన ఖమ్జత్ అర్సమెర్‌జౌవ్‌పై 10-0 తేడాతో ఆధిపత్యంతో సుజీత్ రోజును ప్రారంభించాడు. ఆపై అమెరికన్ రెజ్లర్ జోసెఫ్ మెక్‌కెన్నాను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నాడు. ఫైనల్లో టైటిల్ కోసం ఇరానియన్ రెజ్లర్ పేమాన్ నెమతిపై హోరాహోరీ పోరులో 3-0 తేడాతో సుజిత్ గెలిచాడు. ఇక ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్ పురుషుల 61 కిలోల విభాగంలో స్వర్ణం కోల్పోయి రజతంతో సరిపెట్టుకున్నాడు. గ్రూప్ దశ రౌండ్ రాబిన్ నార్డిక్ ఫార్మాట్‌లో, అమన్ 4 బౌట్‌లలో 3 విజయాలతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే అభిమన్యు మాండ్వాల్ మూడవ పతకాన్ని అందించాడు. పురుషుల 70 కిలోల విభాగంలో అమెరికన్ రెజ్లర్ ఇయాన్ మాక్స్వెల్ పార్కర్‌పై 6-3 తేడాతో విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే మరో ఇద్దరు భారత రెజ్లర్లు ముకుల్ దహియా (86 కిలోలు), అతిష్ తోడ్కర్ (57 కిలోలు) ఇరానియన్ రెజ్లర్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

### ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్..

# పంకజ్‌కు రజతం



**న్యూఢిల్లీ:** 2026 ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి చెందిన పంకజ్ అద్వానీ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఖతార్‌లో జరిగిన ఈ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో 40 ఏళ్ల పంకజ్ ఫైనల్‌లో చైనాకు చెందిన డెంగ్ హావోహుయ్ చేతిలో 1'-4 తేడాతో ఓడిపోయి కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచాడు. టైటిల్ పోరులో మొదటి ఫ్రేమ్‌ను గెలిచి 1-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో పంకజ్ పోటీకి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తన ప్రత్యర్థి చైనీస్ క్యూయిస్ట్ తదుపరి మూడు ఫ్రేమ్‌లను గెలుచుకుని తిరిగి పుంజుకున్నాడు. అంతకుముందు, పంకజ్ గ్రూప్ ఎ లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో అగ్రస్థానంలో నిలిచి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఒమన్‌కు చెందిన అహ్మద్ బషీర్ 4-0తో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆపై శ్రీలంకకు చెందిన మొహమ్మద్ తహా ఇర్షాత్‌ను 4-3తో ఓడించాడు. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన మొహమ్మద్ షెహాబ్‌ను 4-0 తేడాతో ఓడించి, ఇరాన్‌కు చెందిన షాహిన్ సబ్జీని 4-1 తేడాతో ఓడించి టోర్నమెంట్‌కు అర్హత సాధించాడు. అయితే ఫైనల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు.

# సంతోష్ ట్రోఫీ ఫైనల్‌కు కేరళ

### 4-0 తేడాతో పంజాబ్ ఓటమి



**న్యూఢిల్లీ:** సంతోష్ ట్రోఫీ 2025-26లో కేరళ జట్టు పంజాబ్‌ను 4-0 తేడాతో ఓడించి సర్వీసెస్‌తో ఫైనల్‌కు చేరుకుంది. గురువారం అస్సాంలోని ధకుఖానా ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన సెమీఫైనల్లో ముహమ్మద్ రియాస్ పిటి ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్ చేయగా, ముహమ్మద్ అజ్సల్, విక్నేష్ ఎం ఒకసారి గోల్ చేశారు. అభిషేక్ పవార్ సర్వీసెస్ తరపున మెరిశాడు, ప్రతి అర్ధభాగంలో ఒకసారి గోల్స్ చేసి తన జట్టును రెండేళ్ల తర్వాత శిఖరాగ్ర పోరులోకి నడిపించాడు. 30 నిమిషాల తర్వాత పవార్ అద్భుతమైన హాఫ్‌వాలీతో గోల్ చేశాడు, ఆపై రెండవ అర్ధభాగంలో గోల్ కీపర్‌ను తప్పుదారి పట్టించాడు, గోల్‌ను గోల్‌గా మార్చాడు. ఈ ఫలితంతో కేరళ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వరుసగా సంతోష్ ట్రోఫీ ఫైనల్స్‌కు చేరుకుంది. అంతకుముందు రైల్వేస్‌పై 2-0 తేడాతో క్లినికల్ విజయం సాధించిన సర్వీసెస్ 13వ సారి ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. దూకుడుగా ప్రారంభించిన తర్వాత, అభిషేక్ పొవార్ అద్భుతమైన ముగింపుతో అరగంట తర్వాత ఎస్ఎస్‌బి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రైల్వేస్ స్పందించినా, 73వ నిమిషంలో జహీర్ ఖాన్‌పై బాక్స్‌లో ఫౌల్ తర్వాత పెనాల్టీ స్పాట్ నుండి పొవార్ మళ్ళీ గోల్ చేయడంతో సర్వీసెస్ గెలుపొందింది. దీంతో కేరళ, సర్వీసెస్ మధ్య ఫైనల్ పోరు జరగనుంది.



# సైబర్ మోసాల ఎఫెక్ట్

### 39.43 లక్షల మొబైల్ కనెక్షన్లు కట్

### 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లు బ్లాక్

### పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేసింది, 2.27 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేసింది. 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేసింది, గురువారం పార్లమెంటులో కేంద్రం ప్రకటన చేసింది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసం కేసుల్లో టెలికం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి టెలికమ్యూనికేషన్స్ శాఖ (డిఓటి) నేతృత్వంలో ఈ చర్యలు తీసుకున్నట్లు కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. సుమారు 7.7 లక్షల పౌరుల ఇన్‌పుట్‌ల ఆధారంగా, అమలు సంస్థలు 39.43 లక్షల మొబైల్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేశాయి, 2.27 లక్షల హ్యాండ్‌సెట్‌లను బ్లాక్‌లిస్ట్ చేశాయి. మోసం సంబంధిత కార్యకలాపాలకు దోహదపడుతున్నాయని అనుమానించబడిన 1.31 లక్షల ఎస్ఎంఎస్ టెంప్లేట్‌లను బ్లాక్ చేశాయి. ధ్రువీకరణను నివారించడానికి వాటాదారులు డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా వారి సంబంధిత డొమైన్‌లలోని అనుబంధ ఖాతాలు, ప్రొఫైల్‌లను విశ్లేషించడం ద్వారా చర్య తీసుకుంటారని మంత్రి గుర్తించారు. ఇంకా, మోసం ప్రమాద సూచిక (ఎఫ్ఆర్ఐ) వ్యవస్థ కింద ఆర్థిక మోసాల నివారణ చర్యలు రూ. 1,000 కోట్లకు పైగా నష్టాలను నివారించడంలో సహాయపడ్డాయి. తిరస్కరించబడిన లావాదేవీలు, సంభావ్య మోసాలను నివారించడానికి పౌరులకు హెచ్చరికలు లేదా నోటిఫికేషన్‌లు జారీ చేయడం ద్వారా ఈ పొదుపులు సాధించబడ్డాయి. అదనంగా, ప్రభుత్వ సంస్థలు, టెలికం ఆపరేటర్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల మధ్య సమన్వయ చర్యను ప్రతిబింబిస్తూ, షేర్డ్ ఇంటెలిజెన్స్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ఫ్లాగ్ చేయబడిన మొబైల్ నంబర్‌లకు లింక్ చేయబడిన 28 లక్షల ప్రొఫైల్‌లు లేదా ఖాతాలను వాట్సాప్ నిలిపివేసింది. సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి, టెలికం సంబంధిత మోసాల ప్రమాదాలను తగ్గించడానికి, అనుమానాస్పద కమ్యూనికేషన్‌లను నివేదించడం గురించి ప్రజలలో అవగాహనను పెంచడానికి ఈ చర్యలు విస్తృత వ్యూహంలో భాగమని ప్రభుత్వం పేర్కొంది.

# గ్లోబల్ హబ్‌గా భారత్

### చైనా గుత్తాధిపత్యానికి చెక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** క్రిటికల్ మినరల్స్ రంగంలో దాదాపు 90శాతం చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. దీన్ని దెబ్బకొట్టడానికి భారత్- అమెరికా వ్యూహరచనలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఇటీవల వాషింగ్టన్‌లో నిర్వహించిన క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్ సమావేశంలో ఇదే అంశంపై కీలక చర్చలు జరిగాయి. భారత్‌తో సహ 54 దేశాలతో కలిసి ఒక కొత్త అంతర్జాతీయ ఖనిజ సమూహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రెండు ప్రధాన వేదికలు సృష్టించారు. మొదటిది ఎఫ్ఓఆర్‌జిఇ, ఇది మునుపటి




ఖనిజ భద్రతా భాగస్వామ్యాన్ని భర్తీ చేస్తుంది. దీని లక్ష్యం ఖనిజాల ధర, సరఫరాను భద్రపరచడంతోపాటు స్థిరీకరించడం. ప్రస్తుతం, దక్షిణ కొరియాకు ఈ బాధ్యత అప్పగించారు. రెండవ వేదిక పాక్స్ సిలికా, ఇది సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హైటెక్ పరిశ్రమలకు అవసరమైన ఖనిజాల సరఫరాను చైనా నుండి విశ్వసనీయ దేశాలకు మార్చడానికి పనిచేస్తుంది. ఇందులో భారతదేశం బలమైన మూల స్తంభంగా భావిస్తున్నారు. ఇది భారతదేశానికి ఒక ప్రధాన అవకాశం. భారతదేశం ఇకపై ఖనిజాల కొనుగోలుదారుగా మాత్రమే ఉండదు. కానీ వాటిని శుద్ధి చేయడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రపంచ కేంద్రంగా మారుతుంది. చైనా కంటే భారతదేశం వంటి విశ్వసనీయ భాగస్వాములలో ఖనిజ తవ్వకాలు, శుద్ధిలో సుమారు 30 బిలియన్ డాలర్లను పెట్టుబడి పెడతామని అమెరికా స్పష్టంగా పేర్కొంది. వాషింగ్టన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్, ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ హాజరయ్యారు. ఈ కొత్త ఖనిజ కూటమిలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.



### మెటల్, ఐటీ స్టాక్స్

# పతనం

### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 503, నిఫ్టీ 113 పాయింట్లు నష్టం

**ముంబై, ఫిబ్రవరి 5:** ప్రపంచ స్థూల ఆర్థిక పరిణామాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహాల ధోరణులపై స్పష్టత కోసం పెట్టుబడిదారులు వేచి చూడటంతో, భారత ఈక్విటీ మార్కెట్లు గురువారం మూడు రోజుల లాభాల పరంపరకు బ్రేక్ వేసి నష్టాలతో ముగిశాయి. ముగింపు సమయానికి, సెన్సెక్స్ 503 పాయింట్లు నష్టపోయి 83,313 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 113 పాయింట్లు తగ్గి 25,642 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.28 శాతం నష్టపోగా, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 1.29 శాతం పడిపోయింది. చాలా రంగాల సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి, నిఫ్టీ పిఎస్‌యుబ్యాంక్ మాత్రమే 0.38 శాతం లాభపడింది. మెటల్స్ రంగం అత్యధికంగా 1.02 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, ఆటో రంగాలు 0.50 శాతానికి పైగా నష్టపోయాయి. ఇటీవల బాగా రాణించిన స్టాక్స్‌లో లాభాల స్వీకరణతో సమతుల్యం కావడంతో, బెంచ్‌మార్క్ పనితీరు మందకొడిగా ఉందని విశ్లేషకులు తెలిపారు. బ్యాంక్ నిఫ్టీ పెరుగుతున్న ట్రెండ్ లైన్ 60,150- 60,180 వద్ద ఉన్న ఇంట్రాడే విడబ్ల్యుఎపి జోన్ కంటే దిగువన ట్రేడ్ అవ్వడం కొనసాగిందని, ఇది బలహీనమైన స్వల్పకాలిక నిర్మాణాన్ని, బుల్లిష్ కొనసాగింపు లేకపోవడాన్ని సూచిస్తోందని మార్కెట్ పరిశీలకులు తెలిపారు. భారత రూపాయి అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక పరిధిలో ట్రేడ్ అయింది. గురువారం ఒక డాలర్‌కు 90.32 వద్ద ఉంది, ఇది స్థిరమైన ప్రపంచ సంకేతాల మధ్య సమతుల్య డిమాండ్ సరఫరా డైనమిక్స్‌ను సూచిస్తుంది. యుఎస్-ఇరాన్ చర్చల పురోగతిపై మరింత స్పష్టత కోసం కూడా మార్కెట్ భాగస్వాములు ఎదురుచూస్తున్నారు. నిఫ్టీ 50 కన్సాలిడేషన్‌లోనే కొనసాగింది, ప్రారంభంలో స్వల్పంగా పడిపోయిన తర్వాత, ఇండెక్స్ 25,580-25,600 జోన్‌లో మద్దతును కనుగొంది, ఇది సెషన్ అంతటా స్థిరమైన డిమాండ్ ప్రాంతంగా పనిచేసిందని విశ్లేషకులు తెలిపారు. బలమైన బ్రేకౌట్ లేదా బ్రేక్‌డౌన్ భారీ వాల్యూమ్‌తో వెలువడితే తప్ప, స్వల్పకాలిక ధోరణి పక్కకు లేదా స్వల్పంగా బలహీనంగా ఉంటుందని, ఇండెక్స్ 25,580 మరియు 25,750 మధ్య ఊగిసలాడే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మారిన పాస్‌పోర్ట్ రూల్స్

### 15 నుంచి అమలులోకి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడానికి, భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా పాస్‌పోర్ట్ నిబంధనలను భారత విదేశాంగ శాఖ మార్చివేసింది. పాస్‌పోర్ట్ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 15 తర్వాత పూర్తిగా అమల్లోకి రానున్నాయి. పాస్‌పోర్ట్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారు కొత్త రూల్స్ ప్రకారం పత్రాలు సమర్పించాలని అధికారులు కోరారు. కొత్త ఫ్రేమ్‌వర్క్ కింద పాస్‌పోర్ట్ కోసం ఏ పత్రాలు అందించాలనే జాబితాను విడుదల చేసింది. పేపర్ వర్క్‌ను పనిని తగ్గించడానికి డిజిటలైజ్ చేశారు. ఆధార్, ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఐడిలు వంటి వాటిని తప్పనిసరి చేశారు. దరఖాస్తుదారులు తక్కువ పత్రాలు, పాస్‌పోర్ట్ కార్యాలయాలకు ఎక్కువ సార్లు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ కొత్త రూల్స్‌ను రూపొందించారు. అయితే అసంపూర్ణమైన లేదా తప్పు పత్రాలతో సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా రిజెక్ట్ అవుతాయని అధికారులు హెచ్చరించారు. దరఖాస్తు ప్రక్రియను కూడా చాలా యూజర్ ఫ్రెండ్లీగా మార్చారు. ప్రభుత్వ పాస్‌పోర్ట్ పోర్టల్‌ను మెరుగైన లక్షణాలతో అప్‌గ్రేడ్ చేశారు, ఇది దరఖాస్తుదారులు మధ్యవర్తుల అవసరం లేకుండా ఫారమ్‌లను పూరించడానికి, పత్రాలను అప్‌లోడ్ చేయడానికి, అపాయింట్‌మెంట్ స్లాట్‌లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. డిజిటల్ సమర్పణ, రియల్‌టైమ్ నోటిఫికేషన్‌లపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో, దరఖాస్తుదారులు తమ దరఖాస్తు స్థితిని సులభంగా ట్రాక్ చేయవచ్చు. మైనర్లకు సంబంధించిన క్లియరెన్స్‌లో తల్లిదండ్రుల సమ్మతి, డిజిటల్ జనన ధ్రువీకరణ పత్రాలు లేదా పాఠశాల ఐడీలు సజావుగా ఆమోదించబడుతున్నాయని నిర్ధారించుకోవడానికి పాస్‌పోర్ట్ నియమాలను కూడా స్పష్టం చేశారు,




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps